క్రిస్టడెల్ఫియన్ బైబిల్ కోర్స్


# మీ బైబిలును గూర్చి మీరు తెలుసుకొనుట



ఎ 22 పాఠముల కోర్సు

క్రిస్టడెల్ఫియన్ బైబిల్ కోర్స్

# మీ బైబిలును గూర్చి మీరు తెలుసుకొనుట



<u>ముఖ్య గమనిక:</u> మీరు మొత్తము 22పాఠములు ఒకేసారి పంపకూడదు రెండు పాఠముల చొప్పున ఒకసారి పంపవలెను

Christadelphian Bible Students
3B, 321 Jodhpur Park
Kolkata W.B. 700068

THE CHRISTADELF

# విశయ సూచిక


01వ పాఠము - బైబిల్ మనకు మార్గదర్శి

02వ పాఠము - దేవుడు లోకమును ఎంతో ప్రేమించెను

03వ పాఠము - యేసు ప్రభు ఈ లోకమునకు తిరిగి వచ్చుట.

04వ పాఠము - నీ రాజ్యము వచ్చునుగాక

05వ పాఠము - దేవుని రాజ్యము - భూమిమీధ సమాధానము

06వ పాఠము - దేవుని మొదటి ఎర్పాటులో, ఇశ్రాయేలీయుల సంతానము ఎట్లు తిరుగుదురు.

07వ పాఠము - దేవుని రెండవ ఎర్పాటులో, ఇశ్రాయేలీయుల సంతానము ఎట్లు తిరుగుదురు.

08వ పాఠము - జీవము తీసుకు రాలేని శాసనము

09వ పాఠము - అబ్రహమునకు దేవుని యొక్క వాగ్దానములు(లేక ప్రమాణముళు)

10వ పాఠము - దావీదునకు దేవుని యొక్క వాగ్దానములు

11వ పాఠము - జీవ మరణములను గూర్చి బైబిల్ బోధించుట

12వ పాఠము - చావు బ్రతుకులను గూర్చి మనకు బైబిల్ నేర్పుట

13వ పాఠము - పునరుత్థానము.

14వ పాఠము - తీర్పు తీర్పు అననము.

15వ పాఠము - తండ్రి మరియు కుమారుడు.

16వ పాఠము - దేవుని పరిశుద్ధాత్మ

17వ పాఠము - పరిశుద్ధాత్మ వరములు

18వ పాఠము - సిలువ

19వ పాఠము - బైబిల్ నందలి అపవాది.

20వ పాఠము - బాప్తిస్మము.

21వ పాఠము - కొన్ని లోకాను భవముగల సమస్యలు

22వ పాఠము - నూతన జీవితములో నడచుట.

# మనము ప్రారంభించక ముందు.....

పరిశుద్ధ గ్రంథమును (బైబిల్) పరిశీలించుట, పులకరింప చేయునటువంటి సాహసకార్యము. ఈ కాగితములు పరిశుద్ధ గ్రంథమును శ్రద్ధగా పరిశీలించి తెలిసికొనుటకు విస్పష్టంబములుగా త్రోవచూపుటకు నిర్ణయింపబడినవి. వీటిలో మొత్తము 22 కలవు ఇవన్నియు బైబిల్ నందలి నేర్చుకొనవలసిన ముఖ్య అంశములతో నిర్వహింపబడినవి.

ఈ పఠనము ద్వార మీరు లాభము పొందదలచిన యెడల, మీరు మీ స్వంత బైబిల్ కలిగియుండవలయును. ఈ బైబిల్ కోర్సుతో పాటు, మీ బైబిల్ కూడ చదవనియెడల మీరు ఈ కోర్సును సులభముగా చదవలేరు. మీరు బహుశా బైబిల్ కలిగియుండవచ్చును, ఒకవేళ లేనిచో వీలైనంత త్వరగా ఒకటి సంపాదించండి.

దాదాపు అన్ని దేశములలో బైబిల్ సొసైటీకి చెందిన ఒక దుకాణము కలదు. అచ్చట మీకు బైబిల్ చవకగా దొరుకును. మీరు బైబిల్ కొనునప్పుడు అది పూర్తిదైయున్నట్లుగా ముందు చూచుకొనుము; క్రొత్త నిబంధన వేరుగా ఉన్నయెడల అది బైబిల్‌లోని ఒక భాగము మాత్రమే కాని మీకు క్రొత్త మరియు పాతనిబంధన కలసి యున్నది కావలెను.

మా కోర్సు యొక్క ప్రతికాగితములో, రెండు జతల బైబిల్ వాక్యములు కలిగియుండును. మొదటిది వారపు పఠనము అను శీర్షిక క్రింద, ఆరు లేక ఏడు అధ్యాయములు ఆ వారములో చదువుటకై ఇవ్వబడును. రెండవది పాఠమునకు సంబంధించిన పఠనము అను శీర్షికలో ఆ పాఠమునకు సంబంధించినదై మరియు మీరు ఆ అంశము లేక కాగితముపై పని ఆరంభించక ముందు మీకు సహాయముగా నుండునట్లు చదువవలసినవై యున్నవి.

ప్రతి పాఠము మీరు మూడు మార్లు చదువుట మంచి ఉపాయమై యున్నది. మొదట అది దేనిని గూర్చి అని తెలిసుకొనుటకై ఒకసారి పాఠమంత త్వరగా చదువవలెను. తిరిగి మొదటి నుండి ఒక భాగము తరువాత ఒకటి జాగ్రత్తగా చదువుము. ఈసారి మీ బైబిల్ తెరచి ఈ పాఠమునకు సంబంధించిన అధ్యాయములు అక్కడ ఇవబ్బబడిన ప్రకారము తీసి అది ఏభాగమునకు పొదుగునో చూచుచు చదువవలెను. మీరు చదువునప్పుడు మీకు అర్థము కానివి లేక మీరు ఆ అంశముతో అంగీకరించని యెడల వాటిని ప్రత్యేకముగా ఒక కాగితముపై వ్రాసుకొనుము. (సాదారణముగా అట్టి అనుమానములు ఇది చదువుచున్నప్పుడే దూరమగును) మరియొక పర్యాయము ఆ పాఠమంతయు చదువుము.

## మీరు జవాబు ఇచ్చుటకుగాను కొన్ని ప్రశ్నలు

ప్రతి మూడు పాఠముల వర్గము తరువాత ఒక ప్రశ్నల కాగితము మీకు కనబడును ప్రతి మూడవ వారము మీరు ఈ ప్రశ్నలకు జవాబులు మీకు ఈ పాఠములు పంపుచున్న వ్యక్తికి పంపిన యెడల ఆ వ్యక్తికి గొప్ప సహాయకరముగా నుండును. మీరు ఈ ప్రశ్నలకు జవాబిచ్చునప్పుడు మీరు ఏది నిజమని మీ మనస్ఫూర్తిగా నమ్మెదరో అది చెప్పుటకు ప్రయత్నించండి. మీ జవాబులో పాఠములో ఉన్నరీతిసిగాక మీ స్వంత మాటలను, ఉద్దేశమును వ్రాయండి. ఒకవేళ ఏదైనా అంశముపై మీరు ప్రశ్నించదలచిన లేక అంగీకరించని యెడల మాకు తెలియపరుచుటకు మీరు ఏమి భయము లేక సిగ్గు పడకండి.

ఎట్టి కారణము చేతనైనా మీరు జవాబులు పంపలేక పోయిన యెడల మీరు ఈ పాఠములు చదువుటకు మరియు మా వద్దనుండి అందుకొనుటకు ఇష్టపడుచున్నారని మాకు ఒక చిన్న ఉత్తరము ద్వారా తెలియపరచవలెను.

## కాలము సద్వినియోగ పరచుట

నిజమే ఈ పాఠములు చదువుటకు ఇవి మీ సమయము కొంత తీసికొనును, ప్రతి దినము 15 నిమిషములు బైబిలు పఠనమునకు దాదాపు వారమునకు ఒక గంట ఈ పాఠము చదువుటకు మరియు మూడువారములకు ఒకసారి ప్రశ్నలకు జవాబులిచ్చుటకు అరగంట అధికము.

కాని త్వరలో బైబిలు గ్రంథము చాల రమ్యమైనదని మరియు మీరు ఇంకా ఇంకా మీ సమయమును ఈ గ్రంథపఠనములో గడుపుటకు తలంచెదరు.

## బైబిల్ చదువుట

బైబిల్ గ్రంథము రమ్యమైన వాటితో నిండియున్నది. అంతేకాదు: అది దేవుని వాక్కు కనుక మనము దాని యొద్దకు ప్రార్థనా పూర్వకముగా రావలయును మరియు అది అర్థము చేసికొనుటకు దేవుని సహాయమును కోరవలయును.

బైబిల్‌లో ఒక ప్రార్థన కలదు అది మనము కంఠోపాఠము చేయగలము. "నేను నీ ధర్మశాస్త్రమునందు ఆశ్చర్యమైన సంగతులను చూచునట్లు నా కన్నులు తెరువుము" (కీర్తన 119:18) కనుక దిన దినము బైబిల్ చదువుటద్వార మరియు దానిని అర్థము చేసుకొనుటకు శ్రమపడుచు, అది దేవుని వాక్యము అని మనలో దృఢనమ్మకము ఏర్పడుటయేగాక, మనపై దాని యొక్క ప్రభావము జీవితమును మార్చుచు, మంచివారిగా (ఆడ, మగ) చేయుచున్నది.

# 1వ. పాఠము

## బైబిల్ మనకు మార్గదర్శి

వార పఠనములు — ఆది. 1 – 3 అధ్యాయం
లూకా 1 – 3 అధ్యాయం

పాఠమునకు సంబంధించిన పఠనములు కీర్తన 1, 19 + 119:81–112

### మార్గదర్శి యొక్క అవసరము

మనము ఒక నూతన ప్రదేశము దర్శించునప్పుడు మనకు ఏదో ఒక రకమైన మార్గదర్శి అవసరము. ఆప్రదేశమును సూచించు పటము లేక మార్గముచూపు పుస్తకము మనము కొనెదము. కొన్నిసార్లు ఆచోటు చూసిన మన స్నేహితులను అడిగెదము కాని మనకు తప్పక ఒక మార్గదర్శి యుండవలెను.

ఆలాగుననే మన జీవిత ప్రయాణములోకూడ మనకు ఒక మార్గదర్శి అవసరము. మనజీవితము యొక్క ఉద్దేశము ఏమిటి. దిన దినము మనము ఎట్లు జీవించవలెను అనునది మనము తెలిసికొనవలెను వీటికి జవాబు తనవద్ద కలదని బైబిల్ వాదించు చున్నది.

మన చుట్టూ ఉన్న అద్భుతమైన లోకమును ఆశ్చర్యమగు రీతిని చేయబడిన మన శరీరములు చూచినపుడు తప్పక ఒక గొప్ప సృష్టికర్త పనిలో నున్నట్లుగా మనకు స్ఫురించుచున్నది. కాని తన గురించి మనకు ఇంకా ఎక్కువ ఎట్లు తెలియును మరియు ఆయన మనలను ఏమి చేయగోరుచున్నాడో ఎట్లు తెలియును?

దానికి జవాబు మాత్రం బైబిల్ నందు కలదు. మనకు కావలసిన మార్గదర్శి, సర్వసృష్టికర్తయగు దేవుడు మనకు అనుగ్రహించి యున్నాడు. మనము ఆయనను తృప్తి పరచదలచిన యెడల ఆయన అనుగ్రహించిన మార్గదర్శిని (బైబిల్) తీసికొని, చదివి, శ్రద్ధగా పరిశీలించి మరియు ప్రతిరోజు ధ్యానించవలెను.

### బైబిల్ యొక్క హక్కులు

హక్కులను గూర్చి బైబిల్ గొప్పగా వాదించుచున్నది. అది దేవుని వాక్యమని వాదించుచు, అధికారముతో మాట్లాడును పాతనిబంధనలో చాలసార్లు ప్రవక్తలు వారి వర్తమానమునకు ముందు "యెహోవా ఈమాట సెలవిచ్చుచున్నాడు" అను పదముతో మొదలు పెట్టిరి. అపోస్తలుడైన పౌలు (2 తిమోతి 3:16)లో ఈలాగు చెప్పుచున్నాడు. "దైవావేశము వలన కలిగిన ప్రతి లేఖనము".

దీనిని గూర్చిన ఈవాదములు నిజమైనవి కానియెడల బైబిల్ దేవుని వాక్యముకాని యెడల దానిని మనము ఒక బీరువాలో పెట్టి మర్చిపోవచ్చును. ఎంత రమ్యమైన బోధలైనప్పటికిని, మనపై వాటికి ఎట్టి అధికారముండెడిదికాదు.

బైబిల్ సత్యమైనది కనుక, దానిని మనము నిర్లక్ష్యముచేయ సాహసించరాదు ఒకవేళ దేవుని నిర్లక్ష్యము చేయదలచిన యెడల మరియు ఆయన అనుగ్రహించిన మరియు చేసిన జీవమునుండి మనలను మనము తృంచివేసుకొనదలచిన యెడల దానిని నిర్లక్ష్యము చేయరాదు.

## బైబిల్ గ్రంథము సత్యమైనదని మనకు ఎట్లు తెలియును?

బైబిల్ సత్యమైనదని నమ్మటకు ఏమికారణములు కలవు? దానికి చాల కారణములు కలవు. అన్ని దీనిలో ఇవ్వలేము కాని వాటిలో కొన్ని మాత్రమే ఇచ్చట సూచించెదము.

మొట్ట మొదటిగా దాని కొరకు ప్రభువైన యేసుక్రీస్తు యొక్క మాటలు మనకు కలవు. ఆయన దినములలో పాతనిబంధన మాత్రమే వ్రాయబడి యుండెను యేసు దాని లోని ప్రతిమాట విశ్వసించెను. తను చేసిన పనిలోగాని తను పలికిన మాటల విషయములోగాని ఎవరైనా ఏదైనా సవాలు చేసినపుడు అతను పాతనిబంధనను ఆధారముగా తీసికొని వారికి అతని పలుకులు, మాటలు దానితో పోల్చిచూపెడివాడు.

పునరుద్ధానము (చావునుండి తిరిగి లేచుట) అనునది లేదు అని సద్దూకయులు అతని దగ్గర వాదించినపుడు యేసు ఇట్లనెను "మీరు లేఖములను దేవుని శక్తిని ఎరుగక పొరబడుచున్నారు." (మత్తయి 22:29)

తరువాత ఆయన పాతనిబంధనలో మృతుల పునరుద్ధానమును గూర్చిన విశ్వాస విషయము దేవుని చిత్తములోని ఒక భాగమై యున్నదని నిరూపించెను.

అబ్రహాము, ఇస్సాకు, యాకోబు మరియు దావీదు, సొలోమోను మరియు మనము చూచుచున్నట్లు పాతనిబంధనలోని ఇతరులగూర్చి యేసు మాట్లాడెను ఆయన వారిని గూర్చి మాట్లాడు విధానమును బట్టియే ఆయన పాతనిబంధనను దానిలో వారిని గూర్చి వ్రాయబడిన కథలను నమ్ముచున్నాడని మనకు అర్థమగును.

బైబిల్ గ్రంధము అసత్యమని ఎప్పుడు ఎవ్వరు నిరూపించలేకపోయిరను సత్యము స్పష్టముగా కనబడుచున్నది.

బైబిల్ గ్రంధమనిన శత్రుత్వము కలవారు కొంతమంది గొప్ప జ్ఞానవంతులు కూడా ఇది అసత్యమని నిరూపించుటకు ప్రయత్నించి చివరకు ఓడిపోయిరి. ఒకవేళ మనము ఇవన్నియు తలంచుట మానివేసిన యెడల ఇది (బైబిల్) సుప్రసిద్ధమైనదని ఒప్పుకొనక తప్పదు.

మరల ఆశ్చర్యకరమగు ప్రవచనముల నెరవేర్పు కలదు. అప్పుడప్పుడు మరియు కొన్నివందల సంవత్సరముల తరువాత జరుగనైయున్న సంఘటనలను గూర్చి బైబిల్ గ్రంధము చెప్పుచున్నది ఉదాహరణకు మనము మత్తయి 2వ అధ్యాయము చదివిన యెడల దానిలో జ్ఞానులు హేరోదు వద్దకు వచ్చి "యూదుల రాజుగా పుట్టినవాడు ఎక్కడున్నాడు?" అని అడిగినపుడు హేరోదు ప్రధాన యాజకులను, శాస్త్రులను పిలి

పించి అడిగినపుడువారు ''యూదయ దేశపు బెత్లెహేములో'' అని జవాబిచ్చిరి. వారికి ఎట్లు తెలిసినది? ఏలయనగా వందల సంవత్సరముల క్రితము అది పాతనిబంధనలోని ఒక పుస్తకములో ప్రవచింపబడి యున్నది — మీకా 5:2

బైబిల్ గ్రంథములోని చరిత్ర ఎన్నో సంవత్సరముల క్రితము వ్రాయబడియున్నది అయినప్పటికిని అదినిజమని ఆధునిక కాలములో క్రొత్తగా కనిపెట్టబడుచున్న వాటిద్వారా మరల మరల నిరూపింప బడుచున్నది.

కనుక మనము ఇంకా చాల ఋజువులు కనుగొనగలము కాని అన్నిటికన్నా మేలైన మార్గమేదనగా మనంతట మనము స్వంతగా బైబిల్ చదువు కొనుట నిదానించి చూచిన చిక్కుప్రశ్నల ఆటవలె ప్రతి భాగము వేరొకదానితో పొందిక కలిగి యుండునది అర్ధమగును, అంత చదివి అర్ధముచేసుకొనిన తరువాత దేవుని చిత్తమును గూర్చి స్పష్టముగా చిత్రీకరించినట్లు కనబడుచున్నది.

## బైబిల్ సందలి విషయములు

అసలు బైబిల్ గ్రంథము ఒక్క పుస్తకముకాదు, కాని పలుపుస్తకములు కలిపి ఒకటిగా చేర్చిన గ్రంథము పాతనిబంధనలో 39 పుస్తకములు, నూతన నిబంధనలో 27 పుస్తకములు మొత్తము కలిపి 66 పుస్తకములు కలవు. అవి చాల వేల సంవత్సరముల క్రితము వివిధ గ్రంధకర్తలచే వ్రాయబడి యున్నవి. అయినప్పటికిని అవన్నీ కలిపి మనకు ఒక పూర్తికథను ఇచ్చుచున్నవి. ఆదికాండములో వ్రాయబడినట్లు మొదటి నుండి (సృష్టి ప్రారంభము) (ప్రకటన 11:15) "ఈలోక రాజ్యము మన ప్రభువు రాజ్యమును ఆయన క్రీస్తు రాజ్యమునాయెను; ఆయన యుగ యుగముల పర్యంతము ఏలుననెను.'' అను సమయము వరకు మనుష్యుని యెడల దేవుని చిత్తము పనిచేయు విధానమును గూర్చిన కథ,

## పాతనిబంధన

పాతనిబంధనలోని మొదటి ఐదు పుస్తకములు ''దేవుని సేవకుడు'' అని బైబిల్ నందు పిలవబడిన మోషే ద్వారా వ్రాయబడి యున్నవి. మొదటి పుస్తకము ఆదికాండము అని పిలువబడుచున్నది, దానికి అర్ధము ''ఆరంభము'' ఇది భూమిపై మొదటి మానవులతో దేవుని యొక్క సంబంధ వ్యవహారములను గూర్చి మనకు తెలియచేయు చున్నది.

దాని తరువాత నిర్గమకాండము, లేవీయకాండము, సంఖ్యాకాండము మరియు ద్వితీయోపదేశకాండము ఈనాల్గు పుస్తకములలో దేవుడు తను ఏర్పర్చుకొన్న ఇశ్రాయేలు జనాంగమును ఐగుప్తు దేశమునుండి ఎట్లు విడిపించి వారికై ఏర్పరచిన కానాను (ఇశ్రాయేలు) దేశమునకు నడిపించిన రీతి మనకు తెలియచేయుచున్నది. ఆతరువాత చాల పుస్తకములున్నవి వాటిలో ఈజనాంగము యొక్క చరిత్రను గూర్చి వారి యెడల దేవుని కార్యములను గూర్చి వ్రాయబడి యున్నది.

కీర్తనల గ్రంథము మనము చదివిన యెడల దానిలో ఎప్పుడు ఎవరు వ్రాయనటువంటి కొన్ని అందమైన పద్యములు వాయబడియున్నవి. నీకు పద్యములన్న ఇష్టము లేదా?

కాని బైబిల్‌లోని పద్యములు ప్రత్యేకమైనవి. మనకు కొన్నిసార్లు వచ్చు మాటలలో చెప్ప లేని తలంపులు మనోభావములు ఈపద్యములలో వ్యక్తమగు చున్నవి. ఉదాహరణకు కీర్తన 8:3, 4 "నీచేతిపనియైన నీ ఆకాశములను నీవు కలుగజేసిన చంద్రనక్షత్రము లను నేను చూడగా; నీవు వాని జ్ఞాపకము చేసికొనుటకు మనుష్యుడు ఏపాటివాడు? నీవు దర్శనమిచ్చుటకు నరుడు ఏపాటివాడు?"

నీవు ఆకాశములోని నక్షత్రములను రాత్రివేళ చూచినప్పుడు ఎప్పుడైన ఈలాటి తలంపు నీకు వచ్చినదా?

తరువాత ప్రవక్తలు వ్రాసిన పుస్తకములు కలవు యెషయా, యిర్మియా మరియు యెహెజ్కేలుల దీర్ఘమైన ప్రవచనములు వాటి తరువాత చాల చిన్న ప్రవచనములు వ్రాయబడి యున్నవి.

మీ బైబిల్ మొదటి పుటలో పుస్తకముల నామక్రమము ఈయబడినది. ఈపట్టిక ద్వారా మీకు వాటి క్రమము మరియు భావమును గూర్చి ఒక ఉద్దేశముండును.

## నూతన (కొత్త) నిబంధన

ఇది క్రీస్తు జీవితమును గూర్చిన నాల్గు వేరు కథల ద్వారా మొదలగు చున్నది. మత్తయి, మార్కు, లూకా, యోహానులు వారి స్వంత విధానములలో వేరు వేరుగా వీటిని వ్రాసియున్నారు.

దాని తరువాత యేసుక్రీస్తు మరణము నుండి లేచిన పిదప ఏమి జరిగిన కథ వ్రాయబడియున్నది. ఇచ్చట అపొస్తలుల కార్యము అను పుస్తకములో మొదటి సంఘ ముల నిర్మాణమును గూర్చి మనము చదివెదము.

తరువాత వివిధమైన పత్రికలు (ఉత్తరము) వివిధమైన అపొస్తలులచే నూతన సంఘములకు సహాయకరముగా నుండుటకుగాను వ్రాయబడి యున్నవి. చివరిగా ప్రకటన గ్రంధము మరల మీకు పూర్తి పట్టిక కావలెనన్న బైబిల్‌లోని మొదటి పుట చూచిన కనబడును.

సూచన:

ఒకవేళ మీకు బైబిల్‌ను నమ్ముటకు పూర్తి ఋజువు కావలెనన్న, మాకువ్రాసి బైబిల్ (పరిశుద్ధ గ్రంధము) సత్యమైనదా? అవును, సత్యమైనదే, అను కరపత్రము కొరకు అడుగుము.

# 2వ. పాఠము

## దేవుడు లోకమును ఎంతో ప్రేమించెను

వార పఠనములు — ఆది. 4 – 6 అధ్యాయం
లూకా 4 – 6 అధ్యాయం

పాఠమునకు సంబంధించిన పఠనములు యెషయా 53 అధ్యాయం

### ప్రపంచములోని లోపమేమిటి?

మనము నివసించు ఈ ప్రపంచములో ఏదో లోపము కలదు. ఈ విషయము మనమందరము అంగీకరించవలెను. ఏదినమైనను మీరు వార్తాపత్రిక తీసిచూసిన, హత్యలు, మోసము, నేరములు, పోట్లాటలు మరియు యుద్ధమును గూర్చిన బెదిరింపులు మొదలగునవి తప్పక కనబడును. ఈ విషయములకు మనము చాల అలవాటు పడుట వలన అవి విన్నపుడు చదివినపుడు లెక్క చేయము. ఒకవేళ వీటినిగూర్చి ఆలోచించిన యెడల, మనము తప్పక ''ఎందుకు?'' అని అడిగెదము.

నిశ్చయముగా దేవుడు ఈ లోకమును మొదట సృష్టించినపుడు మానవులు నివసించుటకు ఎట్టి లోపములేని స్థలముగా చేసెను. ఈ నాడు మనము జీవించుచున్న అస్థిర జీవితము ప్రపంచము తొందరలతో నిండియుండుటగాక దేవుడు ఇంకావేరే మేలైన రీతిని ఆలోచించెను.

### తొందరల ప్రారంభము

సృష్టి ఆరంభములో మొదటి మానవుడైన ఆదామును దేవుడు చేసినపుడు ఆయన తన మార్గములను ఆమానవునికి నేర్పించెను మరియు దేవుడు ఆదాముకు ఒకచిన్న శాసనమునిచ్చి, తండ్రి తన పిల్లలు, విధేయులై యుండునట్లు కోరువిధముగా దేవుడుకూడ ఆదాము విధేయుడుగా నుండకోరెను.

మరియు దేవుడైన యెహోవా — "ఈ తోటలోనున్న ప్రతివృక్షఫలములను నీవు నిరభ్యంతరముగా తినవచ్చును; అయితే, మంచి చెడ్డల తెలివినిచ్చు వృక్షఫలములను తినవద్దు; నీవు వాటిని తిను దినమున నిశ్చయముగా చచ్చెదవని నరుని కాజ్ఞాపించెను.'' (ఆదికాండము 2;16, 17)

ఆదాము దేవుని ఆజ్ఞమీరెను (దేవుడు చెప్పిన రీతిగా) అవిధేయతకు ఫలితముగా మరణమునకు గురియయ్యెను. మరియొక పర్యాయము తప్పుచేయుటకు ఆదాముకు తరుణము దొరికెను అదికాక — ఆయన తరువాత పుట్టిన వారసులంత అట్లేపాపము చేయుటకు వారసులైరి.

రోమీయులకు వ్రాసిన పత్రిక 5:12లో మనము చదివిన యెడల, ....ఇట్లుండగా ఒక మనుష్యుని ద్వారా పాపమును, పాపము ద్వారా మరణమును లోకములో ఏలాగు

ప్రవేశించెనో, మనుష్యులందరు పాపము చేసినందున ఆలాగుననే మరణము అందరికిని సంప్రాప్తమాయెను.''

కనుక ఆదాము పాపము చేసెననియు, అతను పాపి అయినందున అతను మరణించెనని మనము చూచుచున్నాము.

మనము కూడ పాపము చేసిమరణించెదము. మీరు యెషయా గ్రంథములోని ఆ అధ్యాయము (53) చదివినప్పుడు, 6వ వచనములోని మాటలను గమనించిరా:— "మన మందరము గొర్రెలవలె త్రోవ తప్పిపోతిమి, మనలో ప్రతివాడును తనకిష్టమైన త్రోవకు తొలిగెను."

ప్రవక్తయైన యిర్మీయా ఇదే విషయము చెప్పుటకు వేరే మాటలద్వారా మనకు చెప్పుచున్నాడు. ''హృదయము అన్నిటికంటె మోసకరమైనది, అది ఘోరమైన వ్యాధి కలది.'' (యిర్మీయా 17:9)

ఈ విషయము మనము బైబిల్ నందు చదువునపుడు, అపోస్తులుడైన పౌలు చెప్పినట్లుగా, మన మనోభావములను బట్టి ఇవి నిజమని మనకు తెలుసు. ''నాయందు అనగా నాశరీరమందు మంచిది ఏదియు నివసింపదని నేనెరుగుదును.'' (రోమా 7:18)

మనమందరము పౌలుతో ఏకీభవించవలెను — ఏదో ఒక విధముగా మనముంత దలచినంత మంచిగా వుండలేము.

## పరిహారమేది?

ఆదాము పాపము చేయక ముందు, దేవునితో స్నేహము చేసెను. ఇప్పుడు ఆస్నేహము విరిగిపోయెను. ఆదాము పాపియైనందున తన సృష్టికర్తతో ఎట్టి సహవాసము చేయలేక పోయెను.

ఎటువంటి భయంకరమైన తొందరలు ఆరంభించుచున్నాదో బహుశా ఆదాముకు తెలిసి యుండదు. అప్పటినుండి వేల సంవత్సరముల నుండి ఆయన వారసులలో ప్రతి యొక్కరు (నీవు నేనుకూడ యేసు తప్ప అందరు). ఆయనే అడుగు జాడలలో నడిచి పాపము చేసితిమి. మనము పాపులము కనుక దేవుని నుండి దూరము చేయబడితిమి. ఎంత భయంకరమైన స్థితి! మానవుడు తన్ను తాను రక్షించుకొనుటకు ఏమిచేయలేడు.

కాని దేవుడు తన ప్రేమ, కనికరముచేత మానవుని తన పాపములోనే మరణించుటకు విడిచి పెట్టలేదు.

ఆయన యొద్దకు వచ్చి జీవించుటకు వారికి ఒకమార్గమును అనుగ్రహించెను. మనము యోహాను 3:16లో చదివెదము. "దేవుడు లోకమును ఎంతో ప్రేమించెను. కాగా ఆయన తన అద్వితీయ కుమారుడుగా పుట్టినవాని యందు విశ్వాసముంచు ప్రతి వాడును నశింపక నిత్యజీవము పొందునట్లు ఆయనను అనుగ్రహించెను.''

ఇప్పుడు ఏదైనా ఒకటి (పనిలేక, వస్తువు) చేయదలచిన యెడల మనకు దానికి తగిన మాదిరి ఉన్నయెడల అదిచేయుటకు చాల సులభముగా నుండును. ఒకబిడ్డ

తల్లిదండ్రులు పలికిన పలుకులు అనుకరించుటద్వారా మాట్లాడుట నేర్చుకొనును. అలాగుననే మనము యేసుక్రీస్తును మన మాదిరిగా పెట్టుకొని, ఆయన గురించి అంత నేర్చుకొని ఆయన నడచిన మార్గములో నడచి, ఆయన జీవించిన రీతిగా జీవించిన యెడల మనముకూడ ఇంకా మంచి మనుష్యులుగా (స్త్రీ, పురుషులుగా) నుండుటకు నేర్చుకొనగలము.

దేవుడు మనలను ఏరీతిగా నుండ కోరుచున్నాడో, మనము యేసువైపు చూచిన మనకు తెలియును.

## యేసు మరియు సిలువ

యేసు ఎప్పుడు పాపము చేయలేదు. యేసు దేవునికి అంగీకారమగు మరియు తృప్తి కలుగచేయు క్రియలనే, ఎల్లప్పుడు చేసియున్నాడు. అయినప్పటికిని ఆయనను శిలువపై చిత్రవధ చేసిరి.

ఈ భయంకరమైన మరణము నుండి దేవుడు ఆయనను రక్షించలేదు. యెషయా గ్రంథములోని వాక్యములో వ్రాయబడినది ఏమిచెప్పుచున్నదనగా: ''యెహోవా మన యందరి దోషమును అతని మీద మోపెను.''

శిలువపై యేసు మరణము ద్వారా, ఆయన తండ్రిచిత్తమునకు విధేయుడై యుండుటద్వారా మన పాపములకు క్షమాపణ మరియు నిత్యజీవమునకై ఎదురుచూచు భాగ్యము లభించియున్నదని బైబిల్ స్పష్టముగా మనకు బోధించుచున్నది.

తన ఏకైక పుత్రునిచ్చుటలో దేవుని ప్రేమ, ఆపుత్రుడు తన తండ్రి చిత్తము ప్రేమతోను, విధేయతతోను, అంగీకరించుట ఈ విషయములో ఏదోగొప్ప అద్భుతము కలదు. ఆయన యందు విశ్వసించిన మనకు జీవము కలుగును (అనుగ్రహింపబడును) పరచుగా దీనిని గూర్చి ఆలోచించుటకు మనకు సాధ్యముకాదు. ఇది క్రైస్తవుల హృదయములలోని విశ్వాసమైయున్నది కనుక, బైబిల్ నందలి ప్రతిభాగము చదువునపుడు, వెదకునపుడు మరల మరల మనము ఇదేవిషయమునకు తిరిగి వచ్చెదము.

## ఆయన యందు విశ్వాసముంచుట

యోహాను 3:16 లో "....వానియందు (యేసు) విశ్వాసముంచు ప్రతివాడును నశింపక నిత్యజీవము పొందునట్లు....'' (వ్రాయబడియున్నది) మనము "నేను యేసు నందు విశ్వసించుచున్నాను'' అనినంత మాత్రమున, పాపము మరియు మరణము నుండి రక్షింపబడెదమని అర్థమా? మొదట మనకు అలాగుననే తోచును, కాని మనము కొంచెము నిదానించి ఆలోచించవలెను ఒకవేళ మనము ఏదైనా నమ్మితే ఆరీతిగానే చేసెదము. అవును కదా? ఒకవేళ మనబిడ్డ జబ్బుగా వున్నపుడు డాక్టర్ (వైద్యుడు) బాగుచేయగలడని మనకు తెలుసు అప్పుడు ''నేను ఫలాన డాక్టర్‌ని నమ్ముతాను'' అని వూరికనే వుండి బిడ్డను అట్లే బాధపడుటకు వదిలి పెట్టము. అది మాత్రం నిజం ఆడాక్టర్‌ను పిలిపించి, ఆయనయందు నమ్మిక కలదు. కాబట్టి ఆయన ఏదిచేయ మంటే అది చేస్తాము.

యేసుని నమ్ము విషయములో కూడ అదేరీతి కలదు. నిజముగా మనము ఆయనను నమ్మిన ఆయన మనలను ఏమి చేయగోరుచున్నాడో కనుగొని మన సర్వశక్తితో దానికి మించి మేలైన రీతిగా ఆపనులు చేసెదము.

ఇట్లుచేసినపుడు మాత్రమే "నశింపక నిత్యజీవము పొందు" వారి మధ్యనుండుటకు మనము నమ్మగలము.

సారాంశము :

1. ఆదాము, మానవ వంశమునకు తండ్రి పాపము చేసెను, కనుక దేవుడు అతను మరణించునట్లు చేసెను.
2. మనమందరము ఆయన లాటివారమే, మనము కూడ పాపముచేసి యున్నాము, కనుక మనము కూడ మరణింతుము.
3. మనము యేసునందు నమ్మికయుంచిన యెడల, దేవుడు మన పాపములను క్షమించి నిత్యజీవము నిచ్చును.
4. ఒకవేళ మనము నిజముగా యేసును నమ్మిన యెడల, ఆయన ఏమిచెప్పినను అదిచేయుట ఇష్టపడెదము.

○ ❊ ● ❊ ○

# 3వ. పాఠము

## యేసు ప్రభు ఈలోకమునకు తిరిగి వచ్చుట

వార పఠనములు – ఆది. 7 – 9 అధ్యాయం
లూకా 7 – 10 అధ్యాయం

పాఠమునకు సంబంధించిన పఠనములు అపో స్తలుల కార్యము 1వ అధ్యాయము
2వ థెస్సలోనిక 1వ అధ్యాయము

### రెండువేల సంవత్సరముల క్రితము

యేసు శిలువ వేయబడెను. ఆయన శిష్యులు కలవరపడి, నిరాశ చెందిరి. వారి ఆశలన్నియు ఆయనపై నుంచుకొనిరి – ఇప్పుడు ఆయన మరణించి సమాధిలో పెట్టబడెను.

కాని మూడవ దినమున ఆయన మరల లేచెను. ఆయన మరణించకముందు పలికిన మాటలు వారు తప్పక జ్ఞాపకమునకు తెచ్చుకొని యుండవచ్చును. "మీరు ఏడ్చి ప్రలాపింతురుగాని లోకము సంతోషించును ........... మీ దుఃఖము సంతోషమగును (యోహాను 16:20):–

వారి ప్రియ ప్రభువు మరియు బోధకుని చూచినపుడు వారు ఎంత ఆనందించి యుండవచ్చును; యోహాను మనకు చెప్పుచున్నాడు "శిష్యులు ప్రభువును చూచి సంతోషించిరి." (యోహాను 20:20) వారు ఎంత సంతోషించిరో మనము అది ఊహించలేము.

### యేసు పరమునకేగినపుడు

ఇప్పుడు అపో స్తలులకార్యము 1:1–8 వరకు మరల చదువుము. తిరిగి యేసు శిష్యులమధ్య వారి గురువుగా ఉన్న ఆ 40 రోజులు వారు ఎంతసంతోషముగా నుండిరో, మీ మనస్సులో ఊహించుకొనుడి.

ఆ 40 దినముల ఆఖరిసమయములో ఆ బేతనియ గ్రామమందలి పచ్చని కొండలపై యేసుతో వారందరు నిలబడియున్నపుడు అకస్మాత్తుగా వారు చూచుచుండగనే వారి మధ్య నుండి ఆయన పరమునకు ఎత్తబడి మేఘముల మధ్య కనుమరుగై పోయినపుడు ఆ చిత్రమును మీ మనస్సులో చిత్రించుకొనుడి మరల ఆయన వారి దగ్గర నుండి తీసి వేయబడెను. అయినప్పటికిని ఈసారి వారు అసలు కలవరపడలేదు మరియు నిరాశచెంద లేదు. లూక మనకు దానిని గూర్చి చెప్పుచున్నాడు. ".... ఆయన వారిలో నుండి ప్రత్యేకింపబడి పరలోకమునకు ఆరోహణుడాయెను. వారు ఆయనకు నమస్కారము చేసి మహా ఆనందముతో యెరూషలేమునకు తిరిగి వెళ్ళిరి." (లూక 24:51, 52)

## వారి సంతోషమునకు రహస్యము

ఈ రెండవమారు వేరు చేయబడినపుడు వారు ఎందుకు అంత సంతోషముగా నుండిరి? కొంతవరకు యేసు వారికి చేసిన ప్రమాణము కారణము. అయితే యేసు "ఇదిగో నేను యుగసమాప్తి పర్యంతము సదాకాలము మీతో కూడ ఉన్నానని వారితో చెప్పెను." (మత్తయి 28:20) కనుక ఏమిజరిగినను ఆయన పరలోకమునుండి వారిని చూచుచున్నాడని వారికి తెలుసు.

అంతమాత్రమేకాదు! వారు ఆయన పరమునకేగుట వారు చూచుచుండగా, ఇద్దరు దూతలు ఒక వర్తమానముతో వారి వద్దకు వచ్చిరి, "గలిలైయ మనుష్యులారా, మీరెందుకు నిలిచి ఆకాశమువైపు చూచుచున్నారు? మీ యొద్దనుండి పరలోకమునకు చేర్చుకొనబడిన యీ యేసే యేరీతిగా పరలోకమునకు వెళ్ళుట మీరు చూచితిరో ఆరీతిగానే ఆయన తిరిగి వచ్చునని వారితో చెప్పిరి.'' (అపోస్తలులకార్యము 1:11) ఈ చిన్న వాక్యము ఎంత ముఖ్యమైన వచనము ఇది, కంఠత నేర్చుకొనుటకు యోగ్యమైనది.

## యేసు యొక్క మాటలు (పలుకులు)

అది 2,000 సంవత్సరముల క్రితము మరి ఇంతవరకు యేసు తిరిగి రాలేదు, కాని ఆయన వస్తాడు. తనంతటతానే ఈలాగు చెప్పెను. లూకా 21:27 లో ఆయన ప్రభావముతోను మహా మహిమతోను మేఘారూఢుడై వచ్చు విషయమై మాట్లాడుచున్నాడు. (ఆయన మేఘముల నడుమ వెళ్ళినట్లు మరియు దూతలు ఆయన యేరీతిగా పరలోకమునకు వెళ్ళుట చూచిరో ''ఆరీతిగానే'' ఆయన వచ్చును అనుమాటలు మీరు గమనించలేదా?) చాల చిన్న చిన్న కథలలో కూడ ఆయన రెండవ రాకడను గూర్చి చెప్పబడి యున్నది. ఉదాహరణకు మత్తయి 25:1–13 లోని కథ.

ఇది ఒక పెండ్లి కుమారుని గురించి చెప్పుచున్నది మరియు ఈ చిత్రము తూర్పు వైపు జరుగు పెండ్లియైనప్పటికిని, అర్థము చేసికొనుటకు మనకు అంతకష్టముగా నుండదు పెండ్లి కుమారుడు క్రీస్తే, కాని ఆయన వచ్చునపుడు కొంతమంది సిద్ధముగా నుండని వారుందురని మనకు ఈ కథ ద్వారా హెచ్చరించుచున్నది.

13వ వచనము గమనించుడి. ఆవాక్యములో యేసు మీప్రభువు వచ్చునో లేదో మీకు తెలియదు "అని పలుకలేదు, ఆయన రాక నిశ్చితమైనది కాని ఆయన ఇట్లనెను'' ఆదినమైనను, ఘడియయైనను మీకు తెలియదు గనుక మెళకువగా ఉండుడి.''

ప్రకటన గ్రంథములోని ఆయన చివరి వర్తమానములో యేసు ఇట్లనెను. ''ఇదిగో నేను త్వరగా వచ్చుచున్నాను.'' (ప్రకటన 22:7)

## పేతురు యొక్క సాక్ష్యము

యేసు పరమునకు వెళ్ళిన కొద్దిరోజులకే మనము పేతురును యెరూషలేములోని దేవాలయములో యేసును సిలువ వేయుటకు కారకులైన యూదులతో ధైర్యముగా మాట్లా

డుట చూతుము. ఆయన అపోస్తలులకార్యము 3:19, 20 లో ఇట్లు చెప్పుచున్నాడు. "మీ కొరకు నియమించిన క్రీస్తు యేసును ఆయన పంపునట్లును మీపాపములు తుడిచి వేయబడు నిమిత్తమును మారుమనస్సు నొంది తిరుగుడి.''

క్రీస్తు యొక్క రెండవ రాకడను గూర్చి తరువాత పేతురు విశ్వాసులకు వ్రాసిన ఒక పత్రికలో చెప్పియున్నాడు. రెండవ పేతురు 3:4 లో పరిహసించిన వారినిగూర్చి మాట్లాడుచున్నాడు. "ఆయన ఆగమనమును గూర్చిన వాగ్దానమేమాయెను? పితరులు నిద్రించినది మొదలుకొని సమస్తమును సృష్టి ఆరంభమున నున్నట్టే నిలిచియున్నదే అని చెప్పుదురని మొదట మీరు తెలిసికొనవలెను.'' మీరు కొన్నిసార్లు కొంతమంది "ఓ యేసు వచ్చుచున్నాడు అని వారు చాలాకాలముగా చెప్పి యున్నారు. కాని, ఆయన ఇంతవరకు రాలేదు'' అనుటయు మరి కొన్నిసార్లు 'ఆయన అసలు రాడని' అనుటవిని యుందురు.

కాని దేవుడు ఆయనను పంపెదనని వాగ్దానము చేసియున్నాడు. ఆయన తన వాగ్దానమును నెరవేర్చునని మనకు తెలియును. పేతురు 9, 10 వచనములలో ఈలాగు చెప్పుచున్నాడు. "ప్రభువు తన వాగ్దానమును గూర్చి ఆలస్యము చేయువాడు కాడుగాని యెవడును నశింపవలెనని యిచ్ఛయింపక, అందరు మారుమనస్సు పొందవలెనని కోరుచు మీయెడల దీర్ఘశాంతము గలవాడై యున్నాడు. అయితే ప్రభువు దినము దొంగవచ్చినట్లు వచ్చును.''

## పౌలు యొక్క సాక్ష్యము

యేసు పౌలును దర్శించి, ఇతరులకు బోధించుటకై అతనిని పంపెను. తను బోధించు వాక్యము యేసు క్రీస్తు వలన తనకు ఇవ్వబడినదని పౌలు చెప్పుచున్నాడు.

యేసు రెండవ రాకడను గూర్చి పౌలు బోధించియున్నాడు. అపోస్తలులకార్యము 17:31 లో ఆయన ఇట్లనుట చూచెదము. "ఎందుకనగా తాను నియమించిన మనుష్యుని చేత నీతిననుసరించి భూలోకమునకు తీర్పు తీర్చబోయెడి యొకదినమును నిర్ణయించి యున్నాడు.'' థెస్సలోనికైయుల సంఘమునకు పౌలు రెండు పత్రికలు వ్రాసియున్నాడు. ఈ రెండు పత్రికలు మీ బైబిల్ నందు చూడగలరు ఇవి మొత్తము మీద ఎనిమిది అధ్యాయములు కలిగియున్నవి. ఇచ్చట ఆశ్చర్యకరమగునది ఒకటి కలదు ప్రతియొక్క అధ్యాయములో పౌలు యేసు యొక్క రాకడను గూర్చి వ్యక్తపరచుచున్నాడు.

1 థెస్సలోనికైయులకు 4:16 లో అపోస్తులుడు యేసురాక సమయమందు, మృతుల పునరుద్ధానమును గూర్చి చెప్పుచున్నాడు. "ఆర్భాటముతోను, ప్రధానదూత శబ్దముతోను, దేవుని బూరతోను పరలోకమునుండి ప్రభువు దిగివచ్చును; క్రీస్తునందుండి మృతులైనవారు మొదట లేతురు.''

2 థెస్సలోనికైయులు 1:7, 8 లో, యేసు ఎట్లుండునో పౌలు చెప్పుచున్నాడు.... "ప్రభువైన యేసు తన ప్రభావమును కనుపరచు దూతలతో కూడ పరలోకమునుండి అగ్నిజ్వాలలలో ప్రత్యక్షమై, దేవుని ఎరుగని వారికిని, మన ప్రభువైన యేసు సువార్తకు లోబడని వారికిని ప్రతిదండన చేయునప్పుడు....''

ఇక్కడ యేసు క్రీస్తు దండించుటకు వచ్చుచున్నట్లుగా చెప్పుచున్నాడు కాని, ఇంకా ముందుకు చదివిన యెడల ఆయనరాక కొంతమందికి సంతోషము నిచ్చునదిగా చెప్పుచున్నాడు. "విశ్వసించిన వారందరియందు ప్రవేశింపబడుటకు'' ఆయన వచ్చును.

మనము బుద్ధిగలవారమైన యెడల బుద్ధిగల కన్యకల కథలలోని వారిగా ఆయన వాక్యమును చదువుచు, ఆయన రాకడకై సిద్ధపరచు కొందము. యేసు ''త్వరగా వచ్చుచున్నానని'' అపోస్తలుడైన యోహానుతో అనినపుడు ఆయన ఇట్లనెను. "ప్రభువైన యేసూ, రమ్ము.'' (ప్రకటన 22:20)

మనము కూడ అపోస్తలుల మాదిరివుంటూ, ఈ ప్రార్థనను మన హృదయమందు నిత్యముండు ప్రార్థనగా చేసికొందము.

సారాంశము :

1. యేసుక్రీస్తు ఈ లోకమునకు తిరిగి వచ్చుచున్నాడు.

2. దీనినిగూర్చి మనము ధృడముగా నమ్మియుండవలెను, ఎందుకనగా తనంతటతానే ఈ మాటలను చెప్పియున్నాడు.

3. మరియు దూతలు, పేతురు, పౌలు, యోహానుకూడ దీనిని గూర్చి చెప్పియున్నారు.

4. మనము బుద్ధిమంతులమైన యెడల ఆయన రాకకై ఇప్పుడే మనలను మనము సిద్ధపరచుకొందము.

# 1. ప్రశ్నల పత్రము.

## 1 – 3 వ. పాఠము వరకు

### 1వ. పాఠమును గూర్చిన ప్రశ్నలు.

1. ఇతర గ్రంథము (పుస్తకము) ల కన్న బైబిల్ ఎందుకు వేరుగా నున్నది ?

2. నీవు బైబిల్‌ను నమ్ముటకుగల కారణములలో ఒక దానిని వ్రాయుము.

3. పౌలు తిమోథియకు వ్రాసిన రెండవ పత్రికలో వేదవాక్యమును గూర్చి ఏమని వ్రాసెను ? ఆపూర్తి వచనమును వ్రాయుము.

### 2వ. పాఠమును గూర్చిన ప్రశ్నలు.

1. ఆదాము దేవుని ఆజ్ఞను మీరెను. దానివలన ఆయన కివ్వబడిన శిక్ష ఏమిటి

2. ఎందుకు మనుష్యులందరు చనిపోవుదురు ? మీజవాబునకు ఆధారముగా ఒక బైబిల్ వాక్యమును వ్రాయగలవా ?

3. మనుష్యులకు నిత్యజీవమిచ్చుటకు దేవుడు ఏమిచేసియున్నాడు ? మరియు దేవుడు మనలను ఏమిచేయగోరుచున్నాడు ?

### 3వ. పాఠమును గూర్చిన ప్రశ్నలు.

1. యేసు పరమునకేగు సమయములో మాతలు శిష్యులకు చెప్పిన వర్తమానము ఏమిటి ?

2. యేసు తిరిగి వచ్చుచున్నాడు అనునది నిజమని నిరూపించుటకుగాను, రెండు బైబిల్ వాక్యములు ఆధారములుగా నివ్వగలవా ?

3. యేసు రాకకై మనము ఏరీతిగా సిద్ధపడి యుండవలెను ?

# 4వ. పాఠము

నీ రాజ్యము వచ్చునుగాక.

వార పఠనములు — ఆది. 12 – 14 అధ్యాయం
లూకా 11 – 14 అధ్యాయం

పాఠమునకు సంబంధించిన పఠనములు 1 దిన వృత్తాంతములు 29 వ అధ్యాయము

"నీ రాజ్యము వచ్చునుగాక, నీ చిత్తము పరలోకమందున్నట్లు, భూమియందు నెరవేరునుగాక."

మీరు ఎన్నిసార్లు ఈ మాటలను పలికియున్నారు లేక ఇతరులు పలుకుట వినియున్నారు ? ఇది యేసు తన శిష్యులకు నేర్పించిన ప్రార్థనలోని ఒకభాగము లూక 11:2–4 లో మీరు దీనిని చదవగలరు. ఈ మాటలన్నియు మనకు బాగా తెలుసు కాని ఈ మాటలకు అర్థమేమిటో మనకు తెలుసా ?

వాటిని మరల చూడండి అని దేవుని రాజ్యము వచ్చునుగాక మరియు ఆయన చిత్తము పరలోకములో నెరవేరుచున్నట్లు భూమియందు కూడ నెరవేరునుగాక, అను అర్థమైయున్నవి. మనము నేరుగా చూచిన యెడల మనము ఏరాజ్యము కొరకైతే ప్రార్థించవలెనో, ఆరాజ్యము ఈ భూమిపై నుండవలెను. మరి దేవుని రాజ్యము వచ్చినప్పుడు, మనుష్యులందరు (ఆడ, మగ) ఆయన చిత్తప్రకారము చేయుదురు.

## ఒకప్పుడు దేవుని రాజ్యము ఈభూమిపై నుండెను.

కొన్నివేల సంవత్సరముల క్రితము దేవుని రాజ్యము ఈ భూమిపై నుండెనను సంగతి మీకు తెలుసా ? 1దినవృత్తాంతము 29:1వ వచనము మరియు 10–13 వచనములు తిరిగి చూచినయెడల మరిముఖ్యముగా 11వ వచనము చదివిన యెడల ఇట్లు చెప్పుచున్నది. "యెహోవా, రాజ్యము నీది, నీవు అందరి మీదను నిన్ను అధిపతిగా హెచ్చించుకొనియున్నావు."

ఏ రాజ్యమును గూర్చియైతే చెప్పబడియున్నదో, పూర్తి అధ్యాయము చదివినపుడు అది ఇశ్రాయేలీయులు భూమిపై (దేశములో) ఇశ్రాయేలీయుల రాజ్యమైయున్నదని తెలియుచున్నది. ఇప్పుడు 23వ వచనము చదువుడి, "అప్పుడు సొలొమోను తన తండ్రియైన దావీదుకు మారుగా యెహోవా సింహాసనమందు రాజుగా కూర్చుండి వర్ధిల్లుచుండెను."

ఏ సింహాసనము మీదైతే దావీదు కూర్చుండెనో మరియు తన తదుపరి తన కుమారుడైన సొలొమోను కూర్చుండెనో, అది ఇశ్రాయేలీయుల దేశము యొక్క ముఖ్య పట్టణమగు యెరూషలేములో నుండెను. ఆయన పరిపాలించిన రాజ్యము, ఇశ్రాయేలీయుల రాజ్యమై యున్నది.

ఎందుకు ఇశ్రాయేలీయుల రాజ్యము దేవుని రాజ్యముగా పిలువబడుచున్నది మరియు ఎందుకు దాని సింహాసనము "దేవుని సింహాసనముగా" పిలువబడుచున్నది ? ఏలయనగా దేవుడు తనంతటతానే ఆరాజ్యమును ఇశ్రాయేలీయులకిచ్చెను; యెరూషలేమును తన రాజధానిగా (ముఖ్యపట్టణము) ఎన్నుకొని యున్నాడు (1 రాజులు 11:13) ఆరాజ్యము ఏరీతిగా పరిపాలించబడవలెనో ఆయన తగిన శాసనములను ఇచ్చెను. (మీ బైబిల్‌నందు లేవీయకాండము, సంఖ్యాకాండము మరియు ద్వితీయోపదేశ కాండములలో మీరు వాటిని కనుగొనగలరు) ఆరాజ్యమును పరిపాలించిన రాజు, దేవుని కొరకు పరిపాలించి యున్నాడు.

## దేవుని రాజ్యము పడద్రోయబడుట

కొన్ని వందల సంవత్సరములు గతించి పోయినవి. ఒక రాజు తర్వాత మరియొక రాజు యెరూషలేములో నుండి ఇశ్రాయేలీయులపై పరిపాలన చేసిరి. కొంతమంది రాజులు దేవుని భయము కలిగి మంచిగా రాజ్యమేలిరి మరికొంతమంది దుష్టరాజులేలిరి.

చివరికి ఇశ్రాయేలీయుల దేశపు ప్రజలు దేవుని మార్గమునుండి ఎంతోదూరముగా పోయినందున, యెరూషలేములో రాజ్యమునేలిన రాజులు ఎంతదుష్టులైరంటే ఒకనాడు దేవుడు ఈరాజ్యము ఇక కొనసాగకూడదనెను.

యెహెజ్కేలు 21:25—27 చదువుము మరిముఖ్యముగా 27వ వచనము ఇట్లను చున్నది. "నేను దాని పడద్రోయుదును, పడద్రోయుదును, పడద్రోయుదును (ఇశ్రాయేలీయుల రాజ్యము) దాని స్వాస్థ్య కర్త వచ్చు పర్యంతము అదియు నిలువదు, అప్పుడు నేను దానిని అతనికిచ్చెదను."

## స్వాస్థ్య కర్త (హక్కు లేక అధికారముగలవాడు)

యెహెజ్కేలు గ్రంధములోని వాక్యములను బట్టి దేవుని రాజ్యసింహాసనముపై కూర్చుండుటకు "అధికారముగలవాడు" రావలెనని మనము చూచుచున్నాము వారసుడై యుండవలెను అప్పుడు దేవుడు దానిని అతనికి ఇవ్వనై యున్నాడు.

ఆఖరిరాజు సింహాసనముపైనుండి తొలగింపబడిన దినమునుండి ఇప్పటివరకు ఇశ్రాయేలీయుల రాజులు యెరూషలేములో రాజ్యపరిపాలన చేయలేదు.

కాని మీబైబిల్‌నందు లూకా 1:31—33, చూచినయెడల మరియు యేసుక్రీస్తు తల్లియైన మరియతో దూత దర్శనమిచ్చి పలికిన మాటలు చదువుడి యేసును గూర్చి మాట్లాడుచు దూత ఇట్లనెను "ఆయన గొప్పవాడై సర్వోన్నతుని కుమారుడనబడును; ప్రభువైన దేవుడు ఆయన తండ్రియైన దావీదు సింహాసనమును ఆయన కిచ్చును."

దేవుని రాజ్యపు సింహాసనముపై ఎవరికి అధికారము కలదు ? ఏలయనగా, యేసు దేవుని కుమారుడు కనుక నిజముగా ఆయనకు రెండువిధములుగా అధికారము కలదు. ఎందుకనగా ఆయన తల్లియైన మరియ దావీదురాజు వంశమునుండి వచ్చినది.

యేసుతను రాజని చెప్పెను ఆయన తీర్పుసమయమున పిలాతు "మరినీవు రాజువా" అని అడిగినప్పుడు, యేసు 'నీవన్నట్లు నేను రాజునే అని బదులిచ్చెను' (యోహాను 18:37) అది యూదుల మాట్లాడు విధానములో ''అవును నేను రాజునే'' అని అర్థము.

ఆయన వ్రేలాడబడిన ఆ శిలువపైకూడ "ఇతడు యూదుల రాజైన యేసు'' (మత్తయి 27:37) వ్రాయబడెను. ఆయన శత్రువులు ఆయనను పరిహసించిరిగాని వారన్నది నిజమే.

యేసు బోధించిన (ప్రకటించిన) శుభ సందేశము దేవుని రాజ్యమును గూర్చిన శుభవార్తయై యున్నది. లూకా 8:1లో మనము ఈలాగు చదివెదము "ఆయన దేవునిరాజ్య సువార్తను తెలుపుచు ప్రకటించుచు ప్రతి పట్టణములోను గ్రామములోను సంచారము చేయుచుండెను.''

యేసు ఎందుకు తిరిగి వచ్చుచున్నాడో మీకు తెలియును. దేవుని రాజ్యమును తిరిగి నెలకొల్పుటకు ఆయన తిరిగి వచ్చుచున్నాడు.

## రాజ్యము మరియు మనము.

మీరు ఒకవేళ ఇట్లనుకొనవచ్చు "అది ఇశ్రాయేలీయుల రాజ్యమైన యెడల మనకేమి సంబంధము ? మనమెందుకు నీరాజ్యము వచ్చుగాక అని ప్రార్థించవలెను ?''

ముందు ముందు మీరు చదువు పాఠములద్వారా మీరు నేర్చుకొందురు. యేసు క్రీస్తు ఏలనైయున్న ఆరాజ్యము మొదటి దేవుని రాజ్యము వరకేగాక నిజముగా అది భూదిగంతముల వరకు వ్యాపించి భూప్రజలకు సమాధానము నిచ్చును.

కనుక "నీరాజ్యము వచ్చుగాక'' అని మనము ప్రార్థింతము మరియు యేసు తిరిగి వచ్చునపుడు మనతో "నాతండ్రిచేత ఆశీర్వదింపబడిన వారలారా, రండి; లోకము పుట్టినది మొదలుకొని మీకొరకు సిద్ధపరచబడిన రాజ్యమును స్వతంత్రించు కొనుడి'' అనునట్లుగా మనము ప్రార్థింతము. (మత్తయి 25:34)

బైబిల్‌లోని ప్రతిభాగము వేరొక భాగమును వివరించుటకై ఎట్లు సహాయపడుచున్నదో చూడుము.

ఇంతవరకు మనము నేర్చుకొన్నది :

1. దేవుని రాజ్యము ఒకప్పుడు ఇశ్రాయేలీయుల దేశములో నుండెననియు.
2. ఆరాజ్యమును దేవుడు అంతరింపజేసెను కాని, తిరిగి నెలకొల్పి తన వారసుని కిచ్చెదనని వాగ్దానము చేసెననియు.
3. ఆవారసుడు యేసేననియు మరియు ఆయన యెరూషలేములో దావీదు సింహాసనముపై కూర్చుండి ఇశ్రాయేలీయులను తరతరములు ఏలుననియు.
4. విశ్వాసులందరు ఈరాజ్యములోని దీవెనలలో పాల్గొందురని.

# 5వ పాఠము

## దేవుని రాజ్యము – భూమిమీద సమాధానము.

వార పఠనములు – ఆది. 15–17 అధ్యాయం
లూకా 15–18 అధ్యాయం

పాఠమునకు సంబంధించిన పఠనములు : కీర్తన 72 ; యెషయా-35

### భూమిపై సమాధానము – ఎప్పుడు ?

యేసు పుట్టినప్పుడు దూతలు అనందగానము చేసిరి. వారు పాడినటువంటి పాట యొక్క మాటలు లేక పదములు లూకా 2:14లో వ్రాయబడియున్నవి. "సర్వోన్నతమైన స్థలములలో దేవునికి మహిమయు ఆయన కిష్టులైన మనుష్యులకు భూమిమీద సమాధానము కలుగుగాక." అయినప్పటికిని ఆనాటినుండి ఈనాటివరకు నిజమైన శాశ్వత సమాధానమనునది ఈభూమిపైలేదు. ఇకముందుకూడ యేసు తిరిగి ఇశ్రాయేసునకు వచ్చి దేవుని రాజ్యము స్థాపించు వరకు అసమాధానము వుండదు.

ఆరాజ్యమును గూర్చి మరియు ఆసమయలోని సమాధానము అభివృద్ధిని గూర్చిన చిత్రములు మనకు చూపుచు పాతనిబంధన మనకు తెలియజేయుచున్నది.

### ఆరాజ్య పరిమాణము.

మరియొకసారి కీర్తన 72 చూడండి. ఈకీర్తనలో భూమిపై దేవుని రాజ్యస్థాపన సమయమును గూర్చి మనకు మాటలతో కన్నునకు కట్టినట్లుగా చిత్రము చూపబడుచున్నది కాని ఇప్పుడు ముఖ్యముగా 8వ వచనము గమనించుడి. "సముద్రమునుండి సముద్రము వరకు నది మొదలుకొని భూదిగంతముల వరకు అతడు రాజ్యము చేయును."

ఇశ్రాయేలులో యేసు స్థాపించబోవు రాజ్యము భూమియందంతట వ్యాపించియుండునని ఈవాక్యము మనకు తెలియజేయుచున్నది.

కీర్తన 2:8లో కూడ ఇదేరీతిగా కనబడును. దేవుడు యేసుతో మాట్లాడినపుడు ఇట్లనెను. "నన్ను అడుగుము, జనములను నీకు స్వాస్థ్యముగాను భూమిని దిగంతముల వరకు సొత్తుగాను ఇచ్చెదను."

ఇంకొక వాక్యము కూడ చూతము. జెకర్యా 14వ అధ్యాయము తెరచి 9వ వచనము చదివిన యెడల "యెహోవా సర్వలోకమునకు రాజైయుండును ఆదినమున యెహోవా ఒక్కడే అనియు ఆయనకు పేరు ఒక్కటే అనియు తెలియబడును."

## క్రీస్తు పరిపాలన.

యేసు క్రీస్తు యెరూషలేములో నుండి రాజ్యపరిపాలన చేయును, ఆయన ముఖ్య పట్టణము మరియు ఒకప్పుడు ''అది మహారాజు పట్టణము'' అని పిలిచియున్నాడు. (మత్తయి 5:35) భూదిగంతముల వరకు ఆయనవాక్కు బయలు వెళ్ళును. యెషయా 2:1—4 చదివిన యెడల ''యెరూషలేము నుండి యెహోవా వాక్కు బయలు వెళ్ళును.'' అను వాక్యము ముఖ్యముగా గమనించవలెను.

## అదర్శ్యమగు రాజ్యము.

అదర్శ్యమగు రాజ్యములో నీవు నివసించుటకు ఎటువంటి నిబంధనలు నీకు కావలెను అని ఒకవేళ నిన్ను చెప్పమని అడిగిన యెడల.

అన్నిటికన్న మొట్టమొదట నీవు అడుగునది జామాను ; భయమునుండి నిముక్తి, మన కష్టఫలములను సమాధనముతో అనుభవించుట. నిజముగా నీవు బహుశా ప్రవక్తయైన మీకాచెప్పినటు ఒక చిత్రిమును ఊహించుకొని యుండవచ్చు.

" అనేక జనములకు న్యాయముతీర్చును దూరమున నివసించు బలముగల అన్య జనులకు తీర్పు తీర్చును, వారు ఖడ్గములను నాగటి నక్కులుగాను తమ యీటెలను మచ్చుక కత్తులుగాను సాగకొట్టుదురు, జనముమీదికి జనము ఖడ్గముయెత్తక యుండును, యుద్ధముచేయ నేర్చుకొనుట జనులు ఇక మానివేతురు "

" ఎవరి భయములేకుండ ప్రతివాడును తనద్రాక్షచెట్టుక్రిందను తన అంజారపు చెట్టుక్రిందను కూర్చుందును; సైన్యములకధిపతియగు యెహూవా మాటఇచ్చియున్నాడు.'' (మీకా 4 : 3—4.)

కాని సమాధానముకన్నముందు, దేవునిమార్గములో నడుచుటకు మనుష్యులు తమ శక్తి కొలది ప్రియత్నించవలెను. మనుష్యులు వారికిష్టమొచ్చిన మార్గములో నడిచనంత కాలము శ్రమలుండును, కనుక ప్రభునవైన యేసు చేయుపనులలో మొట్టమొదటిది దేవుని మార్గములను ప్రజలకు నేర్చుటయై యుండును.

కాని కొంతమంది వట్టిగానే విననివారుందురని నీవు అనవచ్చు. అదినిజమే, ఎవరైతే వినరో వారు శిక్షింపబడెదరు, మనము యెషయా 11 : 4 లో చదివినట్లు " తన పెదవుల ఊపిరిచేత దుష్టులను చంపును.'' కనుక, యేసు తిరిగి వచ్చినప్పుడు, ఆయన అన్నిటిపై అధికారియై యుండును అని గుర్తించుకొనుము.

యెషయా 26:9,లో చెప్పినట్లు అప్పుడు యేసు పరిపాలనక్రింద మనుష్యులందరు దేవుని కిష్టమగు పనులను చేయుటకు నేర్చుకొందురు. "నా తీర్పులు లోకమునకురాగ లోక నివాసులు నీతిని నేర్చుకొందురు''.

"ఇప్పుడు యెషయా 32:17 తిరగవేసినయెడల ఇట్లు చదెవదరు, నీతి సమాధానము కలుగ జేయును, నీతివలన నిత్యమును నిమ్మళమునిచ్చుడము కలుగును.''

## అందరి అభ్యుదయము

అటువంటి లోపములేని నిబంధనములతో ప్రతి యొక్క చేతిలో విజయ ముండును. కీర్తన 72:16వ వచనమును నీవు గమనించితివా. అది ఇట్లనుచున్నది,

"దేశములోను పర్వత శిఖరముల మీదను సస్య సమృద్ధి కలుగును."

సాధారణముగా పర్వత శిఖరములు ఖాళీగా నుండును. ఒక వేళ పర్వత శిఖరములపై సస్య సమృద్ధిగానుండిన యెడల మరి కొండ లోయలలో ఇంకెంత ధారళముగా నుండునో మనము ఊహించగలము. మనము కీర్తన 67:6 లో చదివినట్లు, "అప్పుడు భూమి దాని ఫలము లిచ్చును, దేవుడు మమ్ములను ఆశీర్వదించును." ఎడారులు కూడ ఆ సమయములో పచ్చగా నుండును.

యెషయా 35వ అధ్యాయములోని ఆ చక్కని వచనములను చదువుడి. అవి ఎట్లు మనకు వివరించుచున్నవి "అరణ్యమును ఎండిన భూమియు సంతోషించును. అడవి ఉల్లసించి కస్తూరి పుష్పమువలె పూయును. అది బహుగా పూయుచు ఉల్లసించును, ఉల్లసించి సంగీతములు పాడును." (యెషయా 35:1–2.)

### శరీరము మరియు మనస్సుల స్వస్థత.

ఈ ఆశీర్వాదములతోపాటు, గొప్ప ఆరోగ్యము మరియు బలముల ఆశీర్వాదము కూడ వచ్చును.

2,000 సంవత్సరముల క్రితము యేసు ఈ లోకములో జీవించినపుడు, దేవుడు తన కిచ్చిన శక్తితో అనారోగ్యులను స్వస్థపరచెను. దేవుని రాజ్యములో ఈ శక్తిని మరల చూచెదము.

యెషయా 35:5 చదువుము.

"గుడ్డివారి కన్నులు తెరువబడును, చెవిటివారి చెవులు విప్పబడును, కుంటివాడు దుప్పివలె గంతులు వేయును, మూగవాని నాలుక పాడును."

అప్పుడు మనుష్యులు ఇప్పటికన్న ఇంకా చాల కాలం బ్రతుకుదురని దీనిని బట్టి మనము బాగా ఊహించవచ్చును. ప్రవక్తయైన జెకర్యా నిజమని మనకు తెలియ చేయుచున్నాడు.

జెకర్యా 8:45 లో ఈలాగనుచున్నాడు, "అందరును వృద్ధత్వముచేత కఱ్ఱ పట్టుకొని, వృదులేమి' వృద్ధురాండ్లేమి ఇంకను యెరూషలేము వీధులలో కూర్చుందురు."

ఆ పట్టణపు వీధులు ఆటలాడు మగ పిల్లలతోను ఆడ పిల్లలతోను నిండి యుండును.

ఈ వాక్యములు యెరుషలేమును గూర్చి చెప్పుచున్నవి కాని మనము చూచినట్లు, ఆ రాజ్యపు దీవెనలు భూదిగంతముల వరకు వ్యాపించి యుండును.

## నమ్మకమైన దేవుని వాక్కు

మీరు తలంచు చుండవచ్చును: "ఇదంతయు వినుటకు ఇంపుగా నున్నది కాని ఇది చాలా బాగున్నది కనుక నిజమనుటకు కష్టముగానున్నది.''

ఒకవేళ ఆ వాగ్దానములు మనుష్యులచేత చేయబడిన వైన యెడల నిజముగా వాటి యందు మనము నమ్మికయుంచలేము. మహా మంచివారే కొన్నిసార్లు వారన్న మాటను నిలబెట్టుకొనలేరు, దీనికి కారణము ఏదనగా మానవ బలహీనత.

కాని ఇవి దేవుడిచ్చిన వాగ్దానములు, కనుక వాటి యందు మనము పూర్తిగా నమ్మిక యుంచెదము.

యెషయా 55:6–11 చదువుము. మరి ముఖ్యముగా 11వ వచనము గమనించుడి.

"అలాగే నా నోట నుండి వచ్చు వచనమును ఉండును. నిష్ఫలముగా నా యొద్దకు మరలక అది నాకు అనుకూలమైన దాని నెరవేర్చును. నేను పంపిన కార్యమును సఫలము చేయును.''

కనుక మనము ఎచటనైతే ''సర్వోన్నతమైన స్థలములలో దేవునికి మహిమయు ఆయన కిష్టులైన మనుష్యులకు భూమి మీద సమాధానము'' ఉండునో, (లూకా 2:14) ఆ సమయము కొరకుఉత్సాహముతో ఎదురు చూతము.

### సారంశము:

1. యేసు తిరిగి వచ్చినప్పుడు, ఆయన ఈ ప్రపంచమునకు రాజగును.
2. యెరూషలేము ఆయన ముఖ్య పట్టణమగును.
3. ప్రపంచమందంతట, శాంతి సమాధానము, అభివృద్ధి, ఆరోగ్యము మరియు సంతోష ముండును.
4. ఆయన భూదిగంతముల రాజ్యములో ప్రతి యొక్కరు దేవుని ఆజ్ఞలకు లోబడుట నేర్చుకొందురు.

# 6 వ పాఠము

## దేవుని మొదటి ఏర్పాటులో, ఇశ్రాయేలీయుల సంతానము ఎట్లు తిరుగుదురు

వార పఠనములు - ఆది 18–20 అధ్యాయం
లూకా 19–21 అధ్యాయం

పాఠమునకు సంబంధించిన పఠనములు ఆదికాండము 37 వ అధ్యాయం
యెషయా 43 వ అధ్యాయము

### కథ ప్రారంభము :

నిజముగా ఇశ్రాయేలీయుల కథ. నమ్మకమైన మనుష్యుడగు అబ్రహాముతో ప్రారంభమగుచున్నది. అబ్రహాము తన వృద్ధాప్యములో ఇస్సాకును కనెను. తరువాత ఇస్సాకునకు ఒక కుమారుడు కలిగెను. అతని పేరు యాకోబు. ఆ యాకోబు తరువాత ఇశ్రాయేలుగా పేరు పెట్టబడెను. యాకోబునకు పన్నెండుగురు కొడుకు లుండిరి. ఇశ్రాయేలీయులలోని ఆ పన్నెండు వంశములకు వారే తండ్రులు.

వారిలో చిన్నవాడు కాని పదకొండవ వాడు యోసేపు. బైబిల్‌లో ఆయన జీవిత చరిత్ర వ్రాయబడి యున్నది. అది మన మెన్ని సార్లు చదివినను విసుకు పుట్టనటువంటిది. అది ఒక మంచి కథ కన్న ఇంకా ఎక్కువైనది. 'బైబిల్‌లోని ప్రజల చరిత్రలో ముఖ్య సంఘటనలను గూర్చి చెప్పు చున్నది—ఇశ్రాయేలీయులు మరియు దేవుడు తన ప్రజల యెడల తన రక్షణను రద్దు చేసి నటువంటి గొప్ప ఉదాహరణను గూర్చి కూడ మనకు చెప్పు చున్నది.

యోసేపు అన్నలు అసూయతో తనను బానిసగా అమ్మివేసిన విషయము; చాల శోధనల తరువాత ఐగుప్తు దేశమునకు అధిపతిగా చేయబడిన కథ మనందరికి గుర్తున్నది. తరువాత కరువు కాలము వచ్చుటచే ఆయన యొక్క తండ్రి మరియు సహోదరులు ఐగుప్తునకు వచ్చిరి. ఆ కారణముచే—యోసేపునకు వందనములు మరియు దేవునికి వందనములు—ఐగుప్తు నందు సమృద్ధిగా నుండెను.

ఒక సమయములో యూదులు (పూర్వము ఇశ్రాయేలీయులని పిలువ బడిరి, లేక ఇశ్రాయేలు యొక్క సంతానము) ఐగుప్తు దేశ మందు చాల సంతోషముగా నుండిరి.

యోసేపు మరణానంతరము, ఐగుప్తులో యూదుల సంఖ్య పెరుగుట వలన ఐగుప్తీయులు వారిని ద్వేషించి, బానిసలుగా చూచిరి.

### బానిసలకు విముక్తి

దేవుడు ఈ యూదయ బానిసలను ఐగుప్తు నుండి విడిపించి, మోషే అను మనుష్యుని నాయకత్వములో, అడవులలోనుండి, ఎడారులలోనుండి నడిపించి, ఇశ్రాయేలు దేశపు టంచులకు చేర్చిన కథ బహుశా మీకు తెలిసి యుండవచ్చు. ఈ దీర్ఘమైన మరియు భయంకర ప్రయాణములో, దేవుడు వారిని రక్షించి వారికి భోజనమును అనుగ్రహించెను. మనము నెహెమ్యా 9:20-21లో చదివినట్లుగా,

''వారికి బోధించుటకు యుపకారాత్మను దయ చేసితివి. నీ విచ్చిన మన్నాను ఇయ్యక మానలేదు; వారి దాహమునకు ఉదక మిచ్చితివి. నిజముగా అరణ్యములో ఏమియు తక్కువ కాకుండ నలువది సంవత్సరములు వారిని పోషించితివి, వారి వస్త్రములు పాతగిలి పోలేదు, వారి కాళ్ళకు వాపు రాలేదు.

ఇశ్రాయేలు దేశములో నివసించిన దుష్ట జాతి వారిని దేవుడు పారద్రోలి దానిని యూదుల కిచ్చెను. దేవుడు వారికి శాసనములను (ఆజ్ఞ) ఇచ్చి, వారిని పరిపాలించుటకై న్యాయాధిపతులను ఎన్నిక చేసి వారి కిచ్చెను. వారితో ఇట్లనెను "మీరు ఆజ్ఞలను మీరిన యెడల శిక్షింపబడెదరు.''

ద్వితియోపదేశకాండము 28వ అధ్యాయములో, దేవుని ఆజ్ఞను అనుసరించిన యెడల వారి కివ్వబడు దీవెనలు, ఆజ్ఞను మీరిన వారి కివ్వబడు శాపములను గూర్చి మీరు చదివెదరు.

## యూదులు రాజు కొరకు అడుగుట

దాదాపు 400 సంవత్సరములు గతించి పోయినవి. ఆ కాల మందు ఇశ్రాయేలీయుల పన్నెండు జాతుల వారిని పాలించుటకై దేవుడు న్యాయాధిపతులను ఏర్పరచెను. (యాకోబు వంశస్తులు పన్నెండు గుంపులుగా విభజింప బడిరి. వారిని జాతులు అని పిలిచెదరు). కాని యూదులు అసంతృప్తి చెంది చుట్టు ప్రక్కల రాజ్యముల మాదిరి వారికి కూడ ఒక రాజు కావలెనని కోరిరి. వారు రాజు కొరకు అడుగు సమయమందు, దేవుడే వారి రాజను సంగతి గుర్తించుటకు అంగీకరించలేక పోయిరి.

వారి న్యాయాధిపతియగు సమూయేలు వారు రాజు కావలెనని పోరు పెట్టుచున్నారో దేవుని దగ్గర చెప్పినప్పుడు, దేవుడు ఇట్లనెను.

''వారు నిన్ను విసర్జింప లేదు గాని తమ్మును ఏలకుండ నన్నే విసర్జించి యున్నారు. (1సమూయేలు 8:7)

దేవుడు వారి కోరికను తీర్చి వారు అడిగినట్లే వారికి రాజును అనుగ్రహించెను. ఇశ్రాయేలునకు మొదటి రాజైన సౌలు అభిషేకమును గూర్చిన రమ్యమైన కథను మీరు స్వంతగా చదువుటకు ఇష్ట పడెదరేమో, అది 1సమూయేలు 8 మరియు 9 అధ్యాయములలో నుండును.

## విభజింపబడిన రాజ్యము:

దావీదు మహారాజు సౌలు తరువాత వచ్చినవాడు. అయనను గూర్చి తరువాత పాఠములలో మీరు ఎక్కువగా విందురు. దావీదు 40 సంవత్సరముల పరిపాలన తరువాత మరణించెను, అయన తదుపరి తన కుమారుడైన సొలొమోను రాజయ్యెను.

సొలొమోను చాల ధనికుడిగా నుండెను మరియు అతడు ప్రజలకు ఎక్కువగా పన్నులు వేసి వారి దగ్గర నుండి అవి వసూలు చేయు చుండెను. ఇది ఆ దేశపు ప్రజలలో

అసంతృప్తిని రేపెను, మరియు సొలొమోను చని పోయినపుడు తన కుమారుడైన రెహబాము నొద్దకు వచ్చి వారి బరువును తగ్గించమని వేడు కొనిరి. 1రాజులు 12వ అధ్యాయములో రెహబాము తన తండ్రి కాలములోని జ్ఞానులు మరియు పెద్దవారి సలహాలను తీసుకొనక, యుక్త వయస్సులోని తన స్నేహితుల మాటలను ఎట్లు వినెనో మీరు చూచెదరు.

ఆ ప్రజలు వారి విన్నపములు రాజైన రెహబాము అంగీకరించునో లేదో అడుగుటకు వచ్చినప్పుడు, ఆయన చాల అవివేకముగా జవాబు ఇచ్చెను.

1రాజుల 12:13-14 లో మనము ఆ రాజు "ప్రజలకు కఠినముగా జవాబిచ్చెనని" చూచెదము. "నా తండ్రి మీ కాడిని బరువుగా చేసెను గాని, నేను మీ కాడిని మరి బరువుగా చేయుదును. నా తండ్రి చబుకములతో మిమ్మును శిక్షించెను గాని నేను కొరడాలతో మిమ్మును శిక్షించెదను."

అందుకే అట్టి రాజుపై అందరు వ్యతిరేకించిరి దీనిలో ఆశ్చర్యమేమి లేదు. ఇశ్రాయేలు వంశముల నుండి పది వంశములు వేరుబడి ఒక రాజ్యమును స్థాపించుకొని యరొబాము అను వానిని రాజుగా చేసిరి. రెహబాము చెందిన యూదా వంశము మరియు అందరి కన్న చిన్నదైన బెన్యామీను వంశములు మాత్రమే ఆయనకు నమ్మకస్థులుగా నిలిచిరి.

ఇక్కడ నుండి బైబిల్‌లో రెండు చరిత్రలు, ఒక దాని ప్రక్క మరుయొకటి మనకు కనబడును. తరచుగా 'ఇశ్రాయేలీయులు' లేక ఉత్తర రాజ్యము (వారు ఉత్తరమునయున్న భూమిలో నివసించిరి కనుక) అనబడుచున్న ఆ పది వంశముల చరిత్ర మరియు 'యూదా' లేక దక్షిణ రాజ్యము అనబడుచున్న ఆ రెండు వంశముల చరిత్ర కలదు.

## ఇశ్రాయేలీయుల ఎడతెగని అవిధేయత

ప్రజలు ఎడతెగక దేవుని మరచి పోవుట మరియు ఆయన మార్గములను విడచి తిరిగిన విచారకరమగు కథలను, మొదటి మరియు రెండవ రాజుల గ్రంథములలో మనము చదివెదము.

చివరకు వారి క్రియలు ఎంతగా మితిమీరి పోయినవంటే, దేవుడు ముందు వారికి చెప్పిన రీతిగా వారిని శిక్షించెదనని, వారి దేశము నుండి వేరే దేశమునకు బానిసలుగా కొనిపోబడునట్లు చేసెదననెను.

2వ దినవృత్తాంతములు 36:15-16 లోని మాటల ద్వార, ఆయన తన ప్రజలను తన మార్గములోకి తిరిగి రప్పించుటకు ఎంత ప్రయత్నించినది మనము చూడగలము.

"వారి పితరుల దేవుడైన యెహోవా తన జనుల యందును తన నివాస స్థలమందును కటాక్షము గలవాడై వారి యొద్దకు తన దూతల ద్వార వర్తమానము పంపుచు వచ్చెను. ఆయన పెందలకడ లేచి పంపుచు వచ్చినను; "వారు దేవుని దూతలను ఎగతాళి

చేయుచు, ఆయన వాక్యములను తృణీకరించుచు, ఆయన ప్రవక్తలను హింసించుచు రాగా, నివారింప శక్యము కాకుండ యెహోవా కోపము ఆయన జనుల మీదికి వచ్చెను''

## చిట్ట చివరకు శిక్ష

ఉత్తరమున నున్న ఇశ్రాయేలు రాజ్యములోని ప్రజలు మొదట చెరపట్ట బడిరి. అష్షూరు రాజు వచ్చి ఆ ప్రజలనందరిని అష్షూరు దేశమునకు కొని పోయెను, కాని దేశ ప్రజల సంఖ్య మొత్తము కూడి ఎప్పుడును వారి భూమికి తిరిగి రాలేదు. దీనిని గూర్చి 2వ రాజులు 17:6–18, మరియు 23వ వచనమునలో చదువ గలము. అచట రచయిత ఇట్లనుచున్నాడు,

"........తన సేవకులైన ప్రవక్తల ద్వారా యెహోవా సెలవిచ్చిన మాట చొప్పున ఆయన ఇశ్రాయేలు వారిని తన సముఖములో నుండి వెళ్లగొట్టెను. ఆ హేతువు చేత వారు తమ స్వదేశములో నుండి అష్షూరు దేశములోకి చెరగొని పోబడిరి, నేటి వరకు వారచ్చట ఉన్నారు.''

తరువాత యూదా రాజ్యము, బబులోను రాజు చేత చెరపట్ట బడెను. కాని వారి స్థితి ఇశ్రాయేలీయుల స్థితికన్నా మెరుగుగా నుండెను. వారు 70 సంవత్సరముల తరువాత వారి దేశమునకు తిరిగి రావలెనని, నెబుకద్నెజరు, బబులోను రాజు నాశనము చేసిన దేవాలయము తిరిగి కట్టబడవలెనని దేవుడు ప్రమాణము చేసెను.

## మరల వారి స్వదేశములో

కొంత మంది ఇశ్రాయేలీయులు బబులోనులో సుఖ భోగములకు ఎంతగా అలవాటై పోయిరంటే, వారి స్వదేశమునకు తిరిగి పోవుటకు కూడ ఇష్ట పడలేదు. కాని దేవుని చేత ఏర్పరచబడిన ప్రజలు, నమ్మకమైన సాహచర్యముతో కొని పోవుటకును, అతి కష్టమైన ప్రయాణము చేసి, దేవాలయమును తిరిగి కట్టుటకును మరియు నూతన జీవితములో స్థిర పడుటకు సిద్ధ పడిరి.

వారు చాల కష్టములను ఎదుర్కొనిరి కాని దేవుడు వారిని ఉత్సాహపరచుటకు, మరియు వారిని సరిదిద్దుటకు ప్రవక్తలను పంపెను, మరియు పాత నిబంధనలోని చివరి మూడు పుస్తకములు—హగ్గయి, జెకర్యా మరియు మలాకీ—ఈ ప్రవక్తలచే వ్రాయబడినవి.

ప్రవక్తయైన మీకా (మీకా 3:6) ద్వార దేవుడు "ప్రవక్తలకు సూర్యుడు కనబడ కుండ అస్తమించు'' సమయమును గూర్చి మాట్లాడెను. ప్రవక్తయైన మలాకి సమయము నుండి, నూతన నిబంధనలోని బాప్తిస్మమిచ్చు యోహాను రాక వరకు, దేవుని యొద్ద నుండి పూర్వము వ్రాయ బడిన మాటలు తప్ప వేరే మాటలు లేవు.

అయినప్పటికి ఇశ్రాయేలీయులు అప్పుడు మరియు ఇప్పటికిని దేవుని ప్రజలు మన తరువాత పాఠములో ఈ నాటి వరకుగల వారియొక్క చరిత్రను చూచెదము.

# 2వ ప్రశ్నల పత్రము

## 4—6వ. పాఠము వరకు

### 4వ పాఠమును గూర్చిన ప్రశ్నలు

1. ఒకానొకప్పుడు ఏ దేశములో దేవుని రాజ్యముండెను ?

2. అది " దేవుని రాజ్యమని " ఎందుకు పిలువ బడినది ?

3. ఆ రాజ్యము దేవుని వలన పడద్రోయ బడినది. అది ఎప్పుడు, ఎవరిచేత తిరిగి ఇవ్వబడును? మీ జవాబును దృఢ పరచుటకు బైబిల్ గ్రంథమునుండి ఒక వాక్యమును నీవు చూపగలవా?

### 5వ పాఠమును గూర్చిన ప్రశ్నలు

1. ఎంత వరకు దేవుని రాజ్యము వ్యాపించి యుండును ?

2. ఈ రాజ్యమునకు ఏ పట్టణము రాజధానిగా నుండును ? మీ జవాబును దృఢపరచుటకు బైబిల్ నుండి ఒక వాక్యమును సూచించగలవా ?

3. దేవుని రాజ్యము స్థాపించబడినపుడు ఈ ప్రపంచము ఏ రీతిగా నుండును ?

### 6వ పాఠమును గూర్చిన ప్రశ్నలు

1. ఇశ్రాయేలీయుల తొలి చరిత్రలో ఘనత వహించిన వారిలో ముగ్గురి పేర్లు వ్రాయుము.

2. రెహబాము పరిపాలన సమయమునందు ఏమి జరిగెను ?

3. ఇశ్రాయేలీయులు ఎడతెగక దేవునికి అవిధేయులై యున్నందున వారు ఏవిధముగా శిక్షింపబడిరి ?

# 7 వ పాఠము

## దేవుని రెండవ ఏర్పాటులో, ఇశ్రాయేలీయుల సంతానము ఎట్లు తిరుగుదురు

వార పఠనములు - ఆది 21–23 అధ్యాయం
లూకా 22–24 అధ్యాయం

పాఠమునకు సంబంధించిన పఠనములు ద్వితియోపదేశకాండము 37 వ అధ్యాయం
జెకర్యా 8 వ అధ్యాయం

## పాత మరియు క్రొత్త నిబంధనల మధ్య

70 సంవత్సరముల బానిసత్వము తరువాత యూదులు బబులోను నుండి ఇశ్రాయేలీయుల స్వస్థలమునకు తిరిగి వచ్చిరి. ప్రవక్తలచేత ప్రోత్సాహింపబడి, యెరూషలేములో దేవుని ఆలయమును తిరిగి కట్టిరి. పాత నిబంధనలోని చివరి మూడు పుస్తకములు—హగ్గయి, జెకర్యా మరియు మలాకి—ఈ దినములలోనే వ్రాయబడినవి.

చాలకాలము అనగా దాదాపు 400 సంవత్సరముల వరకు యూదులకు దేవుని వద్ద నుండి ముఖా ముఖి వర్తమానము లేకుండెను. ఈ సమయమును గూర్చి ప్రవక్తయైన ఆమోసు ముందుగా ప్రవచించెను. ఆమోసు గ్రంథము 8:11లో మనము ఇట్లు చదివెదము. "రాబోవు దినములందు దేశములో నేను క్షామము పుట్టింతును; అది అన్న పానములు లేక పోవుటచేత కలుగు క్షామము కాక యెహోవా మాటను వినక పోవుట వలన కలుగు క్షామముగా ఉండును.'' ఇదే యెహోవా వాక్కు. ఈ 400 సంవత్సరముల కాలము, పాత నిబంధనలోని చివరి పుస్తకములోను క్రొత్త నిబంధనలోని మొదటి పుస్తకముల మధ్య వచ్చును.

అందుకే బాప్తిస్మమిచ్చు యోహాను కనబడినపుడు మనుష్యులలో కలకలము రేగెను. కొన్ని వందల సంవత్సరముల మౌనము తరువాత, దేవుడు తిరిగి తన ప్రజలతో మాట్లాడెను.

## మహా గొప్ప యూదుడు

కాని బాప్తిస్మమిచ్చు యోహాను తనకన్న గొప్ప వానికై త్రోవను సరాళము చేయుటకై దేవునిచే పంపబడెను. అప్పుడు దేవుడు తన ప్రజలను రక్షించుటకై తన స్వంత కుమారుని పంపుటకు నిశ్చయించెను. కనుక 2,000 సంవత్సరముల క్రితము ఇశ్రాయేలీయుల దేశములోనే ప్రభువైన యేసుక్రీస్తు జన్మించెను. మనము కొన్నిసార్లు యేసుక్రీస్తు కూడ యూదుడను సంగతి మరచి పోయెదము.

ఏమి జరిగినదో మీకు తెలుసా అయన మాటలు వినిన తరువాత,ఆయన చేసిన ఆశ్చర్యకార్యములు చూచిన తరువాత కూడ యూదులు యేసుని నిరాకరించిరి. ఆయనను సిలువ వేయుటకై పిలాతును సమ్మతింప జేసిరి. అప్పుడు పిలాతు ఈ " నీతిమంతుని రక్తమును గూర్చి నేను నిరపరాధిని'' అని అన్నప్పుడు, అందుకు యూదులు " వాని రక్తము మా మీదను మా పిల్లల మీదను ఉండుగాక '' అనిరి. (మత్తయి 27:24-15).

అంతకన్నా ఘోరమైన తప్పును వారు చేసి యుండరు. నిరపరాధియగు దేవుని స్వంత కుమారుని రక్తమును బలిగా ధార పోసిరి. అయినప్పటికిని దేవుడు అపోస్తలుల శక్తివంతమైన భోధల ద్వారా వారికి మరియొక తరుణము ననుగ్రహించెను. చాల మంది దేవుడనుగ్రహించిన ఆ కృపను నిరాకరించిరి కనుక వారిపై శిక్ష వచ్చెను. అది ఒక భయంకరమైన శిక్ష!

## నివాస స్థలములేని ప్రజలు

40 సం॥ల తరువాత రోమా సన్యము వచ్చి ఆ ప్రజలతోను వారి పిల్లలతోను యుద్ధము చేసిరి. (మీకు జ్ఞాపకముండవచ్చు " వాని రక్తము మా మీదను మా పిల్లల మీదను ఉండునుగాక '' అని వారనిరి). యూదులకు అదియొక భయంకరమైన శిక్షా సమయము. ఆ యుద్ధ భీతులు కొన్ని చరిత్రలో నున్నవి. ఆ పట్టణము రోమీయులచే ఆక్రమింపబడినది, మరియు చావక మిగిలిన యూదులు భూమిపైనున్న రాజ్యములలోకి చెదరిపోయిరి.

చాల కాలము క్రితము, ఆయన మార్గములను అతిక్రమించిన యెడల ఇట్లు జరుగునని దేవుడు యూదులను హెచ్చరించెను. ద్వితియోపదేశకాండము 28:64 లో మీరు చదివి యున్నారు.

" దేశము యొక్క యీకొనల మొదలుకొని ఆ కొన వరకు సమస్త జనములలోనికి యెహోవా నిన్ను చెదరగొట్టును.''

అలాగుననే యూదులకు దాదాపుగా 2,000 సం॥లో వారికని ఒక స్వంత భూమి లేకుండ యుండి దీనికన్న విపరీతమైన దేమనగా వారు భయంకరమైన హింసలు చాల అనుభవించిరి, మరియు ద్వితియోదేపశకాండములో నున్న శాపములన్నియు వారిపై మోపబడెను. ఈ హింసలలోకొన్ని జీవన విధానములో జ్ఞాపక ముంచుకొనునట్లుగా జరిగినవి.

మనలో చాలా మందికి, హిట్లర్ ఏకాగ్రతతో కూడిన శిబిరములు, మరియు అతని హింసాకాండలో దాదాపు ఆరు మిలియన్లకు పైగా యూదులు క్రూరముగా చంపబడిన రీతి లోకమును కదిలించి వేసిన సంగతి జ్ఞాపకముండ వచ్చును. ద్వితియోపదేశకాండము 28:64-67 వరకు మరల చదువుము, ఆ మాటలు మోషే చేత 3,000 సం॥లకు పైగా వ్రాయబడినవి, మన కాలములో నెరవేరుటను చూచి మీరు ఆశ్చర్యపడుదురు.

అది ఒక విచారకరమగు కథ, అది ఇంక పూర్తి కాలేదు. దేవుని వాక్యము మనము చదివినవుడు ముగింపు సంతోషకరముగా నుండునని చూచినపుడు మనము తప్పక సంతోషపడెదము.

## చివరకు స్వదేశమునకు తిరిగి వెళ్ళుట

యిర్మీయా 30:11 లో దేవుడు యూదులతో అనిన మాటలు చదువుము,

"నిన్ను చెదరగొట్టిన జనములన్నిటిని నేను సమూల నాశనము చేసెదనుగాని నిన్ను సమూల నాశనము చేయను, అయితే ఏ మాత్రమును నిర్దోషినిగా ఎంచకుండనే నిన్ను మితముగా శిక్షించుదును."

మరల యిర్మీయా 31:10-11 వచనములు చదువుము,

"ఇశ్రాయేలును చెదగొట్టిన వాడు వాని సమకూర్చి, గొఱ్ఱెల కాపరి తన మందను కాపాడునట్లు కాపాడునని తెలియజేయుడి. యెహోవా యాకోబు వంశస్థులను విమోచించు చున్నాడు, వారికంటె బలవంతుడైన వాని చేతిలో నుండి వారిని విడిపించుచున్నాడు."

2,000 సం॥ల తరువాత ఇప్పుడు ఇశ్రాయేలీయులను దేవుడు సేకరించుచున్నాడు. 1917 లో బాల్ఫర్ ప్రకటన సంతకము చేయబడినది. ఇది బ్రిటీష్ వారు పాలస్తీన దేశమును (ఇప్పుడు ఇశ్రాయేలు అనబడుచున్నది) యూదులకు జాతీయ గృహముగా చేసెదమని, చేసిన వాగ్దానము.

బ్రిటన్ వారు వాగ్దానము చేసినట్లుగా ఎల్లప్పుడు సహాయము చేయకపోయినప్పటికిని, ఆ సమయమునుండి యూదులు గుంపులు గుంపులుగా అధిక సంఖ్యలో ఇశ్రాయేలు దేశమునకు తిరిగి వెళ్ళుచున్నారు.

ఇశ్రాయేలు రాజ్యము ఏర్పడినపుడు 1948లో మరియొక అడుగు ముందుకు వేయబడినది.

## యెరూషలేము—భావికాలములో ప్రపంచమునకు ముఖ్య పట్టణము

ఈనాడు తూర్పు మధ్య భాగములో తొందరులు ఉన్నవి. యూదుల చిన్న రాజ్యము నిలిచి యుండుటకు విచిత్రమైన గొప్ప రాజ్యములతో పోరాడ వలసియున్నది. ఇప్పటికిని అది శక్తివంతమైన మరియు బలశాలులైన సైన్యములతో చుట్టు ముట్టబడి యున్నది, దాని భవిష్యత్తు చూచిన నల్లగా కనబడుచున్నది.

కాని యిర్మీయా 30:7 లో మనము ఇట్లు చదువు చున్నాము,

........"అది యాకోబు సంతతి వారికి ఆపద తెచ్చు దినము; అయినను వారు దానిలో పడకుండ రక్షింపబడుదురు."

యుద్ధము నందలి ఆ ఆఖరి మహా దినము వచ్చినప్పుడు—దిన పత్రికలలో మనము చూచిన అది చాల దూరముగా లేదు—ఇశ్రాయేలు దేశములోని యూదులు నిర్భయులై యుందురు.

మరియు అట్టి సమయములో ప్రభువైన యేసు తిరిగి వచ్చును. ఇశ్రాయేలు దేశమును ఆయన రక్షించును—చివరకు—యూదులు (ఇశ్రాయేలీయులు) ఆయనను గుర్తించి ఆయనను అంగీకరించెదరు.

ప్రవక్తయైన జెకర్యా మనతో ఇట్లనుచున్నాడు,

"....వారు పొడచిన నా మీద దృష్టియుంచి, యొకడు తన యేక కుమారుని విషయమై దుఃఖించునట్లు తన జ్యేష్ఠ పుత్రుని విషయమై యొకడు ప్రలాపించునట్లు అతని విషయమై దుఃఖించుచు ప్రలాపింతురు.'' (జెకర్యా 12:10)

వారి రాజైన యేసు క్రింద, యూదులు (ఇశ్రాయేలీయులు) ప్రపంచములో మహా ఉన్నత స్థానము కలిగిన దేశముగా నిలుచును, మరియు జెకర్యా 8:22-23 లో ప్రవచించిన ప్రవచనము నెరవేరును.

''అనేక జనములును బలముగల జనులును యెరూషలేములో సైన్యములకు అధిపతి యగు యెహోవాను వెదకుటకును, యెహోవాను శాంతి పరచుటకు వత్తురు. "సైన్యములకు అధిపతియగు యెహోవా సెలవిచ్చిన దేమనగా ఆ దినములలో ఆయా భాషలు మాటలాడు అన్య జనులలో పదేసి మంది యొక యూదుని చెంగు పట్టుకొని—దేవుడు మీకు తోడుగా ఉన్నాడను సంగతి మాకు వినబడినది గనుక మేము మీతో కూడ వత్తుమని చెప్పుదురు.''

## ఈ చిన్న పట్టిక మీకు సహాయ పడగలదు

| | | |
|---|---|---|
| 1. | 3,500 సం॥ల క్రితము | దేవుడు యూదులను ఐగుప్తునుండి వెలుపలికి తెచ్చెను. ఇశ్రాయేలు దేశమును వారి నివాస స్థలముగా నిచ్చి ఆయన మార్గములను వారికి నేర్పెను. |
| 2. | | యూదులు దేవుని మార్గముల నతిక్రమించిరి. వారి చుట్టు ప్రక్కలనున్న రాజ్యములకు, దేవుడు వారిని ఏ రీతిగా నుండగోరెనో చూపుటకు బదులుగా ఆ దేశముల నుండి దుష్టత్వమును నేర్చుకొనిరి. |
| 3. | 2,500 సం॥ల క్రితము | వారిని చెర పట్టబడునట్లు చేయుట ద్వార దేవుడు వారిని శిక్షించెను. 70 సం॥ల తరువాత యూదుల దక్షిణ రాజ్యము, ఇశ్రాయేలు దేశమునకు తిరిగి తీసుక రాబడెను, కాని వారు తిరిగి దేవునికి అవిధేయత చూప నారంభించిరి. |
| 4. | 2,000 సం॥ల క్రితము | యేసు సిలువ వేయబడిన తరువాత, యూదులు తమ స్వస్థలము నుండి వెళ్ళగొట్ట బడిరి. దాదాపు 2,000 సం॥లు వారు నివాస స్థలములేక హింసింపబడిరి. |
| 5. | ఈనాడు | మరల దేవుడు వారిని ఇశ్రాయేలు దేశమునకుతీసికొని వచ్చుచున్నాడు, మరియు త్వరలోనే వారిని "(అన్ని దేశములపై) తోకగా కాక శిరస్సుగా చేయును. ద్వితియోపదేశకాండము 28:13. |

# 8వ పాఠము

## జీవము తీసుకు రాలేని శాసనము

వార పఠనములు - ఆది 27–29 అధ్యాయం
1తిమోతి 1–3 అధ్యాయం

పాఠమునకు సంబంధించిన పఠనములు హెబ్రి 9–10 అధ్యాయం

## మనకు శాసనములు (ఆజ్ఞలు) తప్పక ఉండవలెను

విరామము లేని ఈ పట్టణములలో ప్రతియొక కారు నడుపువాడు, తన కిష్టమైనంత వేగముతో నడిపించిన యెడల, ఇతరులను గురించి ఆలోచించక దారిలో ఎట్లు పడితే అటు నడిపించిన యెడల ఏమగునో మీరెప్పుడైన తలంచి యున్నారా? త్వరలో తీవ్రమైన ఆకస్మిక అపాయములెన్నియో జరుగును. పట్టణములలోను, ఎక్కడైతే ఆడ మగవారు కలసి పల్లెలలో నివసించెదరో వారు తప్పక శాసనములు కలిగి యుండవలెను. వారికి మంచి శాసనము లుండవలెను. మరియు ఈ శాసనములను అనుచరణలో పెట్టుటకుగాను ఎవరైన నుండవలెను.

## మోషే యొక్క శాసనము (ఆజ్ఞ)

ఐగుప్తు నుండి యూదులను దేవుడు ఎట్లు తీసుకొని వచ్చెనో మరియు దేవుడు వారు నివసించుటకుగాను ఇశ్రాయేలు దేశము నెట్లు వారి కిచ్చెనో మీకు జ్ఞాపకముండ వచ్చును. 6వ పాఠములో, ఆయన ఎట్లు వారి రాజుగా నుండెనో, మరి ఎట్లు ఆయన వారికి ఆజ్ఞనల నిచ్చెనో కూడ మీకు జ్ఞాపక ముండవచ్చును.

సాధారణముగా మనము ఈ ఆజ్ఞలను ''మోషే ఆజ్ఞలని'' పలికెదము; ఎందుకనగా, దేవుడు మొదట ఈ ఆజ్ఞలను మోషేకు ఇచ్చెను, తరువాత మోషే ప్రజలకు అంద జేసెను. దాదాపు ప్రతియొక్కరు మోషే ఆజ్ఞలలోని ముఖ్య భాగమును అనగా ''పది ఆజ్ఞలను విని యుందురు. ఈ ఆజ్ఞలలోనిదే సబ్బాతు దినమును గూర్చిన ఆజ్ఞ.

## దేవుని వలన ఇవ్వబడిన ఆజ్ఞ

మోషే యొక్క ఆజ్ఞలు దేవునిచే ఇవ్వబడినవి కనుక, మనుష్యులు చేయు ఆజ్ఞలకును దేవుని ఆజ్ఞలకును చాల వ్యత్యాసమున్నది. ఈ రకరకాల ఆజ్ఞలను రెండు భాగములుగా మనము విభజింపవచ్చును.

మొదటి, అనుదిన జీవితమునకైన నియమములు. మనుష్యులు ఏమి తినవలెను; ఎటువంటి వస్త్రములు ధరించవలెను; ఒకరి యెడల ఒకరు ఎట్లు నడచుకొనవలెను అని చెప్పుటకు కొన్ని నియమములుండెను. అసలు అనుదిన జీవితములోని ప్రతి విషయములో త్రోవ చూపుటకై ఈ నియమములు.

ఇవిగాక వేరే ఆజ్ఞలు కూడ కలవు. మనుష్యులు దేవుని పట్ల ఎట్లు నడచుకొనవలెను, ఆయనను ఎట్లు ఆరాధించవలెనను విషయములపై చాల ఆజ్ఞలుండెను.

మనుష్యులు దేవుని వద్ద తమ పాపమును క్షమించమని అడుగుటకై వచ్చినపుడు, లేదా కృతజ్ఞతా వందనములు చెల్లించుటకై వచ్చినపుడు, వారు ఒక పశువును తీసుకురావలెను. సాధారణముగా గొఱ్ఱెపిల్ల లేదా శిశువును మరియు దానిని చంపవలెను.

పశువులను బలి యిచ్చుట అనునది యూదులకు వారు పాపులు కనుక మరణమునకు అర్హులు అని జ్ఞాపకము చేయుటకు చిహ్నముగా నుండెను. మరియు వారు, దేవుడు ఆజ్ఞాపించిన రీతిగా ఆయనను ఆరాధించవలెను కాని వారి ఇష్ట ప్రకారము వారి పద్ధతులలో ఆరాధించకుండునట్లు కూడ అవి వారికి జ్ఞాపకము చేయవలసినవై యున్నవి.

## ఆజ్ఞను పాటించుటకు బహు కష్టముగా నుండెను

మోషే శాసనము (ఆజ్ఞ) దేవుని వలన అనుగ్రహింపబడినదైనందున, బహు మంచి శాసనమై యుండెను పౌలు మనతో రోమీయులకు 7;12లో ఇట్లు చెప్పుచున్నాడు. "కాబట్టి ధర్మశాస్త్రము పరిశుద్ధమైనది. ఆజ్ఞ కూడ పరిశుద్ధమైనదియు నీతిగలదియు ఉత్తమమైనదియునై యున్నది.''

కాని మానవులు స్వాభావికముగా మంచి వారు కారు. చాల మంది యూదులు ఆజ్ఞలను పాటించుటకు ప్రయత్నించలేదు. మరియు ప్రయత్నించిన వారు కూడ ఓడిపోయిరి. ఆజ్ఞలను పాటించుటకు వారు ఎంతగా ప్రయత్నించిరో అంతగా వారు పాపులని గ్రహించసాగిరి.

మోషే యొక్క శాసనము రాజ్యమును పాలించుటకు అవసరమై యున్నదని మనము చూచియున్నాము. కాని అది దీనితో పాటు మరియొకటి చేసి యున్నది. అది మనుష్యులను వారు పాపులని మరియు దేవుని ఆజ్ఞలను పాటించుట లేదని గ్రహించునట్లుగా చేసియున్నది. వారు పాపులు కనుక మరణమునకు పాత్రులు.

పౌలు రోమీయులకు 3:19లో ఇట్లనుచున్నాడు. "రోమా 3:19'' ప్రతి నోరు మూయబడునట్లును సర్వలోకము దేవుని శిక్షకు పాత్రమగునట్లును ధర్మశాస్త్రము చెప్పుచున్నవాటి నన్నిటిని ధర్మశాస్త్రమునకు లోనైన వారితో చెప్పుచున్నదని యెరుగుదుము.'

## మేలైన మార్గము

మానవులకు శాసనము వారు పాపులని మరియు వారు మరణ పాత్రులని నేర్పి యున్నది. వారి పాపముల నుండి వారిని రక్షించుటకు వారికి ఒకరు కావలసి యుండిరి.

శాసనము కూడ వారిని రక్షింపలేక పోయినది. అది వారి పాపపు జీవితమును మాత్రమే చూపగలిగి యున్నది. కనుక దేవుడు వారి యెడల తన ప్రేమలో మేలైన దొకటి వారి కనుగ్రహించెను. దేవుడు తన ఏకైక కుమారుడగు యేసుక్రీస్తును పాపమునకు బలి యాగముగా నుండుటకు ఇచ్చెను మనము కీర్తనలు 40:6-8లో చదివెదము.

"బలులనైనను నైవేద్యములనైనను నీవు కోరుట లేదు. నీవు నాకు చెవులు నిర్మించి యున్నావు. దహన బలులనైనను పాప పరిహారార్థ బలులనైనను నీవు తెమ్మన లేదు అప్పుడు పుస్తకపు చుట్టలో నన్ను గూర్చి వ్రాయబడిన ప్రకారము నేను వచ్చి యున్నాను. నా దేవా నీ చిత్తము నెరవేర్చుట నాకు సంతోషము నీ ధర్మశాస్త్రము నా ఆంతర్యములో నున్నది.''

యేసు ఎల్లప్పుడు దేవుని కిష్టమైన పనులే చేసియున్నాడు. ఆయన మన కొరకు తన్నుతాను అర్పించుకొన్నటువంటి లోపము లేని బలి యాగము.

మనము దేవుని ఆరాధించుటకు వచ్చునప్పుడు ఇంకా బలి పశువును తేనవసరము లేదు. కాని మనము ఆయన వద్దకు యేసు చెప్పిన రీతిగా ఆయన ద్వార రావలసియున్నది. ''యోహాను 14:6''

"యేసు నేనే మార్గమును, సత్యమును, జీవమును, నా ద్వారనే తప్ప యెవడును తండ్రి యొద్దకు రాడు.''

## శాసనము (లేక ఆజ్ఞలు) నుండి మనకు పాఠములు

శాసనము నమ్మకస్తులైన యూదులు క్రీస్తు నొద్దకు వచ్చుటకు సహాయపడెను. ఏలయనగా అది వారు ఎంత అవిశ్వాసులుగా మరియు ఎంత అసహాయులుగా నుండిరో వారికి చూపించెను. స్త్రీ, పురుషులు నేర్చుకొనుటకు ఇది చాల కఠినమైన పాఠము కాని దేవుని వద్ద మనము సహాయము అడుగుటకు రాక ముందు మనము కూడ దానిని నేర్చుకొనవలసియున్నది.

దీనిలో మోషే యొక్క శాసనము మనకు సహాయ పడవచ్చును. మనము యూదులకన్న మంచి వారమేమి కాము. మనము కూడ వారివలె ఓడిపోయి వుందుము. శాసనము మనకు గొప్ప పాఠము నేర్పగలదు. ఏమనగా దేవుడు పరిశుద్ధుడని, మరియు మనము పాపులమని మరియు మనము ఆయన వద్దకు ఆయన ఏర్పరచిన మార్గము నందే రాగలము. ప్రభువైన యేసుక్రీస్తు ద్వార దేవుడు మనలను మోషే యొక్క శాసనముల వివరాలన్ని వుంచమని కోరుట లేదు. కాని ఆయన మన కొరకు వాటిని బైబిల్ గ్రంథము నందు భద్రపరచియున్నాడు.

మరియు దానిని చదువుట ద్వారా మరియు దానిని గూర్చి ధ్యానించుట ద్వారా బహుశా మనము ఆయన మార్గములను గూర్చి మరి ఎక్కువ నేర్చుకొందుమని ఆశించియున్నాడు.

## సారాంశము

1. మోషే యొక్క శాసనము యూదులకు దేవుని వలన ఇవ్వబడిన శాసనమైయున్నది.
2. (ఎ) అది వారి అనుదిన జీవితమును గూర్చిన శాసనములతో కూడినదైయున్నది.

   (బి) అది వారు దేవుని నెట్లు ఆరాధించవలెననునది కూడ నేర్పియున్నది.
3. శాసనము మంచిదై యుండెను. కాని మనుష్యులు దుష్టులగుటచే దానిని పాటించ లేక పోయిరి.
4. దేవుడు క్రీస్తునందు ఒక నూతన మార్గమును అనుగ్రహించెను.
5. మోషే యొక్క శాసనము బైబిల్ నందలి నిర్గమకాండము లేవీయకాండము సంఖ్యా కాండము మరియు ద్వితీయోపదేశకాండమును పుస్తకములలో కలదు. ఈ నాటికి కూడ దాని నుండి మనము చాల సంగతులు నేర్చుకొనవచ్చును,

Published by : The Christadelphians, G. P. O. Box 159, Hyderabad-1.

# 9వ పాఠము

## అబ్రహామునకు దేవుని యొక్క వాగ్దానములు (లేక ప్రమాణములు)

| | |
|---|---|
| వార పఠనములు | ఆది 27–29 అధ్యాయం |
| | 1తిమోతి 1–3 అధ్యాయం |
| పాఠమునకు సంబంధించిన పఠనములు | హెబ్రి 9–10 అధ్యాయం |

దాదాపు 2000 సం॥ల క్రితము యేసు జన్మించక ముందు బైబిల్ నందు చెప్ప బడిన దేవుని స్నేహితుడగు అబ్రహాము అను పేరు గల వ్యక్తి జీవించుచుండెను (యెషయా 41:8).

ఊరు అను దేశ ప్రజలకు నిజమైన దేవుని గూర్చి ఏమి తెలియదు. చాల కృత్రిమమైన దేవుళ్ళను వారు పూజించిరి. వాటిలో ముఖ్య మైనది చంద్రుడు. చంద్ర దేవునికి కట్టిన దేవాలయపు శిధిలములు అచ్చట కనబడినవి.

## దేవుని వద్దనుండి ఒక వర్తమానము

ఒకనాడు అబ్రహాము దేవుని వద్ద నుండి ఒక వర్తమానము నందుకొనెను. ఈ వర్తమానమును మనము ఆదికాండము 12:1లో చదువగలము.

"యెహోవా నీవు లేచి నీ దేశము నుండియు నీ బంధువుల యొద్ద నుండియు నీ తండ్రి యింటి నుండియు బయలుదేరి నేను నీకు చూపించు దేశమునకు వెళ్లుము.''

ఆయన తన స్వదేశమును, తన స్వంత ప్రజలను వదలి దేవుడు తనకు చూపు దేశమునకు ప్రయాణము చేయవలసిందిగా చెప్పబడెను. అటువంటి వర్తమానమును మనమందుకొన్న యెడల మనకు ఎట్లుండవచ్చును. (అదికాక ఆ దినములలో ప్రయాణ మనగా చాల కష్ట తరము మరియు భయంకరముగా నుండెను.

ఆయన అబ్రహామును ఇది చేయమన్నప్పుడు దేవుడు అతనితో ఇది కూడ చెప్పెను. ఆదికాండము 12:2-3

''నిన్ను గొప్ప జనముగా చేసి నిన్ను ఆశీర్వదించి నీ నామమును గొప్ప చేయుదును. నీవు ఆశీర్వాదముగా నుందువు, నిన్ను ఆశీర్వదించు వారిని ఆశీర్వదించెదను. నిన్ను దూషించు వాని శపించెదను. భూమియొక్క సమస్త వంశములు నీ యందు ఆశీర్వదించ బడునని అబ్రాహాముతో అనగా''

దేవుడు చేసిన వాగ్దానములను అబ్రహాము నమ్మెను. మరియు ఆయనకు విధేయుడై యుండెను. హెబ్రీయులకు వ్రాసిన రచయిత మనతో అబ్రహామును గూర్చి ఇట్లు చెప్పుచున్నాడు. ''హెబ్రీ 11:8'' మరియు ఎక్కడికి వెళ్లవలెనో అది ఎరుగక బయలు వెళ్లెను.''

కొంత కాలమునకు అబ్రహాము తన భార్య శారా. మరియు అతని సహోదరుని కుమారుడగు లోతుతో కూడ ఇశ్రాయేలు దేశమునకు చేరిరి. ఇప్పుడు ఆదికాండము 13వ అధ్యాయము మరల చదువుడి. లోతు ఎట్లు మంచి భూమిని కోరుకొనెనో మరియు అబ్రహాము తన పశువుల మంద మేయుటకు స్థలమును వెదుకు కొనుటకు దేశములోని ఫలింపని ప్రాంతములలో ఎట్లు వదిలి పెట్టబడెనో మీరు చూచెదరు. కాని దేవుడు అబ్రహాముతో నుండెను. ఆయన ఊరులో తనతో చేసిన వాగ్దానములను ఇంకా విస్తారము చేసెను. ఆదికాండము 13:15-16.''

"నీవు చూచుచున్న యీ దేశమంతటిని నీకును నీ సంతానమునకు సదాకాలము ఇచ్చెదను. మరియు నీ సంతానమును భూమి మీద నుండు రేణువులవలె విస్తరింప చేసెదను.''

## ఆచర్యకరమగు వాగ్దానము

ఈ సారి దేవుడు అబ్రహాముతో భూమి నిరంతరము తనదిగా నుండునని చేసిన వాగ్దనమును నీవు గమనించితివా? ఆ భూమిని నిరంతరము కలిగి యుండుటకు, అబ్రహాము నిరంతరము జీవించి యుండవలసి వచ్చును. కనుక దేవుడు అబ్రహామునకు నిజముగా నిత్య జీవమును గూర్చిన వాగ్దానమును చేసి యుండెను.

దీనితో పాటు, అబ్రహాము సంతానము లేక కుమారునికి దానిని వాగ్దానము చేసి యున్నాడు. ఆ సమయమున అబ్రహాము, శారాలకు సంతానము లేకుండెను. దేవుడు అబ్రహామునకు సంతానము లేక కుమారునికి వాగ్దానము చేసెను. ఆ సంతానమే ఆయనతో పాటు ఆ భూమిని పాలు పంచుకొనవలసి యుండెను. అబ్రహాము సంగతి గొప్ప దేశీయులుగా అవ్వవలసి యున్నదని కూడ ఆయన వాగ్దానము చేసి యున్నాడు.

## దేవుడు అబ్రహాముతో ఒప్పందము చేసెను

ఆదికాండము 15వ అధ్యాయములో చూచిన యెడల ఇచ్చట దేవుడు అబ్రహాముతో తన వాగ్దానములను హెచ్చించి తిరిగి చెప్పుట నీవు కనుగొందువు.

కాలము గతించి పోవుచుండెను మరియు అబ్రహాము వృద్ధుడగు చుండెను. వాగ్దానము చేయబడిన కుమారుడు అనుగ్రహింపబడలేదు. కాని మరియొక సారి అతనికి కలుగవలెనని మరియు అతని సంతతివారు ఆకాశమందలి నక్షత్రముల యొక్క సంఖ్యవలె అధికముగా నుందురని దేవుడు హామి ఇచ్చెను.

6వ వచనము నందు మనము చదివెదము. "ఆదికాండము 15:6'' "అతడు యెహోవాను నమ్మెను, ఆయన అది అతనికి నీతిగా ఎంచెను.''

అబ్రహాము మనవలెనో పాపము నుండి విడుదల చేయబడినవాడు కాడు. కాని ఆయన దేవుని యందు విశ్వాస ముంచెను. అందువలననే దేవుడు ఆయన యందు ఆనందించెను. ఈ సారి దేవుడు అబ్రహాముతో ఒక ఒప్పందము చేసినట్లుగా మనతో చెప్పబడియున్నది. అది ఎన్నటికిని మార్పులేనటువంటి ఒక పవిత్రమైన ఒప్పందము (ప్రామిస్). ఈ ఒప్పందము ఎట్లు చేయబడినదో మీరు ఆదికాండము 15:8-18 నందు చదివెదరు. అబ్రహాము కాలమునందు పశువును వధించుట ద్వార ఒక ఒప్పందము చేయబడెను. ఆ వధింపబడిన పశువు రెండు భాగములుగా విభజింపబడిన పిమ్మట, ఎవరైతే ఒప్పందము చేయుచున్నారో ఆ ఇద్దరు వ్యక్తులు విభజింపబడిన ఆ ముక్కల మధ్యన నడుతురు. ఈ విషయములో దేవుడు ఆ ముక్కల మధ్య నడువలేదు. కాని వారి మధ్య ఒక మండుచున్న దీపము వెళ్ళుట అబ్రహాము చూచెను. ఒప్పందము స్థిరపరచబడెను.

## వాగ్దాన శిశువు

అబ్రహామునకు 100 సం॥లు తన భార్యకు 90 సం॥ల వయస్సున్నప్పుడు, దేవుడు తన వాగ్దానమును నెరవేర్చి వారికి ఒక కుమారుని అనుగ్రహించెను. వారు ఆ బాలుని ఇస్సాకు అని పిలిచిరి.

ఆదికాండము 22వ అధ్యాయములో దేవుని యందు అబ్రహామునకు గల విశ్వాసమును గూర్చి ఒక గొప్ప ఉదాహరణమును నీవు కనుగొందువు. మొదటి 14 వచనములు చదువుము. దేవుడు అబ్రహాముతో తన ఏకైక కుమారుడగు ఇస్సాకును బలిగా ఇవ్వమని కోరెను. మరి ఇస్సాకు ద్వారనే అబ్రహాము సంతతి గొప్ప రాజ్య మగునని దేవుడు వాగ్దానము చేసెను.

అబ్రహాము ఏమి చేసెను? దేవుడు తన వాగ్దానములను నెరవేర్చునని తనకు తెలుసు కనుక పౌలు మనతో హెబ్రీ 11:17-19 లో ఇట్లు చెప్పుచున్నాడు.

"అబ్రహాము శోధింపబడి విశ్వాసమును బట్టి ఇస్సాకును బలిగా అర్పించెను. ఎవడు ఆ వాగ్దానములు సంతోషముతో అంగీకరించెనో—ఇస్సాకు వలననైనది నీ సంతాన మనబడును అని యెవనితో చెప్పబడెనో, ఆ అబ్రహాము మృతులను సహితము లేపుటకు దేవుడు శక్తిమంతుడని యెంచినవాడై తన యేక కుమారుని అర్పించి, ఉపమాన రూపముగా అతనిని మృతులలో నుండి మరల పొందెను.''

దేవుడు తన కుమారుని తిరిగి జీవింపజేయునని యెరిగి, అబ్రహాము తన ప్రియ కుమారుని అర్పించుటకు కూడ సిద్ధపడెను. ఆయన విశ్వాసమును బట్టి మరియు విధేయతను బట్టి దేవుడు సంతోషించెననుటలో ఆశ్చర్యము లేదు. దేవుడు మరల ఆయనతో చేసిన వాగ్దానములను గూర్చి ఆదికాండము 22:15-18 లో చదువుడి.

## ఇస్సాకు కన్నా గొప్ప విత్తనము

ఈ విషయములు దాదాపు 4000 సం॥ల క్రితము జరిగిన మొట్ట మొదటి ఈ విషయములు మనకు అంత ముఖ్యమైనవిగా కనిపించవు.

కాని అబ్రహామునకు ఇస్సాకు కన్నా గొప్ప వాడగు మరియొక కుమారుడుండెను. నూతన నిబంధనలోని మొదటి వాక్యము (మత్తయి 1:1) ఇట్లనుచున్నది. ''అబ్రాహాము కుమారుడగు దావీదు కుమారుడైన యేసుక్రీస్తు.''

యేసు కూడ అబ్రహామునకు వాగ్దాన కుమారుడే. దీనిని గూర్చి పౌలు గలతీ 3:16 లో మనతో చెప్పుచున్నాడు.

''అబ్రహామునకును అతని సంతానమునకును వాగ్దానములు చేయబడెను. ఆయన అనేకులను గూర్చి అన్నట్టు సంతానములకును అని చెప్పక ఒకని గూర్చి అన్నట్టే నీ సంతానమునకును అనెను. ఆ సంతానమే క్రీస్తు.'

కనుక అబ్రహాముతో చేయబడిన వాగ్దానములు నిరంతరము ఇశ్రాయేలు భూమిపై జీవించుచు అన్ని రాజ్యములకు ఆశీర్వాదకరముగా నుండవలెను. ఈ వాగ్దానములు ప్రభువైన యేసుక్రీస్తు విషయములో కూడ చేయబడినవి.

యెరూషలేము నుండి రాజ్య పరిపాలన చేయుటకు ఆయన తిరిగి వచ్చినప్పుడు ఈ వాగ్దానములు నెరవేర్చబడుట మనము చూచెదము.

## మనము కూడ ఈ వాగ్దానములలో పాల్పొందవచ్చు

ఒకవేళ మనము యేసునందు విశ్వాసముంచి, ఆయన మనలను చేయమన్నవి చేసినట్లయిన మనము కూడ ఈ వాగ్దానములలో పాల్పొంద వచ్చును.

ఒకవేళ మనము క్రీస్తు వారమైన యెడల మనము కూడ అబ్రహాము విత్తనములమే (సంతతి వారము) గలతీ 3 లో చివరి వచనములో మనము చదివెదము.

''మీరు క్రీస్తు సంబంధులైతే ఆ పక్షమందు అబ్రహాము యొక్క సంతానమై యుండి వాగ్దాన ప్రకారము వారసులైయున్నారు.''

అప్పుడు మనము కూడ, వాగ్దానములలో పాల్పొందెదము. మనము నిత్య జీవము కలిగి ఈ లోకమునకు గొప్ప ఆనందము తెచ్చుటకై యేసుక్రీస్తు చేయు పనిలో మనము ఆయనకు సహాయపడెదము.

కనుక నీవు జ్ఞాపకమునకు తెచ్చుకొనుము వాగ్దానములలో ఒక వాగ్దానమేనగా "ఆదికాండము 22:18'' భూలోకములోని జనములన్నియు నీ సంతానము వలన ఆశీర్వదించబడును.''

దేవుని రాజ్యము స్థాపించుటకు యేసు తిరిగి వచ్చినప్పుడు ఈ వాగ్దానము నెరవేర్చబడును.

కాని నీవు తలచుచుండ వచ్చును. అబ్రహాము సంగతేంటి? ఆయన అసలు వాగ్దానములను పొందలేదు కాని ఆయన మరణించి యున్నాడు.

ఇది నిజమే కాని దేవుని వాగ్దానములు అబద్ధము కానేరవు. యేసు తిరిగి వచ్చినప్పుడు ఆయన అబ్రహాము మరియు ఇస్సాకులను మృతి నుండి లేపనెత్తును. వారితో పాటు ఇంకా చాల మంది దేవుడు ఎప్పుడో చేసిన వాగ్దానములగు ఆ ఆశీర్వాదములను అనుభవించుచు వారు ఈ భూమిపై నిత్యము నివసింతురు.

## సారాంశము

1. ఊరు అను ప్రదేశమును వదిలి తెలియని ఒక దేశమునకు వెళ్ళుటకై అబ్రహాము దేవుని చేత పిలుపబడెను.

2. ఈ దేశము ఇశ్రాయేలు యొక్క భూమిపై యుండెను. మరియు అబ్రహాము దీనిని నిరంతరము పొంది యుండవలెనని దేవుడు వాగ్దానము చేసెను.

3. ఆయన అబ్రహామునకు ఒక కుమారుడు కలుగునని కూడ వాగ్దానము చేసెను. ఆయన సంతతి గొప్ప రాజ్యముగా అవ్వవలెనని, మరియు ఆయన కుమారుడు రాజ్యములన్నిటికిని ఆశీర్వాదకరముగా నుండును.

4. అబ్రహామునకు ఇస్సాకు అను కుమారుడుండెను. అతడు తన తల్లి తండ్రులు వృద్ధాప్యములో నుండగా అద్భుత రీతిగా జన్మించెను. యేసుక్రీస్తు కూడ అబ్రిహాము కుమారుదే లేక వారసుడు (మరి ఆయన కూడ ఒక కన్య గర్భమున అద్భుత రీతిగా జన్మించెను).

5. ఒకవేళ మనము క్రీస్తు వారమైన యెడల మనము అబ్రిహాము సంతతిగా లెక్కించబడెదము మరియు ఆయనకు చేసిన వాగ్దానములలో మనము కూడ పాల్పొందవచ్చు.

6. ఈ వాగ్దానములు యేసు దేవుని రాజ్యమును స్థాపించుటకు తిరిగి వచ్చినప్పుడు నెరవేర్చబడును.

## ఒక సలహా

ఈ అబ్రిహాము యొక్క విత్తనమును గూర్చి మొదటి సారి అర్థము చేసికొనుటకు కొంచెం కష్టంగా వుంటుంది. కాని ఇది బహు ముఖ్యమైనది. ఈ పాఠమును మరియొక సారి చదువకూడదా—ఇప్పుడే!

Published by: Tee Christadelphians, G. P. O. Box 159, Hyderabad-1.

# 3వ ప్రశ్నల పత్రము

## 7 — 9వ. పాఠము వరకు

************
********
******
**

### 7వ పాఠమును గూర్చిన ప్రశ్నలు

1. బాప్తిస్మమిచ్చు యోహాను యొక్క పని ఏమి?

2. యేసుక్రీస్తును నిరాకరించినందున యూదులకు ఏమాయెను?

3. రానున్న కాలములో ప్రపంచమునకు ముఖ్య పట్టణము యెరూషలేము అను చెప్పు ఒక వాక్యమును బైబిల్ నుండి నీవు వ్రాయగలవా?

### 8వ పాఠమును గూర్చిన ప్రశ్నలు

1. మోషే యొక్క శాసనములలో కొన్ని యూదులకు అనుదిన జీవితములో మార్గము చూపునవైయున్నవి. మరి మిగిలిన వారికి దేనిని గూర్చి నేర్పవలసియున్నవి?

2. ఆ శాసనము ఎందుచేత మానవులను రక్షించలేక పోయినది?

3. మరి దేవుడు రక్షణకై ఎటువంటి మేలైన మార్గమును అనుగ్రహించెను.

### 9వ పాఠమును గూర్చిన ప్రశ్నలు

1. దేవునిచేత అబ్రహామునకు చేయబడిన మూడు వాగ్దానములను వ్రాయుము?

2. ఎందుచేత దేవుడు అబ్రహాము నందు ఆనందించెను?

3. అబ్రహామునకు చేయబడిన వాగ్దానములలో మనమెట్లు పాల్పొందగలము?

# 10 వ పాఠము

## దావీదునకు దేవుని యొక్క వాగ్దానములు

వార పఠనములు - ఆది 33–35 అధ్యాయం
యాకోబు 1–3 అధ్యాయం

పాఠమునకు సంబంధించిన పఠనములు 11 సమూయేలు 7వ అధ్యాయం

దావీదు రాజు, యూదుల నేలిన రాజులలో రెండవ రాజు. చాల ప్రయత్నములు మరియు సాహస కార్యముల తరువాత యెరూషలేము నందు దావీదు ఒక రాజ భవనమును కట్టించి అచ్చట నివసించుచు రాజ పరిపాలన చేసెను.

దేవుడు తనను ఆశీర్వదించిన విధానమును దావీదు తలంచుచు మరియు ఇంకను గుడారములో పెట్టబడిన మందసపు పెట్టెను గూర్చి తలంచుచు, యెరూషలేము నందు ఒక దేవాలయమును కట్టి దానిలో మందసపు పెట్టెను నుంచగోరెను.

(మందసము ఒక విశేషమైన పెట్టె. దాని యందు పది ఆజ్ఞలు, మరియు కరుణా పీఠమనబడెడు పైకప్పు దానిపై దేవుని మహిమ చూపబడెను).

తను ఏమి చేయదలచెనో దావీదు దేవుని ప్రవక్తయగు నాతానుతో చెప్పెను. నాతాను చేయదలంచిన పని ప్రారంభించుటకు సమ్మతించెను. కాని దేవుడు ఆ రాత్రి నాతానుతో మాట్లాడి దావీదు కొరకు ఒక విశేష సందేశమును ఇచ్చెను.

## దావీదునకు దేవుని యొక్క సందేశము

మరల 2వ సమూయేలు 7వ అధ్యాయము చూడుడి. దావీదునకు దేవుని యొక్క సందేశములోని ముఖ్య భాగము 12-16 వచనములలో కలదు.

ఇచట మరల దేవుడు దావీదునకు ఒక కుమారుని వాగ్దానము చేయుచున్నాడు. మరల మనకు ఆ యూదుల మాట ''విత్తనము'' వచ్చుచున్నది. దాని అర్థము కుమారుడు లేక వారసుడు.

ఆ వాగ్దాన పుత్రుని గూర్చి ఆయన ఇలా చెప్పుచున్నాడు. "13వ వచనము" "అతడు నా నామ ఘనత కొరకు ఒక మందిరమును కట్టించును. అతని రాజ్య సింహాసనమును నేను నిత్యముగా స్థిర పరచెదను.

ఇది దావీదు మరణాంతరము జరుగవలసినది ఎందుకనగా 12వ వచనములో "నీ దినములు సంపూర్ణములగునప్పుడు నీవు నీ పితరులతో కూడ నిద్రించెదవు"

## దావీదు కుమారుని గూర్చి మరి ఎక్కువ వివరము

ఇప్పుడు దావీదునకు సొలొమోను అను పేరుగల ఒక కుమారుడుండెను. అతడు దావీదు మరణానంతరము యెరూషలేమును పరిపాలించెను. కాని అతడు దావీదు జీవించి యుండగనే రాజుగా చేయబడెను. కాని ఆయన నిరంతరము రాజ్య పరిపాలన చేయలేదు.

ఈ వాగ్దాన పుత్రుడు బహు విశేషమైన వ్యక్తిగా నుండవలసి యున్నది. ఆయనను గూర్చి దేవుడు ఈలాగు చెప్పుచున్నాడు. 2వ సమూయేలు 7:14 "నే నతనికి తండ్రినై యుందును. అతడు నాకు కుమారుడై యుండును."

లూక మొదటి అధ్యాయమును తీయుడి ఇచ్చట ఒక యవ్వన స్త్రీ వద్దకు ఒక దూత వచ్చుటను గూర్చి మనము చదువు చున్నాము. దావీదు రాజు వంశస్తులలో ఒకరు మరియు ఆమెతో నీవు కుమారుని కందువని చెప్పుట చూతుము.

అందరి పిల్లలు పుట్టినట్లు ఈ శిశువు భూలోక సంబంధమైన తండ్రి ద్వార కాక దేవుని శక్తి వలన పుట్టవలసి యుండెను. అని కన్య యగు మరియతో చెప్పబడెను. "లూకా 1:35" పరిశుద్ధాత్మ నీ మీదికి వచ్చును. సర్వోన్నతుని శక్తి నిన్ను కమ్ముకొనును గనుక పుట్టబోవు శిశువు పరిశుద్ధుడై దేవుని కుమారుడనబడును"

దూత మరియతో ఇది కూడ చెప్పెను. "లూకా 1:32-33" ఆయన గొప్పవాడై సర్వోన్నతుని కుమారుడనబడును, ప్రభువైన దేవుడు ఆయన తండ్రియైన దావీదు సింహాసనమును ఆయన కిచ్చును. ఆయన యాకోబు వంశస్థులను యుగయుగములు ఏలును; ఆయన రాజ్యము అంతములేనిదై యుండునని ఆమెతో చెప్పెను.

ఇప్పుడు మనము దేవుడు దావీదుతో చేసిన వాగ్దానములు యేసు జన్మించినప్పుడు ఎట్లు నెరవేరినవో చూడగలము.

1. దేవుడు తన తండ్రిగా నుండెను.
2. నిరంతరము ఆయన రాజ్య మేలవలసి యుండెను.

## యూదుల రాజు

రాజుగా నుండుటకు యేసు జన్మించెను. జ్ఞానులు ఆయనను ఆరాధించుట వచ్చినప్పుడు ఇట్లు అడిగిరి. "యూదుల రాజుగా పుట్టిన వాడెక్కడున్నాడు"?

యేసు బంధింపబడి తీర్పు తీర్చబడుటకై పిలాతు నొద్దకు కొని పోబడినప్పుడు పిలాతు ఆయనతో ఇట్లనెను. "నీవు యూదుల రాజువా"? అందుకు యేసు ఇట్లు సమాధాన మిచ్చెను "నీవన్నట్టే" (మార్కు 15:2) అది యూదులు చెప్పు విధానము" అవును నిశ్చయముగా నేనే.

మనము ఇది వరకు చూచినట్లు యేసు యూదులకు రాజుగా నుండుటకు ఈ భూలోకమునకు తిరిగి వచ్చి దావీదు సింహాసనముపై కుర్చుండి రాజ్య పరిపాలన చేయును.

## ప్రపంచ మంతయు ఒకే రాజ్యము

యేసు తిరిగి వచ్చినప్పుడు యూదులకు రాజుగా నుండుటకు మాత్రమేకాదు. ఆయన భూమి యంతటిపై రాజ్యపాలన చేయవలసి యున్నది. ఆయనను గూర్చి దేవుడు ఇట్లనుచున్నాడు "యెషయా 49:6"

నీవు యాకోబు గోత్రపు వారిని ఉద్ధరించునట్లును ఇశ్రాయేలులో తప్పింపబడిన వారిని రప్పించునట్లును నా సేవకుడవై యుండుట ఎంతో స్వల్ప విషయము. భూది గంతముల వరకు నీవు నేను కలుగజేయు రక్షణకు సాధనమగుటకై అన్య జనులకు వెలుగై యుండునట్లు నిన్ను నియమించి యున్నాను.

## దావీదు సంగతేంటి ?

దావీదునకు చేయబడిన వాగ్దానము చాల కాలము వరకు నెరవేర్చబడదు అని ఆయనకు తెలిసినప్పటికిని, ఆయన దేవునికి బహు కృతజ్ఞత కలిగి యుండెను. మరియు మనము ఆయన చేసిన కృతజ్ఞత ప్రార్థన "2వ సమూయేలు 7:18-29 నందు చదువగలము."

దేవుడు ఇట్లనెను "2వ సమూయేలు 7:16" "నీ రాజ్యమును నిత్యము స్థిర మగును. నీ సింహాసనము నిత్యము స్థిర పరచబడును. కనుక తన ఘనుడగు కుమారుడు ప్రభువైన యేసు యెరూషలేములో రాజ్య పరిపాలన చేసినపుడు తను కూడ మృతులలో నుండి లేపబడి, ఆ రాజ్య పాలనలోని సంతోషములో పాలు పొందుటకు తరుణము కలదని దావీదునకు తెలుసు.

దేవుడు తనతో చేసిన ఈ పవిత్రమైన వాగ్దానము లేక ఒప్పందమును గూర్చి దావీదు తరచుగా ఆలోచించెను మరియు దానిని గూర్చి ఆయన కీర్తనలలో చెప్పు చున్నాడు ఉదాహరణకు "కీర్తనలు 89:2-4" లో మనము చదివెదము.

"కృప నిత్యము స్థాపింపబడుననియు ఆకాశమందే నీ విశ్వాస్యతను సిద్ధ పరచు కొందువనియు నేననుకొనుచున్నాను. నేను ఏర్పరచుకొనిన వానితో నిబంధన చేసి యున్నాను. నిత్యము నీ సంతానమును స్థిర పరచెదను. తరతరములకు నీ సింహాసనమును స్థాపించెదనని చెప్పి నా సేవకుడైన దావీదుతో ప్రమాణము చేసి యున్నాను."

దావీదు ఈ సంగతులను గూర్చి కీర్తన 16లో కూడ మాట్లాడుచున్నాడు. ఆయన ఇట్లనుచున్నాడు "కీర్తనలు 16:10"

"ఎందుకనగా నీవు నా ఆత్మను పాతాళములో విడిచి పెట్టవు నీ పరిశుద్ధుని కుళ్లు పట్ట నియ్యవు.

యేసు దేవుని యొక్క పరిశుద్ధుడై యుండెను మరియు ఆయన ఎన్నడు "చెడును చూడలేదు" ఆయన శరీరము నశించలేదు. ఎందుచేతననగా దేవుడు ఆయనను మూడు దినముల తరువాత మృతులలో నుండి లేపెను.

## ఎదురు చూచుటకు ఏదైన ఒకటి

పౌలు హెబ్రీయులకు 11:39-40 లో మనకు ఇట్లు చెప్పుచున్నాడు.

"వీరందరు తమ విశ్వాసము ద్వారా సాక్ష్యము పొందిన వారైనను మనము సంపూర్ణులు కాకుండు నిమిత్తము, దేవుడు మన కొరకు మరి శ్రేష్ఠమైన దానిని ముందుగా సిద్ధపరచెను గనుక వీరు వాగ్దాన ఫలము అనుభవింపలేదు."

ఇప్పుడు అబ్రహాము, దావీదు మరి కొందరు విశ్వాసులు యేసుక్రీస్తు తిరిగి వచ్చు దినమందు వారు మృతులలో నుండి లేపబడి సంపూర్ణులుగా చేయబడుదురని మరియు క్రీస్తునకు చెందిన వారితో పాటు వారికి కూడ నిత్య జీవము అనుగ్రహించబడునని తెలిసే వారు మరణించిరి.

## ఒక మూల వాక్యము

యేసు క్రీస్తు, అబ్రహాము మరియు దావీదుల ఇరువురికిని విత్తనమై యున్నట్లు మనము చూచి యున్నాము.

క్రొత్త నిబంధనలోని మొట్ట మొదటి వచనము ఈలాగు ప్రారంభమగుచున్నది. "మత్తయి 1:1 "అబ్రహాము కుమారుడగు దావీదు కుమారుడైన యేసుక్రీస్తు వంశావళి." కనుక మనము పాత నిబంధన చదివి అర్థము చేసుకొన్నప్పుడే, క్రొత్త నిబంధనను అర్థము చేసికొనగలము.

## సారాంశము

1. దావీదునకు ఒక కుమారుని నిత్తునని దేవుడు వాగ్దానము చేసెను.
2. ఈ కుమారుడు దేవుని కుమారుడై యుండవలసి యుండెను.
3. ఆయన దావీదు సింహాసనముపై కూర్చుండి నిరంతరము రాజ్య పాలన చేయవలసి యుండెను.
4. యేసే ఈ కుమారుడై యుండెను.
5. ఆయన రాజ్యము నేలుటకు వచ్చినప్పుడు విశ్వాసులైన దేవుని సేవకులకు నిత్య జీవము అనుగ్రహింపబడును మరియు భూమిపై నుండు ఆయన రాజ్యములో పాల్గొందురు.

Published by: The Christadelphians, G. P. O. Box 159, Hyderabad-1.

# 11వ పాఠము

## జీవ మరణములను గూర్చి బైబిల్ బోధించుట

వార పఠనములు - ఆది 36–38 అధ్యాయం
యాకోబు 4–5 అధ్యాయం

పాఠమునకు సంబంధించిన పఠనములు కీర్తనలు 49వ అధ్యాయం
అది 2వ అధ్యాయం

"నేను చిన్నగా వున్నప్పుడు చేసినన్ని పనులు ఇప్పుడు చేయలేకున్నాను'' – ఎంత తరచుగా మన మీ మాటలను వినుచున్నాము మరి అవి ఎంత నిజమైనవి! మన శక్తిని కోల్పోవుచున్నట్లు తెలిసి కొనుటకు మనము 70 సం॥ల వయసు వచ్చునంత వరకు అవసరము లేదు.

నడి వయస్సులో కూడ మనము యౌవన దశలో కదలినంత తొందరగాను మరియు త్వరగా ఆలోచించినట్లుగా ఆలోచించలేము.

మన జీవిత కాలము వృద్ధులమగుచూ గడిపెదము. మరియు మనకు ఖచ్చితముగా తెలుసు దానిని గూర్చి ఆలోచించుట మానినప్పటికిని, ఒకనాడు మనము మరణించవలసిన వారమే. కీర్తనలు రచించిన రచయిత మాటలు నిజమే. ఆయన ఇట్లనినప్పుడు "కీర్తనలు 90:10.'' ''మా ఆయుష్కాలము డెబ్బది సంవత్సరములు అధిక బలమున్న యెడల ఎనుబది సంవత్సరములగును. అయినను వాటి వైభవము ఆయాసమే దుఃఖమే. అది త్వరగా గతించును మేము ఎగిరి పోవుదము.''

మనుష్యులందరు మరణింతురు జీవించుటను గూర్చి నిశ్చయముగా చెప్పబడిన దేమనగా ఒకనాడు మనము మరణించవలసినదే అని నిజముగా చెప్పబడినది.

## భూమిపై మొదటి మానవుడు

మనమందరము ఎందుకు వృద్ధులమై మరణింతుము? దీనికి జవాబు కావలెనన్న బైబిల్ నందలి మొదటి పుస్తకము తీసి మొదటి స్త్రీ పురుషులను గూర్చి చదువుడి.

స్త్రీ పురుషులు నివసించుటకుగాను దేవుడు భూమి నంతటిని ఒక చక్కని స్థలముగా చేసెను. మొదట చెట్లను మరియు పశువులను సృష్టించెను. ఆ తరువాత అన్ని సిద్ధముగా నున్నప్పుడు ఆయన నరుని సృష్టించెను.

"ఆదికాండము 2:7'' లో మనకు అది చెప్పుచున్నది. "దేవుడైన యెహోవా నేల మంటితో నరుని నిర్మించెను.'' గొప్ప నైపుణ్యతతో ఒక మానవ శరీరము తయారు చేయబడెను.

జీవము లేకుండ పడియున్న ఆ శరీరమును మనమూహించవచ్చును. తరువాత ఏమయ్యెను దేవుడు "ఆదికాండము 2:7'' వాని నాసికారంధ్రములలో జీవాయువును ఊదగా నరుడు జీవాత్మ ఆయెను.''

మానవుడు శ్వాసించుటకు ప్రారంభించెను. ఆయన జీవించి యుండెను. ఆయన చూడగలిగి యుండెను, వినగలిగి యుండెను, ఆలోచించగలిగి యుండెను, మరియు స్పర్శ జ్ఞానము కలిగి యుండెను. నిశ్చయముగా ఆయన దేవుడు చేసిన వాటన్నిటిలో కెల్ల చాల ఆశ్చర్యకరమైనటువంటి వాడు.

## ఆదాము ఒంటరిగా నుండెను

"ఆదికాండము 2:8'' దేవుడైన యెహోవా తూర్పున ఏదేనులో ఒక తోట వేసి తాను నిర్మించిన నరుని దానిలో ఉంచెను.'' ఆదాము—అది దేవుడు ఈ మనిషికి పెట్టిన పేరు. తోటను చూచుకొనువాడు తోటలో తనకు ఇష్టము వచ్చిన ఏ ఫలమునైన తిన వచ్చునని ఆయనకు దేవుడు చెప్పెను.'' "మంచి చెడ్డల తెలివినిచ్చు వృక్ష ఫలము''లను మాత్రము తినకూడదు అని దేవుడు అతనిని హెచ్చరించెను.'' ''ఆదికాండము 2:17'' ''నీవు వాటిని తిను దినమున నిశ్చయముగా చచ్చెదవు.''

ఆదామునకు తోడుగా పశు పక్షిదులు మాత్రమే యుండెను. అవి అతను ఆలోచించిన రీతిగా ఆలోచించలేవు. ఆయన ఒంటరి వాడాయెను కనుక దేవుడిట్లనెను "ఆదికాండము 2:18'' నరుడు ఒంటరిగా నుండుట మంచిదికాదు. వానికి సాటియైన సహాయమును వాని కొరకు చేయుదుననుకొనెను.'' దేవుడు ఆదామునకు ఎట్లు నిద్ర కలుగ జేసెను, ఎట్లు అతని ప్రక్కటెముకలలో నుండి ఒక ఎముకను తీసి ఒక స్త్రీ ఆకారముగా చేసెను. ఆదామునకు తోడుగా నుండి తన జీవితములో పాలు పంచు కొనుటకై ఒకరు. మీరు 21-23 వచనములలో చదువగలరు.

## ఆదాము హవ్వలు దేవుని ఆజ్ఞను అతిక్రమించుట

ఇప్పుడు మీరు ''ఆదికాండము 3:1-13'' వరకు చదివినయిట్లన మొదటి స్త్రీయగు హవ్వ సర్పము యొక్క మాటలు వినుట వలన ఎట్లు దేవుని ఆజ్ఞను అతిక్రమించినదో మరియు ఆదాము ఎట్లు దేవునికి అవిధేయుడై యుండెనో నీవు చూచెదవు.

దేవుని ఆజ్ఞను అతిక్రమించుట వలన వారు పాపము చేసిరి. మరి మనము ఇది వరకే చూచి యున్నాము. పాపము వలన వచ్చు జీతము మరణము. ఆదాము హవ్వలు కూడ దానిని ఎరిగి యుండిరి ఎట్లనగా దేవుడు వారితో ఇట్లనెను. "ఆదికాండము 2:17" నీవు వాటిని తిను దినమున నిశ్చయముగా చచ్చెదవు.''

## —( శిక్ష )—

ఈ కొందర ప్రారంభించినందులకు సర్పము కూడ శిక్షింపబడెను. ఆదాము హవ్వలకు మరణ దండన విధింపబడి ఆ తోట నుండి వెళ్ళగొట్టబడిరి.

దీని తరువాత వారు చాల కాలము జీవించి నప్పటికిని ఆదాము మరియు తన భార్య మరణించు వాటివలెనై రి—మరియు మనవలె వారు అలసిపోయి అనారోగ్యులై మరి చివరకు వృద్ధులై మరణింతురు. దేవుని మాటలు నిశ్చయమైనవి. ''ఆదికాండము 3:19'' "ఏలయనగా నేల నుండి నీవు తీయబడితివి, నీవు మన్నే గనుక తిరిగి మన్నై పోదువని చెప్పెను.''

దేవుడు ఆదామును చేసినపుడు నీకు జ్ఞాపక ముండవచ్చును. ఎట్లు ఆయన "ఆదికాండము 2:7'' వాని నాసికారంధ్రములో జీవాయువును ఊదగా నరుడు జీవాత్మ ఆయెను. మానవులందరు "జీవించు ఆత్మలు'' కాని వారు శ్వాసించుట మానినప్పుడు వారు జీవము లేక ఆత్మ వారి నుండి వెళ్ళి పోవును వారు ''జీవము లేని లేక చచ్చిన ఆత్మ''లుగా నగుదురు.

ప్రసంగి గ్రంథమును రచించిన రచయిత ఇట్లనుచున్నాడు ప్రసంగి 9:5—6.

"బ్రతికి యుండువారు తాము చత్తురని ఎరుగుదురు, అయితే చచ్చినవారు ఏమియు ఎరుగరు వారి పేరు మరువబడియున్నది. వారికిక ఏ లాభమును కలుగదు వారిక ప్రేమింపరు, పగపెట్టుకొనరు, అసూయ పడరు, సూర్యుని క్రింద జరుగు వాటిలో దేనియందును వారికిక నెప్పటికిని వంతు లేదు'' లేక మనము ''కీర్తనలు 146:3-4''లో చదివినట్లుగా

''రాజుల చేతనైనను నరుల చేతనైనను రక్షణ కలుగదు వారిని నమ్ముకొనకుడి. వారి ప్రాణము వెడలిపోవును వారు మంటి పాలగుదురు. వారి సంకల్పములు నాడే నశించును.''

### ప్రపంచమునందు పాపము మరియు మరణము

ఇది మనలో ఎట్లు మార్పు కలిగించునో గ్రహించుటకు పరిశుద్ధుడైన పౌలు మనకు సహాయము చేయుచున్నాడు. ''రోమీయులకు 5:12లో ఆయన ఇట్లనుచున్నాడు.

"ఒక మనుష్యుని ద్వారా పాపమును, పాపము ద్వారా మరణమును లోకములో ఏలాగు ప్రవేశించెనో, ఆలాగుననే మనుష్యులందరు పాపము చేసినందున మరణము అందరికి సంప్రాప్తమాయెను."

ఆదాము హవ్వలు పాపులైరి. మనము వారి పిల్లలము కనుక మరి మనము కూడ పాపులమే.

మన స్వభావమే పాపపు స్వభావము లేక పౌలు చెప్పినట్లు మనము స్వాభావికముగా "అవిధేయతకు సంతానము" మన తండ్రియైన ఆదామువలె, మనము పాపము చేతుము. మరియు తనలాగే మనము మరణింతుము.

పాపపు స్వభావము మనకున్నందున అది మన తప్పుకాదు. మరియు నిశ్చయముగా అది దేవుని తప్పు కూడ కాదు. అది ఆదాము యొక్క తప్పు మన దురదృష్టము.

మనము దేవుని నిందించినట్లయిన మనము బుద్ధిహీనులమే. దానికి బదులు ఆయనకు మనము వందనము చెల్లించవలెను. మనము వందనములు చెల్లించవలెను ఎందుకనగా నిజంగా మనకు జీవించుటకు అర్హత లేకున్నప్పటికిని జీవించుటకు ఆయన తరుణము ననుగ్రహించెను. మరి ముఖ్యముగా మన నిస్సాహాయ దురవస్థ నుండి తప్పించుకొనుటకు ఒక మార్గమును చూపినందుకు ఆయనకు వందనములు చెల్లించవలెను. పాపపు స్వభావము కలిగి జన్మించినందుకు 'మనము నిందింపబడుటలేదు. కాని దానిని తప్పించుకొనుటకు దేవుడు చూపిన మార్గమును అలక్ష్యము చేసిన యెడల మనము గొప్ప నిందకు అర్హులము.

సారాంశము

1. దేవుడు ఆదామును భూమిలోని మట్టి నుండి చేసెను.
2. ఆయన అతని నాసికారంధ్రములలోనికి తన జీవపు ఊపిరి ఊదుట వలన అతనిని సజీవునిగా చేసెను.
3. దేవుడు ఆదామునకు ఒక ఆజ్ఞ నిచ్చెను దేవుడు అతనితో నీవు ఈ ఆజ్ఞను అతిక్రమించిన యెడల దానికి శిక్ష మరణమని చెప్పెను.
4. ఆదాము హవ్వలు దేవుని ఆజ్ఞను అతిక్రమించిరి. వారు మరణ పాత్రులైరి.
5. మానవులందరు ఆదాము సంతతివారే. అందరు పాపులే మరియు అందరు మరణింతురు.
6. మనము తరువాత మూడు పాఠములలో చూచెదము, జీవమును గూర్చి ఒక నమ్మకమును క్రీస్తు మానవులకై తెచ్చెను.

Published by: The Christadelphians, G. P. O. Box 159, Hyderabad-1.

# 12 వ పాఠము

## చావు బ్రతుకులను గూర్చి మనకు బైబిల్ నేర్పుట

వార పఠనములు ఆది 39–41 అధ్యాయం

యోనా 1–4 అధ్యాయం

పాఠమునకు సంబంధించిన పఠనములు ప్రసంగి 3వ అధ్యాయం

## మనలను మనము ప్రేమించుకొనుట

యోనాతాను తన స్నేహితుడైన దావీదు యెడల కలిగి ఉన్నటువంటి గొప్ప ప్రేమను గూర్చి మాట్లాడుచు బైబిల్ ఇట్లనుచున్నది "యోనాతాను హృదయము దావీదు హృదయముతో కలిసి పోయెను. యోనాతాను దావీదును తనకు ప్రాణ స్నేహితునిగా భావించుకొని అతని ప్రేమించెను". 1 సమూయేలు 18:1 మన మందిరము మనలను మనము లేదా మన ఆత్మలను ప్రేమించెదము. దీనిని గూర్చి పౌలు ఎఫెసీయులకు 5:29 నందు ఇట్లనుచున్నాడు.

"తన శరీరమును ద్వేషించిన వాడెవడును లేడు గాని ప్రతివాడును దానిని పోషించి సంరక్షించుకొనును. మనము క్రీస్తు శరీరమునకు అవయవములమై యున్నాము గనుక ఆలాగే క్రీస్తు కూడ సంఘమును పోషించి సంరక్షించుచున్నాడు."

ఒకవేళ మనలను మనము సరిగా చూచుకొనని యెడల, సరియైన భోజన పానీయములు తీసుకొనని యెడల మనము త్వరలో మరణించెదము.

## సర్పము యొక్క అబద్ధము

మనలో చాల మంది తమ్మును తామ్మును తాము ఎక్కువగా ప్రేమింతురు. అవును మనలను గూర్చి చాల ఆలోచించెదము. బహుశా ఇందు నిమిత్తమే కాబోలు జంతువులవలె మనము కూడ నశించెదమని నమ్ముటకు మానవునికి కష్టతరమగుచున్నది. మరణానంతరము ఇంకా ఎక్కడో జీవించెదము అని ఆలోచించుట మంచిదని యెన్నుకొనిరి.

ఆదాము హవ్వతో సర్పము ఇట్లనెను. "అందుకు సర్పము—మీరు చావనే చావరు'' (ఆదికాండము 3:4) ఇది ఒక అబద్దమై యుండెను అయినప్పటికిని హవ్వ దేవుడు చెప్పినది నమ్మట కంటె దీనినే నమ్ముటకు ఇష్టపడినది.

దేవుని మాటలు నమ్ముటకు బదులు మానవులెప్పుడు ఆ సాతాను చెప్పిన అబద్ధమును నమ్ముటకే ఇష్టపడుచూ, మరణ సమయము నందు ఏమగునో దానిని గూర్చి కథలు కట్టి చెప్పుకొనుచు వచ్చిరి.

''ఏలయనగా నేల నుండి నీవు తీయబడితివి, నీవు మన్నే గనుక తిరిగి మన్నై పోదువు. ఆదికాండము 3:19

## నశించు మృగముల రీతిగా

అయినప్పటికిని బైబిల్ నందలి ప్రవచనములు స్పష్టముగా నున్నవి. ప్రసంగి 3:19 తీసి చదువుము.

''నరులకు సంభవించునది యేదో అదే, మృగములకు సంభవించును, వారికిని వాటికిని కలుగు గతి ఒక్కటే, నరులు చచ్చునట్లు మృగములును చచ్చును, సకల జీవులకు ఒక్కటే ప్రాణము, మృగముల కంటె నరుల కేమియు ఎక్కువలేదు సమస్తమును వ్యర్థము.''

''నీవు ఒక చనిపోయిన పశువును చూచినప్పుడు దానిలోని ముఖ్య భాగము పరలోకములో జీవించుటకు పోయినది అని తలంచవు మిగిలిపోయి ఉన్న ఆ పశువు యొక్క శరీరము ఒకప్పుడు తిరిగి ఊపిరి పీల్చుకొని జీవించినవే. అది ఎంత అంద మైనదైనప్పటికిని కాని ఇప్పుడు జీవము లేనిదని నీకు తెలుసు. మానవుల విషయములో కూడ అదే రీతిగా వున్నది వారు మరణించిన పిమ్మట మిగిలినదంత జీవము లేనిదే.

కీర్తనలు 49:12వ వచనము నీవు గమనించితివా? అది ఇట్లనుచున్నది.

''ఘనత వహించిన వాడైనను మనుష్యుడు నిలువజాలడు వాడు నశించు మృగములను పోలినవాడు.''

మృగములవలెనా? అవును దానిని గూర్చి గ్రంథకర్త మనలను ఎట్టి సందేహ స్థితిలోను వదలలేదు. 14వ వచనములో అతడు ఇంకా ఇట్లు వ్రాసియున్నాడు.

''వారు పాతాళములో మందగా కూర్చబడుదురు మరణము వారికి కాపరియై యుండును ఉదయమున యదార్థవంతులు వారి నేలుదురు వారి స్వరూపములు నివాసము లేనివై పాతాళములో క్షయమై పోవును.''

## ఒక తప్పుటుద్దేశము

మనము మరణించిన తరువాత మనలో ఏదో ప్రకాశవంతమైన జీవమున్నట్లు అది నిరంతరము జీవించుచూనే వుండునని చాల మంది నమ్మెదరు. మానవులు ''శాశ్వతమైన ఆత్మ'' కలిగి యున్నారని అది పరలోకమందు నిరంతరము జీవించునని అనుకొనెదరు కాని ఆత్మలు ''శాశ్వత'' మైనవికావు. ప్రవక్తయైన యెహెజ్కేలు ద్వార దేవుడు ఈలాగు సెలవిచ్చుచున్నాడు. ''యెహెజ్కేలు 18:4''

"మనుష్యులందరు నా వశములో ఉన్నారు తండ్రులేమి, కుమారులేమి అందరును నా వశములో ఉన్నారు; పాపము చేయువాడెవడో వాడే మరణము నొందును."

మరణమును గూర్చి చెప్పునపుడు బైబిల్ నందలి అర్థమును మనము చూచి యున్నాము. దాని అర్థము పూర్తి జీవము యొక్క అంతము అని, కనుక శరీరము మరియు మనస్సు నశించి తిరిగి ధూళిలో కలసి పోవుట.

## ఒక ఆశా కిరణము

బహుశ బైబిల్‌ను మూసివేసి ఈ కాగితమును విసిరి వేయవలెనని నీకు బుద్ధి పుట్టవచ్చు కాని ఇంకాస్తసేపు ఆగుము. బైబిల్ దేవుని వాక్యము, అది చెప్పునదంతయు సత్యము అది ఇంపుగా లేదని ఆ సత్యాన్ని నమ్ముటకు నిరాకరించిన యెడల మనము చాల బుద్ధిహీనులమే.

అదే బైబిల్ మరణము నిజమని నేర్పుచు సమాధి తరువాత ఒక ఆశ వున్నట్లు చెప్పుచున్నది. పునరుత్థానమును గూర్చిన ఆశ ప్రభువైన యేసు శరీరిక పునరుత్థానముచే సజీవునిగా చేయబడెను. క్రీస్తును నమ్మినవారు ఆయనవలె సమాధినుండి లేవనెత్తబడు నటువంటి ఒక దినము వచ్చును.

కాని ఇది వేరే పాఠములోని విషయము!

## సారాంశము

1. మానవులు మరణించినప్పుడు పశువులవలె చనిపోయి నశించెదరని బైబిల్ వివరించుచున్నది.
2. పరలోకమునకు పోవుటకు బైబిల్ మనకు ఎటువంటి ఆశ నివ్వదు.
3. యేసు ఈ లోకమునకు తిరిగి వచ్చినప్పుడు ఆయన యందు నమ్మిక యుంచిన వారిని తిరిగి సజీవులుగా చేయును.

నరకము - ఎచ్చట నున్నది?

బైబిల్ మనకు ఈలాగు చెప్పుచున్నది.

"కీర్తనలు 115:16" ఆకాశము యెహోవా వశము భూమిని ఆయన నరుల కిచ్చియున్నాడు.

పరలోకము దేవుని నివాస స్థలమని మనకు తెలుసు. మానవుడు నివసించుటకు గృహముగా దేవుడు చేసెనని కూడ మనకు తెలుసు. కాని నరకము సంగతేంటి? అది ఎక్కడున్నది, మరియు అచ్చట ఎవరు నివసించెదరు?

మానవుడు మరణించినపుడు తిరిగి భూమిలోని మంటికే చేరునని మనము ఇదివరకే చూచియున్నాము. ఆ తరువాత అతడు ఏమి ఆలోచించలేదు. మరియు స్పర్శించనూ లేదు—నీ చేతిలో ఒక పురుగును నలిపివేసిన తరువాత అది ఏ రీతిగా నుండునో అదే రీతిగా అతనికి జీవముండదు.

దుష్టులు మరణించిన తరువాత వారు దండింపబడుటకై ఒక స్థలమునకు పంప బడెదరని ఆ స్థలము పేరే "నరకము" అని కొంత మంది తలంచియున్నారు కాని దానిని గూర్చి బైబిల్ ఏమనుచున్నదో మనము చూతము.

పాత నిబంధన మొదట హెబ్రీ భాష యందు వ్రాయబడి తరువాత ఇంగ్లీషు భాష యందు అనువదింపబడినది. ''షోయేల్'' అను హెబ్రీ పదమునకు అర్థము ''కప్పబడిన స్థలము'' ఆ పదమే ''నరకము''గా 31 సార్లు కూడ షోమేలునకు అసలు ''సమాధి'' అని వ్రాసి యున్నారని తెలుసుకొనుట బహు మనోహరముగా నున్నది. నరకము మరియు సమాధి ఒక్కటే స్థలము.

## హేడ్స్ (Hades) నరకము

మొట్ట మొదట పాత నిబంధన హెబ్రీ భాషలో వ్రాయబడినట్లే క్రొత్త నిబంధన మొదట గ్రీకు భాషలో వ్రాయబడినది. ''నరకము'' (Hell) అనబడుచున్నది. మరియు దాని అర్థము హెబ్రీ భాషలో ''షోమేలు'' అను పదము యొక్క అర్థము సరిగ్గా ఒక్కటే.

కాబట్టి యేసుని గూర్చి మనము ఈలాగు చదువుచున్నాము ''ఆపోస్తులకార్యము 2:27'' ''నీవు నా ఆత్మను పాతాళములో విడిచి పెట్టవు'' యేసు నరకము (హేడ్స్) నకు వెళ్ళెను. వేరే మాటలలో సమాధి–కాని అతడు అచ్చట విడువబడలేదు. మృతులలో నుండి అతడు తిరిగి లేవనెత్తబడెను.

కాని నరకాగ్ని గూర్చిన సంగతేంటి?

మార్కు 9:43లో మనము ఈలాగు చదువుచున్నాము.

''నీ చెయ్యి నిన్ను అభ్యంతరపరచిన యెడల దానిని నరకి వేయుము; నీవు రెండు చేతులు కలిగి నరకములోని ఆరని అగ్నిలోనికి పోవుట కంటె అంగహీనుడవై జీవములో ప్రవేశించుట మేలు''

ఇలాంటి వచనములలో గ్రీకు భాషలో ''నరకము'' అను పదమునకు వేరొక పదము గెహెన్నా'' అని కలదు.

యెరూషలేము వెలుపల ఒక లోయ కలదు ఆ లోయ పేరు గెహెన్నా–యేసు యొక్క మాటలు విన్న యూదులందరు బాగుగా ఎరిగినది ఈ స్థలము. ఈ స్థలమందే పట్టణములోని చెత్తంతా తగుల బెట్టబడును. యుద్ధము మరియు ముట్టడి సమయము లందు, చనిపోయిన వారి శవములను గెహెన్నాలోనికి కాల్చబడుటకు విసిరి వేతురు. అది ఒక వినాశ స్థలము కనుక ''గెహన్నాలోనికి పారవేయుట'' అనగా సర్వనాశనము చేయుట అని అర్థము దేవుని నుండి తమను దూరముగా నడిపించు ప్రతి అవయవమును నరికి పారవేయుట ద్వార, శాశ్వత మరణము వలన వచ్చు పూర్తి నాశనమును తప్పించు కొనుడి అని యేసు మానవులను హెచ్చరించెను.

Published by: The Christadelphians, G. P. O. Box 159, Hyderabad-1.

# 4వ ప్రశ్నల పత్రము

## 10 — 12వ. పాఠము వరకు

10వ పాఠమును గూర్చిన ప్రశ్నలు

1. దేవుని కొరకు దావీదు ఏమి చేయగోరెను?

2. దేవుడు దావీదునకు ప్రమాణము చేసిన కుమారుడు మనుష్యులందరి కన్న ఏ విధముగా వేరుగా నుండెను.

3. ఈ దావీదు కుమారుడే నిరంతరమేలును అని సూచించునట్లు ఒక వాక్యమును వ్రాయుము.

11వ పాఠమును గూర్చిన ప్రశ్నలు

1. మొదటి మానవుడే రీతిగా చేయబడెనో చెప్పుము.

2. దేవుని ఆజ్ఞ మీరినప్పుడు ఆదాము హవ్వలు ఏ రీతిగా శిక్షింపబడిరి?

3. అది మనకు ఎంత వరకు సంబంధించినది మరి ఎట్టి పరిణామము తెచ్చుచున్నది?

12వ పాఠమును గూర్చిన ప్రశ్నలు

1. మానవుడు పోయిన తరువాత ఏమి అవునో చూపునటువంటి ఒక వాక్యము బైబిల్ నుండి వ్రాయుము.

2. క్రీస్తునందు నమ్మిక యుంచిన మానవుని యొక్క విశ్వాసము (లేక ఆశ) ఏమైయున్నది?

3. "నరకము"ను గూర్చి మాట్లాడునపుడు బైబిల్ ఏమి అర్థము నిచ్చుచున్నది?

# 13 వ పాఠము

## పునరుత్థానము

| | |
|---|---|
| వార పఠనములు | ఆది 42–44 అధ్యాయం |
| | ఫిలిప్పి 1–2 అధ్యాయం |
| పాఠమునకు సంబంధించిన పఠనములు | 1 కొరింథి 15వ అధ్యాయం |

"పునరుత్థానము'' అను పదమునకు అర్థము తిరిగి బ్రతుకుట లేక జీవించుట. యేసుక్రీస్తు చనిపోయి మూడు రోజుల తరువాత సమాధి నుండి లేచి వచ్చినపుడు అది ప్రపంచ చరిత్రములో కెల్ల బహు అద్భుతమైన సంఘటనయై యుండవచ్చును. తన శిష్యులు ఆయనను చూచినప్పుడు, వారి కండ్లను వారే నమ్మలేకపోయిరి. అది ఒక భూతము అని వారు తలంచిరి కాని యేసు వారితో ఇట్లనెను. "లూకా 24:39–43''

''నేనే ఆయనను అనుటకు నాచేతులను నా పాదములను చూడుడి. నన్ను పట్టి చూడుడి., నా కున్నట్టుగా మీరు చూచుచున్న యెముకలును మాంసమును భూతమున కుండవని చెప్పి తన చేతులను పాదములను వారికి చూపెను . అయితే వారు సంతోషము చేత ఇంకను నమ్మక ఆశ్చర్యపడు చుండగా ఆయన ఇక్కడ మీ యొద్ద ఏమైన ఆహారము కలదా అని వారి నడిగెను. వారు కాల్చిన చేప ముక్కను ఆయన కిచ్చిరి. ఆయన దానిని తీసికొని వారి యెదుట భుజించెను''

చిట్ట చివరకు ఆయన నిజంగానే మరల బ్రతికి యున్నాడని వారు నమ్మిరి. దేవుడు ఆయనకు నిత్య జీవము నిచ్చియున్నాడు. యేసు మాటలు మనము ప్రకటన 1:18లో చదివెదము. "నేను మొదటి వాడను కడపటి వాడను జీవించు వాడను మృతుడనైతిని గాని ఇదిగో యుగయుగములు సజీవుడనై యున్నాను.''

## యేసు తన అనుచరులను లేపును

యేసు తన శిష్యులకు వారు కూడ మృతులలో నుండి లేపబడెదరని బోధించెను. ఈ క్రింద ఈయబడిన ఉదాహరణ వాక్యమును తిరిగి చూతము యేసు ఇట్లనెను.

"నేను మొదటి వాడను కడపటి వాడను జీవించు వాడను మృతుడనైతిని గాని ఇదిగో యుగయుగములు సజీవుడనైయున్నాను. మరియు మరణము యొక్కయు పాతాళ లోకము యొక్కయు తాళపు చెవులు నా స్వాధీనములో ఉన్నవి''

ఇప్పుడు మీ దగ్గర తలుపు యొక్క తాళమున్న యెడల మీరు తలుపు తీయగలరు అని అర్థము సమాధి యొక్క తాళపు చెవులు యేసు నొద్దనున్నవి. సమాధులను తెరచి దానిలో పాతి పెట్టబడిన వారిని లేవనెత్తుటకు (లేక విడుదల) చేయుటకు ఆయనకు హక్కు కలదని చెప్పుటకు ఇదొక పద్ధతి.

ఆయనకు ఈ అధికారము దేవుని వలన ఈయబడినది. యోహాను సువార్త 5:20-29 యందు చదువుడి 21వ వచనము ముఖ్యముగా గమనించుడి అది ఇట్లను చున్నది. ''యోహాను 5:21'' ''తండ్రి మృతులను ఏలాగు లేపి బ్రతికించునో ఆలాగే కుమారుడును తన కిష్టము వచ్చిన వారిని బ్రతికించును.'' కనుక స్త్రీ పురుషులను తిరిగి బ్రతికించుటకు దేవుడు యేసునకు అధికారము నిచ్చియున్నాడు

## విశ్వాసులందరిచే పౌలు పంచుకొనబడుచున్న ఒక విశ్వాసము

వేల కొలది సంవత్సరముల నుండి దేవుని బిడ్డలు వారు తిరిగి లేపబడు దినము ఎప్పుడోనని ఎదురు చూచుచునే మరణించిరి. పౌలు మనకు అట్టి వారిని గూర్చి ఇట్లు చెప్పుచున్నాడు. హెబ్రీయులకు 11:13.

వీరందరు ఆ వాగ్దానముల ఫలము అనుభవింపక పోయినను, దూరము నుండి చూచి వందనము చేసి, తాము భూమి మీద పరదేశులమను యాత్రికులమునై యున్నామని ఒప్పుకొని, విశ్వాసము గలవారై మృతినొందిరి.'' ఆపైన వీరిని గూర్చి అతడు మరల ఇట్లనుచున్నాడు ఎవరైతే "హెబ్రీయులకు 11:39-40''

''వీరందరు తమ విశ్వాసము ద్వారా సాక్ష్యము పొందిన వారైనను మనము లేకుండ సంపూర్ణులు కాకుండు నిమిత్తము దేవుడు మన కొరకు మరి శ్రేష్ఠమైన దానిని ముందుగా సిద్ధపరచెను గనుక వీరు వాగ్దాన ఫలము అనుభవింపలేదు.''

అదే సమయమున నిజముగా దేవుని నారాధించు వారందరికి నిత్య జీవమును వర మీయబడునని ఈ వాక్యము నందు మనము చూడగలము.

అంతకముందున్న క్రైస్తవులు కూడ ఈ సమయము కొరకు ఎదురు చూచిరి. వారిలో ఒకడు మరణించిన యెడల, అతడు "నిద్రించుచున్నాడని'' చెప్పుకొనిరి. ఎందుకనగా మనుష్యులు నిద్రించిన తరువాత లేచినట్లే ఆ శిష్యుడు కూడ మరణము నుండి "లేపబడును'' 1కొరంథి 15వ అధ్యాయములో మీరు చదివినట్లు పునరుత్థానము తరువాత యేసుని చూచిన 500 మంది శిష్యులను గూర్చి పౌలు ఇట్లనుచున్నాడు "కొందరు నిద్రించిరి'' (6వ వచనము)

## పునరుత్థానము ఎప్పుడు జరుగును?

యేసు మృతులలో నుండి లేపబడి దగ్గర దగ్గర 2000 సం॥లు గతించి పోయినవి. ''విశ్వాసమందు మరణించిన'' వారిని ఆయన ఎప్పుడు లేపనెత్తనై యున్నాడు? అపోస్తలుడైన పౌలు ఈ ప్రశ్నకు జవాబు మన కిచ్చుచున్నాడు 1 కొరంథి 15:22–23 లో ఆయన ఇట్లనుచున్నాడు "ఆదాము నందు అందరు ఏలాగు మృతి పొందుచున్నారో, అలాగుననే క్రీస్తునందు అందరు బ్రతికింపబడుదురు. ప్రతివాడును తన తన వరుసలోనే బ్రతికింపబడును, ప్రథమ ఫలము క్రీస్తు; తరువాత క్రీస్తు వచ్చినప్పుడు ఆయన వారు బ్రతికింపబడుదురు.''

యేసుక్రీస్తు దేవుని రాజ్యమును స్థాపించి భూమి నంతటిని ఏలుటకు తిరిగి వచ్చుచున్నాడని మనమిది వరకే చూచియున్నాము. ఈ కార్యము చేయుటకు వచ్చినప్పుడే, ఆయన మృతులను లేపనెత్తును. మనము ప్రకటన 5:9-10 వచనములలో చదివిన రీతిగా ఆయన యందు విశ్వాసముంచిన వారికి నిత్యజీవ మియ్యబడును మరియు భూమిపై యేసు రాజ్యమేలు సమయమున ఆయనకు సహాయము చేయుటకై వారి కివ్వబడు గొప్ప ప్రత్యేకతను వారు అనుభవించెదరు. ఆ దిన మందు వారు పాడు పాట యొక్క మాటలను మనము ఇచ్చట చదివెదము.

"నీవు వధింపబడినవాడవై నీ రక్తమిచ్చి ప్రతి వంశములోను, ఆయా బాషలు మాటలాడు వారిలోను ప్రతి ప్రజలోను, ప్రతి జనములోను దేవుని కొరకు మనుష్యులను కొని మా దేవునికి వారిని ఒక రాజ్యముగాను యాజకులనుగాను చేసితివి. గనుక వారు భూలోకమందు ఏలుదురని క్రొత్త పాట పాడుదురు.

## యేసు తిరిగి వచ్చునప్పుడు కొందరు జీవించి యుందురు

యేసు తిరిగి వచ్చునపుడు ఇంకను జీవించి యున్నవారి సంగతేంటి? యేసు ఇట్లనెను, ఆయన వచ్చినప్పుడు ఆయన ''మత్తయి 24:31''

''మరియు ఆయన గొప్ప బూరతో తన దూతలను పంపును. వారు ఆకాశము యొక్క ఈ చివర నుండి ఆ చివర వరకు నలుదిక్కుల నుండి ఆయన ఏర్పరచుకొనిన వారిని పోగుచేతురు.

పౌలు మనకు దీనిని గూర్చి 1 థెస్సలోనీకయులకు 4:14-27లో ఇంకొంచెము ఎక్కువగా చెప్పుచున్నాడు.

''యేసు మృతి పొంది తిరిగి లేచెనని మనము నమ్మిన యెడల, అదే ప్రకారము యేసునందు నిద్రించిన వారిని దేవుడాయనతో కూడ వెంట బెట్టుకొని వచ్చును.

మేము ప్రభువు మాటను బట్టి మీతో చెప్పున దేమనగా, ప్రభువు రాకడ వరకు సజీవులమై నిలిచియుండు మనము నిద్రించిన వారికంటె ముందుగా ఆయన సన్నిధి చేరము. ఆర్భాటముతోను, ప్రధాన దూత శబ్దముతోను దేవుని బూరతోను పరలోకము నుండి ప్రభువు దిగి వచ్చును. క్రీస్తునందుండి మృతులైన వారు మొదట లేతురు.

ఆ మీదట సజీవులమై నిలిచియుండు మనము వారితో కూడ ఏకముగా ప్రభువును ఎదుర్కొనుటకు ఆకాశమండలమునకు మేఘముల మీద కొనిపోబడుదుము. కాగా మనము సదాకాలము ప్రభువుతో కూడ ఉందుము.''

మృతి నొందిన వారు లేపబడుదురు. జీవించియున్న వారందరు ఒక చోటకు చేర్చ బడెదరు, మరియు అందరు కలసి ప్రభువైన యేసు ఎదుట నిలిచెదరు. ఆయన వారికి నిత్యజీవము నివ్వక మునుపుతీర్పు తీర్చబడును—కాని దీనిని గూర్చి వచ్చే వారపు పాఠములో ఇంకా ఎక్కువ విందువు.

1కొరంథి 15:51-58 మరల చదవండి. ఇచ్చట విశ్వాసులైన క్రైస్తవులకు నిత్య జీవమును గొప్ప వరము లేక అతడు పిలుచు రీతిగా—శాశ్వత జీవము నివ్వబడు సమయమును గూర్చి అపోస్తులుడు మాట్లాడు చున్నాడు.

ఆ సమయము కొరకు మనము ఎదురు చూచుచుండగా, ''స్థిరులును'', కలదని వారును, ప్రభువు కార్యభివృద్ధి యందు ఎప్పటికిని ఆసక్తులునై యుండుడి."

## జ్ఞాపకముంచుకొనుటకు కొన్ని ముఖ్య విషయములు

1. మృతులను లేపుటకు దేవుడు యేసు ప్రభువుకు అధికార మిచ్చెను.
2. ఆయన ఈ భూమికి తిరిగి వచ్చినప్పుడు ఇది చేయును.
3. ఆయన వచ్చునప్పుడు "క్రీస్తునందు'' ఇంకను జీవించియున్న వారిని అదే సమయమున ఒక దగ్గరకు చేర్చును.
4. విశ్వాసముంచిన వారికి, ఆయన నిత్యజీవము ననుగ్రహించును మరియు వారు ఆయనతో కూడ జీవించి రాజ్యము నేలుదురు.

---

**Published by: The Christadelphians, G. P. O. Box 159, Hyderabad-1.**

# 14వ పాఠము

## తీర్పు తీర్పు ఆసనము

| | |
|---|---|
| వార పఠనములు | ఆది 45–47 అధ్యాయం |
| | ఫిలిప్పి 3–4 అధ్యాయం |
| పాఠమునకు సంబంధించిన పఠనములు | మత్తయి 25వ అధ్యాయం |

ఆ రాత్రి యూదా ఇస్కరియోతు యేసు ప్రభువును అప్పగించుటకై ద్రోహ బుద్ధి కలిగి యున్నప్పుడు అతనికి యేసు ఆఖరి హెచ్చరిక ఇచ్చియున్నాడు. ''మార్కు 14:21'' అయితే ఎవనిచేత మనుష్య కుమారుడు అప్పగించబడుచున్నాడో, ఆ మనుష్యునికి శ్రమ. ఆ మనుష్యుడు పుట్టి యుండని యెడల వానికి మేలనెను.

తన పజమానిని మోసగించుట ద్వార యూదా బహిరంగముగా యేసు ప్రభువునకు వ్యతిరేకముగా మారి, దుష్ట మార్గమును ఎన్నుకొనెను. ప్రతి తరములోను స్వయంగా ప్రభువు నుండి తొలగిపోయి దుష్ట మార్గమును ఎన్నుకొనిన ప్రజలు వుంటూనే వున్నారు. వెలుగును ప్రేమించుట కన్న చీకటిని వారు ప్రేమించుట వలన దానికి వారే బాధ్యులై యుండవలెను కనుకనే యూదాను గూర్చి యేసు ఇట్లనెను ''ఆ మనుష్యుడు పుట్టి యుండని యెడల వానికి మేలు''

## తీర్పు తప్పక జరుగవలెను

దీనిని గూర్చి మనము తలంచినపుడు పునరుత్థానము తరువాత తీర్పు ఎంత అవసరమో చూచెదము దేవుడు ప్రేమా స్వరూపి; కాని అతడు నీతి న్యాయములు గలవాడు తన ప్రేమను లెక్కలేనట్లుగా ఎంచి మరియు యేసుప్రభు వారి కొరకై మరణించెనని ఎరిగి యుండియు అతనిని కొలచి అతని మాట చెప్పినట్లు వినక యుండిన స్త్రీ, పురుషులకు తన నిత్యజీవమును ఇవ్వలేడు.

కనుక పౌలు మనతో ఇట్లు చెప్పుచున్నాడు రోమా 14:10 ''మనమందరము దేవుని న్యాయ పీఠము ఎదుట నిలుతుము.'' మరల II కొరంథీయులకు 5:10 ''ఎందు కనగా తాను జరిగించిన క్రియల చొప్పున, అవి మంచివైనను సరే చెడ్డవైనను సరే దేహముతో జరిగించిన వాటి ఫలమును ప్రతివాడును పొందునట్లు మన మందరమును క్రీస్తు న్యాయపీఠము ఎదుట ప్రత్యక్షము కావలయును.''

యేసు తిరిగి వచ్చునప్పుడు మృతి నొందిన వారిని లేవనెత్తుటకు మరియు ఆ సమయమందు జీవించి యున్న వారిలో తన అనుచరులను ఒకచోట చేర్చును. తీర్పు తీర్పు సమయము యొకటి యుండును. తీర్పు జరిగిన తరువాత అంగీకరించటడిన వారికిని నిత్యజీవ మియ్యబడును మరియు మనము మత్తయి 25:34లో చదివినట్లు "నా తండ్రిచేత ఆశీర్వదింపబడిన వారలార రండి లోకము పుట్టినది మొదలుకొని మీ కొరకు సిద్ధపరచబడిన రాజ్యమును స్వతంత్రించుకొనుడి" వారితో యేసు అనును.

యేసే న్యాయాధిపతిగా నుండును. యోహాను 5:28-30లో యేసు పునరుత్థానమును గూర్చి మాట్లాడుట మనము చదివెదము.

దీనికి ఆశ్చర్యపడకుడి, ఒక కాలము వచ్చుచున్నది. ఆ కాలమున సమాధులలో నున్న వారందరు ఆయన శబ్దము విని,

మేలు చేసినవారు జీవ పునత్థానమునకు కీడు చేసినవారు తీర్పు పునరుత్థానమునకును బయటికి వచ్చెదరు.

నా అంతట నేనే ఏమియు చేయలేను. నేను వినునట్లుగా తీర్పు తీర్చుచున్నాను. నన్ను పంపిన వాని చిత్త ప్రకారమే చేయగోరుదును గాని నా యిష్ట ప్రకారము చేయ గోరను గనుక నా తీర్పు న్యాయమైనది."

దేవుడు తనకు ఇచ్చిన వివేక జ్ఞానముతో ఆయన తీర్పు తీర్చును. యెషయా 11:3—4లో మనము చదివెదము.

యెహోవా భయము అతనికి ఇంపైన సువాసనగా ఉండును. కంటి చూపును బట్టి అతడు తీర్పు తీర్చడు. తాను విను దానిని బట్టి విమర్శ చేయడు బీదలకు తీర్పు తీర్చును. భూనివాసులలో దీనులైన వారికి యదార్థముగా విమర్శ చేయును. తన వాగ్దండము చేత లోకమును కొట్టును. తన పెదవుల ఊపిరిచేత దుష్టులను చంపును."

మనుష్యులు వారు చూచిన దాని బట్టి వినిన దానిని బట్టి తీర్పు తీర్చెదరు. కాని ప్రభువైన యేసు మనుష్యుల హృదయాంత రంగముల నెరిగినవాడు మరియు ఆయన తీర్పు తీర్చునప్పుడు ఎట్టి తప్పులు చేయడు.

## న్యాయ పీఠము వద్ద ఎవరుండెదరు?

ఎవరైతే దయతో దేవుడనుగ్రహించిన జీవమును స్వీకరించి, క్రీస్తునందు బాప్తిస్మము పొందిరో వారు క్రీస్తు యొక్క న్యాయ పీఠము వద్ద చేర్చబడెదరు. కాని అక్కడ వుండేడి వారు మాత్రమే కాదు పాత నిబంధన కాలపు విశ్వాసులు కూడ వుండెదరు. మరియు అవిశ్వాసులు కొందరు కూడ అచ్చట నుండెదరు మనము హెబ్రీ 10:26-27లో చదివెదము.

"మనము సత్యమును గూర్చి అనుభవ జ్ఞానము పొందిన తరువాత బుద్ధి పూర్వకముగా పాపము చేసిన యెడల పాపములకు బలి యికను ఉండదు గాని, న్యాయపు తీర్పునకు జయముతో ఎదురు చూచుటయు విరోధులను దహింపబోవు తీక్షణమైన అగ్నియు నికను ఉండును." ఎవరైతే నిజమైన దేవుని మరియు ఆయన కుమారుడగు యేసుక్రీస్తును గూర్చి ఎరుగకుందురో వారు తీర్పునకై లేపనెత్తబడరు, ఇట్టి మనుష్యుని గూర్చి కీర్తనలు 49:19-20లో చెప్పబడినది మీరు జ్ఞాపకము చేసికొనవచ్చును.

"అతడు తన పితరుల తరమునకు చేరవలెను వారు మరి ఎన్నడు వెలుగు చూడరు ఘనత నొంది యుండియు బుద్ధిహీనులైన వారు నశించు జంతువులను పోలియున్నారు." (ఒకవేళ మీరు యెషయా 26:13-14 చదివిన యెడల అక్కడ కూడ ఇదే చెప్పబడినట్లు చూచెదరు).

## నిరాకరింపబడిన వారేమగుదురు?

క్రీస్తు న్యాయ పీఠము వద్దకు వచ్చువారు రెండు తెగలుగా విభజింపబడినట్లు చూచి యున్నాము క్రీస్తు కొందరిని స్వీకరించి మరి కొందరిని నిరాకరించును. ఆయన ఎవరినైతే అంగీకరించునో వారికి నిత్యజీవము నిచ్చును. కాని నిరాకరింపబడిన వారేమగుదురు? వారికి ఎట్టి శిక్ష ఇవ్వబడును?

వారు శిక్షను గూర్చిన అన్ని వివరములు మనకు తెలియదు. కాని కొన్ని విషయములు నిశ్చయమైనవే మొదట వారు ఎంత బుద్ధిహీనులై యుండిరో వారికి చూపబడును. ఏమి పోగొట్టుకొనిరో వారు గ్రహించెదరు. ఈ విషయములు గ్రహించుట ద్వార వారి మనస్సు ఆవేదనకు గురియగును. అట్టి వారిని గూర్చి యేసు ఇట్లనుచున్నాడు "లూకా 13:28"

అబ్రహాము ఇస్సాకు యాకోబులను సకల ప్రవక్తలును దేవుని రాజ్యములో ఉండుటయు మీరు వెలుపలికి త్రోయబడుటయు, మీరు చూచునప్పుడు మీరు ఏడ్చుచు పండ్లు కొరుకుదురు."

చివరకు వారు పూర్తిగా నాశనము చేయ బడెదరు. యేసు తీర్పును, పంటకోయు సమయమునకు పోల్చి చెప్పి యున్నాడు. అచ్చట మంచి ధాన్యము భద్రపరచబడును కాని చెత్త అంతయు అగ్నిలో వేయబడి కాల్చబడును. (మత్తయి 13:36–43).

అపొస్తులుడైన పౌలు దీనినే స్పష్టముగా చెప్పియున్నాడు. II థెస్సలోని 1:7–9

"ప్రభువైన యేసు తన ప్రభావమును కనుపరచు దూతలతో కూడ పరలోకము నుండి అగ్ని జ్వాలలలో ప్రత్యక్షమై, దేవుని నెరుగని వారికిని, మన ప్రభువైన యేసు సువార్తకు లోబడని వారికిని ప్రతిదండన చేయునప్పుడు మిమ్మును శ్రమపరచు వారికి శ్రమయు, శ్రమ పొందుచున్న మీకు మాతో కూడ విశ్రాంతియు అనుగ్రహించుట దేవునికి న్యాయమే।

## ప్రేమ లేక భయమా?

కొన్ని వచనములు, తీర్పు సమయమున మన స్థితిని గూర్చి మరీ ధైర్యముగా నుండ కూడదని హెచ్చరించుచున్నవి; మరికొన్ని వాక్యములు పూర్తి నమ్మకముతో ధైర్యముగా నుండుమని ఉత్సాహ పరచుచున్నవి. అచ్చట ఎటువంటి విరుద్ధమైన భావము లేదు. మనపై మనకు అసలు నమ్మిక యుండరాదు, మనకు అంతులేని నమ్మిక–మనలను రక్షించు నటువంటి దేవుని శక్తిపై నుండవలెను.

దేవునికి భయపడుట ద్వార ఆరంభించినప్పటికిని, తరువాత నెమ్మదిగా ఆయనను ప్రేమించుటను పూర్తిగా నమ్ముటను నేర్చుకొందుము. మరియు యోహాను ఇట్లనుచున్నాడు.

I యోహాను 3:17 "తీర్పు దినమందు మనకు ధైర్యము కలుగునట్లు దీనివలన ప్రేమ మనలో పరిపూర్ణము చేయబడి యున్నది."

I యోహాను 4:18 "ప్రేమలో భయముండదు. అంతేకాదు పరిపూర్ణ ప్రేమ భయమును వెళ్లగొట్టును, భయము దండనతో కూడినది. భయపడువాడు ప్రేమయందు పరిపూర్ణము చేయబడినవాడు కాడు."

సారాంశము

1. తీర్పు తీర్చ బడుటకు ఒక రోజుండును.
2. అది పునరుత్థానము తరువాతనే
3. దేవుని గూర్చిన నిజము తెలిసిన వారందరు న్యాయ స్థానమునకు (తీర్పుకై) తేబడెదరు.
4. ఆ న్యాయ స్థానమున క్రీస్తుచే స్వీకరింపబడిన వారికి అప్పుడు నిత్యజీవ మియ్యబడును.
5. ఎవరైతే ఆ న్యాయ స్థానమున నిరాకరింపబడుదురో వారు మనో వేదనలకు గురియై ఆ తరువాత నాశనము చేయబడెదరు.

**Published by: The Christadelphians, G. P. O. Box 159, Hyderabad-1.**

# 15వ పాఠము

## తండ్రి మరియు కుమారుడు

| | |
|---|---|
| వార పఠనములు | ఆది 48–50 అధ్యాయం |
| | ఫిలిప్పి 1–3 అధ్యాయం |
| పాఠమునకు సంబంధించిన పఠనములు | యెషయా 45వ అధ్యాయం |

ఒకసారి యేసు తన తండ్రికి ప్రార్థించు సమయమున, ఈ మాటలను వాడి యున్నాడు యోహాను 17:3 అద్వితీయ సత్య దేవుడవైన నిన్నును, నీవు పంపిన యేసు క్రీస్తును ఎరుగుటయే నిత్యజీవము.''

కనుక మనము తండ్రియ దేవుడు మరియు తన కుమారుడు యేసుక్రీస్తుని తెలిసి కొనవలెను. నిత్యజీవము ఈ విషయముపై ఆధారపడి యున్నది.

బైబిల్ చదువుట ద్వార కాక మరి యెట్లు దేవుడు మరియు ప్రభువైన యేసు క్రీస్తును గూర్చి తెలిసికొందుము? ఆయనే మన కిచ్చిన వాక్యము చదువుట ద్వార కాక దేవుని గూర్చి తెనిసికొనుట అసాధ్యము.

దేవుడు తానే ఇట్లనెను యెషయా 55:8-9 ''నా తలంపులు మీ తలంపుల వంటివి కావు మీ త్రోవలు నా త్రోవల వంటివి కావు ఇదే యెహోవా వాక్కు. ఆకాశములు భూమికిపైన ఎంత ఎత్తుగా ఉన్నవో మీ మార్గముల కంటె నా మార్గములు మీ తలంపుల కంటె నా తలంపులు అంత యెత్తుగా ఉన్నవి.''

## ఒక్క దేవుడు మరియు అందరికి తండ్రి

దేవుని గూర్చి బైబిల్ నుండి మనమేమి నేర్చుకొనగలము? అపొస్తులుడైన పౌలు తిమోతికి వ్రాయుచు ఆయనను గూర్చి ఇట్లు మాట్లాడుచున్నాడు. 1తిమోతి 6:15-16.''

''శ్రీమంతుడును అద్వితీయుడునగు సర్వాధిపతి యుక్తకాలముల యందు ఆ ప్రత్యక్షతను కనుపరచును. ఆ సర్వాధిపతి రాజులకు రాజును ప్రభువులకు ప్రభువై యున్నాడు సమీపింపరాని తేజస్సులో ఆయన మాత్రమే వసించుచు అమరత్వముగలవాడై యున్నాడు. మనుష్యులలో ఎవడును ఆయనను చూడలేదు, ఎవడును చూడ నేరడు. ఆయనకు ఘనతయు శాశ్వతమైన ప్రభావమును కలిగి యుండును గాక''

ఒకవేళ బైబిల్ దేవుని పరిశుద్ధతను గూర్చి మరియు శక్తిని గూర్చి చెప్పి యున్నట్లయితే మనము తప్పక ఆయనకు భయపడవలెను; కాని ఆయనను ప్రేమించుట మనకు కష్టతరముగా నుండును. కాని దేవుడు ఆయన దయామయుడు మరియు కనికరము కలవాడని కనపరచి యున్నాడు.

మోషే ఇశ్రాయేలు జనాంగమును అడవులలో నుండి నడిపించునప్పుడు, తను ఎదుర్కొనవలసిన కష్టములను చూచి అధైర్యపడి, అవి ఎదుర్కొనుటకు సహాయము చేయుమని దేవునికి ఇట్లు ప్రార్థించెను. నిర్గమకాండము 33:18 "దయచేసి నీ మహిమను నాకు చూపుమనగా" దీనిని గూర్చి నిర్గమకాండము 33:17–23లో చదువగలము. మరియు 34వ అధ్యాయము 6-7లో దేవుడు మోషేకు తన్నుతాను బయలు పరచుకొనుట చూచెదము.

"అతని యెదుట యెహోవా అతని దాటి వెళ్లుచు యెహోవా కనికరము, దయ దీర్ఘశాంతము, విస్తారమైన కృపా సత్యములుగల దేవుడైన యెహోవా" మనము దేవుని మంచితనమును గూర్చి తలంచునప్పుడు, మనము స్తోత్ర రచయితతో కలసి ఇట్లనెదము "కీర్తనలు 103:1" "నా ప్రాణమా యెహోవాను సన్నుతించుము నా అంతరంగమున నున్న సమస్తమా ఆయన పరిశుద్ధ నామమును సన్నుతించుము.

## దేవుని కుమారుడు

మొట్ట మొదటి నుండి దేవుడు తన కుమారుని మనకు రక్షకునిగా నుండుటకై పంప నుద్దేశించి యున్నాడు. పాత నిబంధనలో యేసుని గూర్చి చాల ప్రవచనములు కలవు. ఉదాహరణకు యెషయా 7:14లో మనము చదివినట్లు "ఆలకించుడి, కన్యక గర్భవతియై కుమారుని కని అతనికి ఇమ్మానుయేలను పేరు పెట్టును." ఇమ్మానుయేలు అనగా "దేవుడు మనకు తోడై యున్నాడు" మరియు ఇచ్చట దేవుడు తన కుమారుని పంపెదనని ప్రమాణము చేయుచున్నాడు.

ఆలాగుననే అది నెరవేర్చబడి యున్నది. అపొస్తులుడైన పౌలు చెప్పునట్లు "గలతీయులకు 4:4–5"

"అయితే కాలము పరిపూర్ణమైనప్పుడు దేవుడు తన కుమారుని పంపెను. ఆయన స్త్రీ యందు పుట్టి మనము దత్త పుత్రులము కావలెనని ధర్మశాస్త్రమునకు లోబడి యున్న వారిని విమోచించుటకై ధర్మశాస్త్రమునకు లోబడిన వాడాయెను."

ఆయన పుట్టక ముందు తన తల్లితో దూత ఇట్లనెను "లూకా 1:35" దూత పరిశుద్ధాత్మ నీ మీదికి వచ్చును, సర్వోన్నతుని శక్తి నిన్ను కమ్ముకొనును గనుక పుట్ట బోవు శిశువు పరిశుద్ధుడై దేవుని కుమారుడనబడును."

యేసు తన పని (బోధించుట) ప్రారంభించకముందు, యొర్దాను నదిలో బాప్తిస్మము పొందెను. ఈ సమయమునందు దేవుడు తన పరిశుద్ధాత్మను ఆయన కిచ్చెను. దాని అర్థము అతడు అంతులేని శక్తి కలిగి యున్నాడు మరియు ఆయనతో దేవుడిట్లనెను "మార్కు 1:11" "నీవు నా ప్రియ కుమారుడవు, నీ యందు నేనానందించు చున్నానని యొక శబ్దము ఆకాశము నుండి వచ్చెను."

## క్రీస్తు యొక్క సహజ లక్షణము

యేసు ఒక స్త్రీ గర్భమున పుట్టినందున, ఆయనకు మనవలెనే సహజ గుణము ఉండెను "హెబ్రీ 2:17లో మనము గమనించెదము. "అన్ని విషయములలో ఆయన తన సహోదరుల వంటివాడు కావలసివచ్చెను."

యేసు పునరుత్థానమునకు ముందు వరకు మనవలెనే యుండెను. పునరుత్థానము తరువాత ఆయనకు శక్తిగల దైవరూప మీయబడినది.

యేసు దేవుని కుమారుడగుటచే ఆయన బలహీనమగు మానవ శరీరము ధరించి యున్నప్పుడు కూడ తన శీలము లోపము లేనిదిగా నుండెను.

## తప్పుటుద్దేశము

చాల మంది దేవుని గూర్చి చెప్పుచున్న బైబిల్‌ను అలక్ష్యము చేసి యున్నారు. మరియు వారు "త్రిత్వము" అను దానిని నమ్ముటకు ఆరంభించి యున్నారు. వారు దేవుడు మూడు రూపములు కలిగి యున్నాడని చెప్పుచున్నారు. తండ్రి కుమారుడు మరియు పరిశుద్ధాత్మ. (మనము పరిశుద్ధాత్మను గూర్చి తరువాత పాఠము నందు ఇంకా వివరముగా చూచెదము).

"త్రిత్వము" కుమారుడైన దేవుడు" అను పదములు బైబిల్ నందు ఎచ్చటను వ్రాయబడలేదు. అలాగుననే ఈ ఉద్దేశమంతయు బైబిల్ బోధలకు వ్యతిరేకముగా నున్నది. అలాగుననే కుమారుడెప్పుడు తన తండ్రితో సమానుడుగా నుండలేదు, కనుక యేసు ఎన్నటికిని దేవునితో సమానునిగా నుండలేదు, అలాగని ఆయన ఎప్పుడు వాదించ లేదు, కాని అన్ని విషయములలో తన తండ్రిపై ఆధారపడి యున్నాడు. ఆయన ఇట్లనెను "యోహాను 5:19" "తండ్రి యేది చేయుట కుమారుడు చూచునో, అదే కాని తనంతట తాను ఏదియు చేయనేరడు; ఆయన వేటిని చేయునో వాటినే కుమారుడు ఆలాగే చేయును."

యేసు ఒకసారి అనినది నిజమే "యోహాను 10:30" "నేనును తండ్రియును ఏకమై యున్నామని" కాని మనము కూడ ఒక మనిషితో అన్ని విధముల ఏకీభవించినచో ఆ మనిషే అని చెప్పుటకు ఆస్కారమున్నది.

ఈ సందర్భ ప్రకారము యేసు కూడ తన శిష్యులతో ఏకీభవించియుండెను. ఎందు కనగా ఆయన యోహాను 17:21లో "తండ్రీ, నాయందు నీవును నీయందు నేనును ఉన్నలాగున వారును మనయందు ఏకమై యుండవలెనని వారి కొరకు ఇట్లు ప్రార్థించెను."

1కొరంథి 15:24–28 తిప్పి చదువుము. మరి ముఖ్యముగా 28వ వచనమును గమనించుము. ''మరియు సమస్తమును ఆయనకు లోపరచబడినప్పుడు దేవుడు సర్వములో సర్వమగు నిమిత్తము కుమారుడు తనకు సమస్తమును లోపరచిన దేవునికి తానే లోబడును.''

1000 సం॥లు భూమిపై ఆయన రాజ్యము పాలించిన తరువాత చివరకు యేసు కూడ తండ్రికి లోబడును మరియు దేవుడు సర్వములో సర్వమగును అని ఈ వాక్యము మనకు చెప్పుచున్నది.

## త్రిత్వమునందు విశ్వాసము ఎచ్చట నుండి వచ్చినది?

మొట్ట మొదటి క్రైస్తవులు త్రిత్వమునందు విశ్వసించ లేదు. బైబిల్ ఏమి చెప్పినదో వారు అదే నమ్మి యుండిరి. అదేమనగా ''1తిమోతి 2:5'' "దేవుడొక్కడే దేవునికిని, నరులకును మధ్యవర్తియు ఒక్కడే; ఆయన క్రీస్తుయేసను నరుడు.''

క్రీస్తు పుట్టి 300 సం॥ల తరువాత కాని క్రైస్తవులు త్రిత్వమును నమ్ముట నారంభించలేదు. మరియు ఈ నమ్మిక బైబిల్‌పై ఆధారపడిలేదు, కాని నిజమైన దేవుని ఎరుగనటువంటి గ్రీకు పూర్వికుల ఉద్దేశములపై ఆధారపడి యున్నది.

## ఆరంభములో క్రైస్తవుల యొక్క నిజమైన విశ్వాసము

అపోస్తుల విశ్వాస ప్రమాణములో క్రీస్తు పరలోకమునకు వెళ్ళిన దాదాపు 100 సం॥లకు ఒక దగ్గర చేర్చబడి మొదటి క్రైస్తవుల నమ్మకములను ప్రారంభించినది మనము చదివెదము.

పరలోక, భూలోకములను సృష్టించిన సర్వ శక్తిగల తండ్రియైన దేవుని నేను నమ్ముచున్నాను. ''మరియు పరిశుద్ధాత్మ వలన గర్భము ధరించి కన్యయైన మరియకు పుట్టిన, తన కుమారుడు మన ప్రభువైన యేసుక్రీస్తునందు నమ్ముచున్నాను.'' ఇది బైబిల్ మనకు నేర్పు నిజమైన వాక్యము.

## సారాంశము

1. ఒక్కడే దేవుడు కలడు.
2. దేవుడు "త్రీ-ఇన్-వన్ కాదు. త్రిత్వమును గూర్చి చెప్పు సిద్ధాంతము బైబిల్ నందు లేదు.
3. యేసుక్రీస్తు దేవుడు కాదు, ఆయన దేవుని కుమారుడు.
4. యేసు ఒక మానవుడు, కాని ఆయన మానవులందరి కన్న గొప్ప మానవుడు.
5. ఆయన జన్మ అద్భుతమైనది ఎందుకనగా ఆయన తల్లి కన్య, ఆయన ఏకైక తండ్రి సర్వ శక్తిగల దేవుడు.

**Published by: The Christadelphians, G. P. O. Box 159, Hyderabad-1.**

# 5వ ప్రశ్నల పత్రము

# 13 — 15వ. పాఠము వరకు

13వ పాఠమును గూర్చిన ప్రశ్నలు

1. యేసు తిరిగి వచ్చినప్పుడు మృతులలోని వారిని లేపును, అను విషయమై సూచించుటకై బైబిల్ నుండి ఒక వాక్యము వ్రాయుము?

2. మొట్ట మొదట క్రైస్తవులు మరణమును గూర్చి "నిద్రించుట" అని ఎందుకు అని యున్నారు?

3. పునరుత్థానము మరియు తీర్పు తరువాత నీతిమంతుల పని ఏమి?

14వ పాఠము గూర్చిన ప్రశ్నలు

1. తీర్పు తీర్చబడు ఒక దినము కలదని సూచించుటకుగాను బైబిల్ నుండి ఒక వాక్యము వ్రాయుము?

2. ఆ తీర్పు దినము ఎప్పుడు?

3. ఎవరు తీర్పు నొందెదరు?

15వ పాఠమును గూర్చిన ప్రశ్నలు

1. మనము దేవుని ఎట్లు ఎరుగుదుము?

2. యేసు దేవుని కుమారుడని మనము అర్థము చేసుకొనుట ఎట్లు?

3. యేసు కన్న దేవుడు గొప్పవాడని సూచించుటకుగాను బైబిల్ నుండి ఒక వాక్యము వ్రాయుము?

# 16 వ పాఠము

## దేవుని పరిశుద్ధాత్మ

వార పఠనములు — నిర్గమ 1–6 అధ్యాయం
1 పేతురు 4–5 అధ్యాయం

పాఠమునకు సంబంధించిన పఠనములు — కీర్తనలు 51వ అధ్యాయం

## కొలవజాలనటువంటి శక్తి

"సృష్టి ఆరంభములో దేవుడు పరలోక, భూలోకములను సృష్టించెను." ఒక ఇల్లు కట్టవలెనన్న దాని కొరాకై చేయవలసిన పనులన్ని ఒకసారి ఆలోచించుము. దాని కొరకు తయారు చేయవలసినవి మరియు పటములు మొదలగునవి నిర్మాణము కొరకై కావలసిన వివిధ రంగములోని నిపుణులందరు కలసి ఒక దగ్గర పని చేయుటను గూర్చి ఆలోచించుము. ఇది ఎంత ఆలోచన మరియు బలమును తీసుకొనును.

మరి పరలోక భూలోకమును సృష్టించవలెనన్న ఇంకెంత ఆలోచన మరియు శక్తి తీసుకొని యుండవచ్చును? ఈ గొప్ప పని కొరకు శక్తి ఎక్కడ నుండి వచ్చినది? కీర్తనలలో మనకు ఈలాగు చెప్పబడినది.

"కీర్తనలు 33:6 మరియు 9 వచనములు" "యెహోవా వాక్కు చేత ఆకాశములు కలిగెను. ఆయన నోటి ఊపిరి చేత వాటి సర్వ సమూహము కలిగెను—ఆయన మాట సెలవియ్యగా దాని ప్రకారమాయెను. ఆయన ఆజ్ఞాపింపగానే కార్యము సిద్ధ పరచబడెను."

## దేవుని యొక్క ఆత్మ

బైబిల్ నందు, దేవుని శక్తి, ఆయన ఉద్దేశములను నెరవేర్చుటను ఆయన "ఆత్మ" అని అనబడుచున్నది. ఆదికాండము 1:2, "దేవుని ఆత్మ జలములపైన అల్లాడుచుండెను" లో మనము చదివెదము. మరియు యోబు 26:13 "ఆయన ఊపిరి విడువగా ఆకాశ విశాలములకు అందము వచ్చును."

బైబిల్ గ్రంథమును వ్రాసిన మనుష్యుల మనసులను నడిపించుటకు కూడ దేవుని శక్తి ఉపయోగించబడినది. వారు వారి స్వంత తలంపులను వ్రాయలేదు కాని దేవుని మాటలను వ్రాయుటకై వారు ఆయనచే ఉపయోగింపబడిరి. II పేతురు 1:21లో మనము చదివెదము.

"ఏలయనగా ప్రవచనము ఎప్పుడును మనుష్యుని ఇచ్ఛను బట్టి కలుగలేదు గాని మనుష్యులు పరిశుద్ధాత్మ వలన ప్రేరేపింపబడినవారై దేవుని మూలముగా పలికిరి.'' (మనము ''ప్రవచనము"ను గూర్చి మాట్లాడునప్పుడు సాధారణంగా రానున్న కాలములో జరుగు విషయములను గూర్చి తెలుపుట అని తలంచెదము. కాని బైబిల్ నందు ''ప్రవచనము'' అనుమాటకు అర్థము దేవుని మాటలను గూర్చి మాట్లాడుట అవి వర్తమాన భూత భవిష్యత్ కాలము లేపైనప్పటికిని వాటిని గూర్చి మాట్లాడుటయే)

పేతురు మాటలలో మీరు గమనించి యుండవచ్చును దేవుని ఆత్మ ఆయన "పరిశుద్ధాత్మ'' అని పిలువబడుచున్నది. ''పరిశుద్ధి'' అను మాటకు అర్థము ఒక ముఖ్య ఉద్దేశమునకై ''వేరుగా నుంచబడుట" (బైబిల్ నందు "హోలి గోస్ట్'' అని చదువు చున్నాము కాని గ్రీకు పదము నుండి ''గోస్ట్'' అని అనువదింపబడి, అది మరి కొన్ని స్థలములలో ''ఆత్మ'' అని అనువదింపబడినందున మరియు ఈ గోస్ట్ అను పదమును సులువుగా అపార్థము చేసుకొనుటకు ఆస్కారము కలందులకు ఈ దేవుని మహాశక్తిని ''పరిశుద్ధాత్మ'' అని సంబోధించుట బహుశ మేలగును).

## పరిశుద్ధాత్మ మరియు ప్రభువైన యేసుక్రీస్తు

ప్రభువైన యేసు జన్మమును గూర్చి తెచ్చినది ఆ పరిశుద్ధాత్మయే, కనుక దేవదూత ద్వార మరియకు ఇట్లు చెప్పబడెను. "లూకా 1:35'' ''దూత పరిశుద్ధాత్మ నీ మీదికి వచ్చును, సర్వోన్నతుని శక్తి నిన్ను కమ్ముకొనును గనుక పుట్టబోవు శిశువు పరిశుద్ధుడై దేవుని కుమారుడనబడును.''

ఇచ్చట ''పరిశుద్ధాత్మ'' మరియు ''సర్వోన్నతుని శక్తి" ఒకటేనని మీరు చూచెదరు.

యొర్దానులో ఆయన బాప్తిస్మ సమయమందు యేసునకు అంతులేని పరిశుద్ధాత్మ అనుగ్రహింపబడెను. "ఏలయనగా దేవుడు తాను పంపిన వానికి కొలత లేకుండ ఆత్మ ననుగ్రహించును గనుక ఆయన దేవుని మాటలే పలుకును.''

శక్తి అంతయు యేసున కివ్వబడెను. పాత మరియు క్రొత్త నిబంధన నాటి వేరే మనుష్యులకు దేవుడు యేసునకిచ్చినటువంటి శక్తిని పొందుటకు మరి యే మనుష్యుడును అర్హత గలిగి యుండలేదు.

## శిష్యులకు పరిశుద్ధాత్మను గూర్చిన వాగ్దానము

యేసు తన పన్నెండుగురు శిష్యులతో ఆయన వారి యొద్ద నుండి వెళ్ళిన పిదప వారికి కూడ పరిశుద్ధాత్మ అనుగ్రహింపబడునని వాగ్దానము చేసెను. యోహాను 14:25-26 "నేను మీ యొద్ద ఉండగానే ఈ మాటలు మీతో చెప్పితిని ఆదరణకర్త, అనగా తండ్రి నా నామమున పంపబోవు పరిశుద్ధాత్మ సమస్తమును మీకు బోధించి నేను మీతో చెప్పిన. సంగతులన్నిటిని మీకు జ్ఞాపకము చేయును." లో ఆయన ఇట్లనెను.

ఇచ్చట యేసు పరిశుద్ధాత్మ అనగా ఒక మనిషి అన్నట్లు మాట్లాడుచున్నాడు. మరియు కొందరు మనుష్యులు నిజంగానే అది ఒక మనిషి—దేవుడు అని తలంచెదరు. కాని మనము బైబిల్ నందు పరిశుద్ధాత్మ అనగా దేవుని శక్తి అని అది వరకే స్పష్టముగా చూచియున్నాము; కనుక ఈ తలంపు సరియైనది కాదని మనకు తెలుసు. మరి ఎందుకు కొన్ని స్థలములలో యేసు పరిశుద్ధాత్మ ఒక మనిషన్నట్లుగా మాట్లాడి యున్నాడు. 65వ కీర్తన తీసి 13వ వచనము చదువుము అది ఇట్లనుచున్నది. "కీర్తనలు 65:13"

పచ్చిక పట్లు మందలను వస్త్రమువలె ధరించియున్నవి, లోయలు సస్యములతో కప్పబడియున్నవి, అన్నియు సంతోష ధ్వని చేయుచున్నవి, అన్నియు గానము చేయుచున్నవి."

మనము ఇది చదువు చున్నప్పుడు, లోయలో పంటకు వచ్చిన కంకులు ఎత్తుగా నిలిచి యున్నట్లుగా ఒక చక్కని చిత్రమును ఇది మన కిచ్చుచున్నది. కాని మనము ఒక క్షణము వరకు లోయ అరచుచు పాడుట అనేది ఊహించలేము. అది రచయిత ఆ చిత్రమును వివరించు పద్ధతి.

కనుక యేసు పరిశుద్ధాత్మ ఒక మనిషిలాగ ఇది అది చేయుచున్నట్లుగా మాట్లాడి నప్పుడు ఆయన ఈ ఆత్మ లేక దేవుని శక్తి ఎంత నిజమైనదో మనకు తెలియచేయు చున్నాడు.

## శిష్యులపై ఆత్మ వచ్చుట

యేసు పరలోకమునకు వెళ్ళక మునుపు తన శిష్యులకు ఆత్మ శక్తిని గూర్చి వాగ్దానము చేసినట్లు మనము చూచియున్నాము. వారిలో యెరూషలేములో వుండమని చెప్పియున్నాడు. మరియు "నా వలన వినిన తండ్రి యొక్క వాగ్దానము కొరకు కని పెట్టుడి." అపొస్తులులకార్యములు 1:4" మరియు వారితో వాగ్దానము చేసెను. అదేమనగా వారు కొద్ది దినములలోగా మీరు పరిశుద్ధాత్మలో బాప్తిస్మము పొందెదరనెను"

అపొస్తులులకార్యము 2వ అధ్యాయములో శిష్యులు ఎలా వేచి యుండిరో ఎలా పరిశుద్ధాత్మ వారి యొద్దకు వచ్చినదో మనము చదివెదము. 1–3 వచనములు చదువుము ఆత్మ గొప్ప శబ్దముతో వచ్చియున్నది.

''అప్పుడు వేగముగా వీచు బలమైన గాలి వంటి ఒక ధ్వని'' వారు కూడి యున్న గృహమును కదిలింప చేసినది. అగ్ని జ్వాలల వంటి నాలుకలు ఒక్కొరిపై కనబడినవి. వారికి పరిశుద్ధాత్మ అనుగ్రహింపబడెను అనుటకు ఇది యొక చిహ్నము అప్పటి నుండి యేసు వారికి వాగ్దానము చేసిన ప్రకారము వారు బహు అద్భుత క్రియలు చేయసాగిరి.

## మనపై ఆత్మ వచ్చును

బైబిల్ గ్రంథమును వ్రాసినవారు, పరిశుద్ధాత్మ శక్తి వలననే ఆలాగు చేసి యున్నారని మనము చూచియున్నాము. ఇంతేకాక, యేసు ఒకసారి ఇట్లనెను. యోహాను 6:63 ''నేను మీతో చెప్పియున్న మాటలు ఆత్మయు జీవమునై యున్నవి.''

దేవుని వాక్యమును మనము చదువునప్పుడు దేవుని ఆత్మను మనము అందుకొను చున్నట్లుండును. ఇది మనము దేవునికి మరి యెక్కువ ఇష్టులముగా ఎదుగుటకు సహాయము చేయుచు మన జీవితములలో గొప్ప మార్పు కలుగ చేయవచ్చును.

కనుక మనము దేవుని వాక్యమును శ్రద్ధతోను ప్రార్థన పూర్వకముగాను, పేతురు తన మొదటి పత్రికలో వ్రాసిన మాటలను జ్ఞాపకము చేసికొనుచు చదువుదము. 1 పేతురు 2:2" క్రొత్తగా జన్మించిన శిశువులను పోలినవారై నిర్మలమైన వాక్యమను పాల వలన రక్షణ విషయములో ఎదుగు నిమిత్తము"

## పరిశుద్ధాత్మను గూర్చి మనమేమి నేర్చుకొనియున్నాము?

1. పరిశుద్ధాత్మ దేవుని శక్తియై యున్నది.
2. పరిశుద్ధాత్మ శక్తి చేతనే బైబిల్ గ్రంథము వ్రాయబడి యున్నది.
3. పరిశుద్ధాత్మ శక్తి వలననే యేసు జన్మించెను.
4. దేవుని ప్రవక్తలందరు ఒక పరిమితిలో ఆయన ఆత్మను కలిగియుండిరి, కాని యేసునకు అది "పరిమితి లేకుండ" ఇవ్వబడెను.
5. యేసు పరలోకమునకు వెళ్ళిన తరువాత, ఆయన శిష్యులకు పరిశుద్ధాత్మ అనుగ్రహింపబడెను.

Published by: The Christadelphians, G. P. O. Box 159, Hyderabad-1.

# 17వ పాఠము

## పరిశుద్ధాత్మ వరములు

వార పఠనములు — నిర్గమ 7–14 అధ్యాయం
మలాకి 1–2 అధ్యాయం

పాఠమునకు సంబంధించిన పఠనములు — ఎఫెసీ 4వ అధ్యాయం
1కొరంథి 14వ అధ్యాయం

యేసు తన శిష్యులతో వారికి పరిశుద్ధాత్మ అనుగ్రహింపబడునని వాగ్దానము చేసి యున్నాడు. ఆయన వారితో ఇట్లనెను ''మార్కు 16:17-18'' ''నమ్మిన వారి వలన ఈ సూచక క్రియలు కనబడును. ఏవనగా నా నామమున దయ్యములను వెళ్లగొట్టుదురు. క్రొత్త భాషలు మాటలాడుదురు, పాములను ఎత్తి పట్టుకొందురు, మరణకరమైన దేది త్రాగినను అది వారికి హాని చేయదు. రోగుల మీద చేతులుంచినప్పుడు వారు స్వస్థత నొందుదురని వారితో చెప్పెను."

ఈ వాగ్దానములు శిష్యులకు ఎందుకు చేయబడినవి?

## శిష్యులకు ఇవ్వబడిన వర్తమానము దేవుని యొద్ద నుండి వచ్చినదని వారు నిరూపించియున్నారు

యేసు సిలువ వేయబడి యున్నాడు, దేవుడు ఆయనను మృతులలో నుండి లేవనెత్తి యున్నాడు. తన చిన్న శిష్య బృందమును "మరియు మీరు సర్వలోకమునకు వెళ్లి సర్వ సృష్టికి సువార్తను ప్రకటించుడి" మార్కు 16:15, వదలి ఆయన పరలోకమునకు వెళ్ళియున్నాడు.

అది ఒక పెద్దపని మనుష్యులు వారి మాట విందురా? ఒక మనుష్యుడు చనిపోయి మూడు దినముల తరువాత సజీవునిగా లేచుట అను కథను అసలు వారెవ్వరు నమ్మరు.

కనుక అద్భుత క్రియలు చేయుటకై శిష్యులకు శక్తి అనుగ్రహించబడెను. వీరు ఇచ్చు వర్తమానము దేవుని వద్ద నుండి వచ్చినది అనుటకు ఇది చిహ్నము. పెంతెకోస్తు (ఈ నాడు మనము వింట్ సన్ అని పిలుచుచున్నాము) దినమందు ఎన్నడు నేర్వనటు

వంటి, మరియు దేవుని శక్తి లేనిచో మాట్లాడ జాలనటువంటి భాషలలో యూదులకు ఎట్లు బోధించిరో మనము చదివెదము. ఇదే "భాషలలో మాట్లాడుట" అనబడియున్నది. అందుకే ప్రజలు దిగ్భ్రమ చెందిరి, మరి అందుకే వారు వారి మాటలను వినిరి.

సంఘమును సరిగా నడిపించుటకు ఆత్మ వరములు సహాయపడినవి.

పెంతెకోస్తు దినమున బోధించుటకు ఫలితముగా, 3000 మంది ఆడ, మగవారు శిష్యులతో చేరి క్రైస్తవులుగా మారిరి. (అపోస్తులకార్యములు 2:41) అలాగున క్రైస్తవ సంఘము మంచిగా ప్రారంభించబడినది.

కాని ఆ సమయమున వుండు కష్టములను వూహించండి. అంత పెద్ద క్రైస్తవ కుటుంబమును నడిపించుటకును మరియు వారికి బోధించుటకు మరియు వారు చేయవలసిన ఏర్పాట్లను గూర్చి వారికి సలహా నిచ్చుటకు వారికి ఎవరైన కావలెను. క్రొత్త నిబంధన నుండి వారు నేర్చుకొనలేక పోయిరి ఎందుకనగా అది అప్పటికి ఇంకా వ్రాయబడలేదు.

కనుక అపొస్తుల వర్తమానములోని సత్యమును నమ్మక బయట నున్న వారిని నమ్మించుటకే కాక, నూతన క్రైస్తవులకు బోధించుటలో సహాయపడి మరియు మొదటి సంఘములను క్రమముగా నిర్మించుటకుగాను ఈ ఆత్మ వరములు పంపబడినవి.

ఆ వరము లే వరములు?

1కొరంథి 12:22 లో అపొస్తులుడైన పౌలు ఎట్లు సంఘములోని వివిధ జనములు వివిధ వరములు కలిగి యున్నారో, మరియు ఒక్కొక్కరు వేరే వారికి మేలు కలుగునట్లు ఎట్లు పని చేయవలెనో చూపుచున్నాడు. ఆ తరువాత 28–29 వచనములలో ఆ వరముల జాబితాను ఇచ్చియున్నాడు "1కొరంథి 12:28."

"మరియు దేవుడు సంఘములో మొదట కొందరిని అపొస్తులులుగాను, పిమ్మట కొందరిని ప్రవక్తలుగాను, పిమ్మట కొందరిని బోధకులుగాను, అటు పిమ్మట కొందరిని అద్భుతములు చేయువారినిగాను, తరువాత కొందరిని స్వస్థపరచు కృపా వరములు గల వారినిగాను కొందరిని ఉపకారము చేయువారినిగాను, కొందరిని ప్రభుత్వములు చేయు వారినిగాను, కొందరిని నానా భాషలు మాటలాడు వారినిగాను నియమించెను.'' మొదటి మూడు వరములు బహు ముఖ్యమైనవి. నూతన క్రైస్తవులకు నేర్పించుటకొరకైనవి.

వరముల ముగింపు

నూతన క్రైస్తవుల దినములలో క్రొత్త నిబంధన లేకుండెనని మనమంతక ముందే చూచియున్నాము. ఆ సమయమున అది వ్రాయబడలేదు; ఈ వరములు అంతగా అవసరమగుటకు అది ఒక కారణమని సూచించి యున్నాము. యేసుప్రభు జీవితమును

గూర్చి మనము చదువ వచ్చును, మరియు అపొస్తలుల పత్రికలను మనము చదువ వచ్చును. కాని వారికి వ్రాత పూర్వకముగా ఎట్టి పుస్తకము లేకుండెను, కనుక ఆత్మ వరములు కలిగియున్న అపొస్తలులు, ప్రవక్తలు మరియు బోధకులు మొదటి సంఘములకు బహు ముఖ్యమగు సహాయకులుగా నుండిరి.

క్రొత్త నిబంధన వ్రాయుట ముగిసేసరికి, దేవుని వద్ద నుండి వచ్చు ఈ ప్రత్యేక సహాయము అవసరము లేకుండ పోయెను. క్రైస్తవులు తెలుసుకోవలసిన దంతయు వారి కొరకు బైబిల్ గ్రంథము నందు వ్రాయబడి యున్నది. కనుక ఆత్మ వరములన్నియు తిరిగి తీసికొనబడినవి.

అపొస్తలుడైన పౌలు ఇది జరుగునని ముందే చెప్పియున్నాడు. 1కొరంథి 13:8లో మనము చదివెదము.

"1కొరంథి 13:8" ప్రేమ శాశ్వత కాలముండును. ప్రవచనములైనను నిరర్థకము లగును భాషలైనను నిలిచి పోవును జ్ఞానమైనను నిరర్థకమగును."

సరిగ్గా క్రొత్త నిబంధన వ్రాయుట ముగియగానే హటాత్తుగా ఈ వరములు వారి వద్ద నుండి తీసివేయబడలేదని మనకు తెలియుచున్నది. కాని కాలము గడచిన కొలది ఈ వరములు కలిగి యున్నవారు మరణించిరి. మరి ఆ వరములు వారిని వెంబడించిన ఇతర క్రైస్తవులకు అందింపబడలేదు (లేక నేర్పబడలేదు.)

## ఈనాడు ఆ వరములను ఎవరైన కలిగి యున్నారా

అవును కొంత మంది ఈ ఆత్మ వరములు కలిగి యున్నామని చెప్పుదురు. మరి ముఖ్యముగా భాషలు మాట్లాడెదరని మరియు రోగులను స్వస్థపరచెదరని అందురు. దేవుని ఆత్మచేత అద్భుతములను చేతుమని అను ఇట్టి వారిని మనము ఎట్లు పరీక్షించగలము.

మనము మొట్ట మొదటిగా అపొస్తలుడైన పౌలు 1కొరంథి 13వ అధ్యాయములో, "వరములు" నిలిచిపోవు సమయము వచ్చునని చెప్పిన సంగతి గుర్తు తెచ్చుకొనవలెను. ఒకవేళ ఈ సమయము క్రొత్త నిబంధన ముగియునప్పటికిని ప్రారంభమవకపోయిన యెడల, మరియెప్పుడు ప్రారంభమగును? నిశ్చయముగా రానున్న రాజ్యములో మాత్రమే కాదు, ఎందుకనగా ఎన్నడు ఎరుగని వాటి కన్న ఎక్కువ వరములు ఆ సమయ ముందుండును. (అసలు పరిశుద్ధాత్మ వరములు "రానున్న ప్రపంచ శక్తులు" అని పిలువబడుచున్నవి, మరి ఆరంభములోని శిష్యులు ఈ వరముల యొక్క "మొదటి ఫలము"లను కలిగి యుండిరి.

రెండవదిగా, మనము ఈ పరిశుద్ధాత్మ వరములు నిజ విశ్వాస సంఘములకు సహాయము చేయుటకై ఇవ్వబడెనని గుర్తించవలెను. నిజమైన విశ్వాస సంఘము దేవుని వాక్యమును నమ్మి దానిని ఇతరులకు బోధించును. ఈనాడు ఈ శక్తులు కలవని చెప్పు వారిలో చాల మంది—అందరుకాక పోయినప్పటికిని—దేవుని వాక్యములో చెప్పినటువంటి సంగతులు కూడ బోధింతురు. కనుక మనము ఇట్టి వాదములను నిరాకరించవలెను.

మూడవదిగా, మనము ఈ అద్భుతములని చెప్పబడు వాటిని చాల చూచి ఉద్రిక్తులము కాలేదని ఒప్పుకొనవలసి యున్నది. చాల స్వస్థతలు త్వరలో అసలు స్వస్థత కాలేదని తెలియుచున్నది. మరి కొన్ని విజ్ఞాన శాస్త్రి సంబంధముగా వివరించ బడుచున్నవి. వశీకరణ చేయువారు కూడ ఇట్టి ఫలితములను పొందగలరు.

ఎవరైతే బైబిల్ నందు వ్రాయబడిన దంతయు నమ్మెదరో వారు ఈ ఆత్మ వరములు ఇప్పుడు కలవని వాదించరు. ఎందుకనగా క్రొత్త నిబంధన వ్రాయుట ముగియు సమయమునకు ఈ వరములు ఉండకుండునని వారికి తెలుసు.

చివరిగా, అయినను ఇంకొకసారి జ్ఞాపకమునకు తెచ్చుట ఏమనగా మనము బైబిల్ గ్రంథము చదువునప్పుడు మనము నిజమైన జ్ఞానములో దేవుని ఆత్మను అందుకొను చున్నాము. ఒకవేళ మనము రక్షించబడవలెనన్న మనకు అనుగ్రహించబడిన ఈ మహా గొప్ప వరము యొక్క విలువను మనము తెలిసికొంటిమని మనకు వీలైనంత ఎక్కువ సార్లు చదువుట ద్వారను మరియు చదువుటయేగాక దానిని గ్రహించి దాని ప్రకారము నడచుకొనుట ద్వార చూపింతము.

సారాంశము

1. తొలి క్రైస్తవులకు పరిశుద్ధాత్మ వరము లనుగ్రహింపబడెను.
2. అవి రెండు ఉద్దేశములకై ఇవ్వబడినవి.
    అ) అవిశ్వాసులకు గుర్తుగా నుండుటకు
    ఆ) తొలి సంఘము నిర్మించుటలో సహాయముగా నుండుటకు
3. అవి నూతన నిబంధన వ్రాయుట ముగియునంత వరకే ఇవ్వబడెను ఆ తరువాత అవి "అదృశ్య" మవ్వవలసినవి.
4. ఆ తరువాత ఎవ్వరూను పరిశుద్ధాత్మ శక్తిచేత అద్భుత కార్యములు చేయలేక పోయిరి.
5. ఈనాడు అద్భుతములు చేతుము అని వాదించువారు బహుశా వశీకరణ చేయువారి లాగున చిత్రమైన శక్తిని కలిగి యుండవచ్చును. కాని ఇది పరిశుద్ధాత్మ శక్తి మాత్రము కాదు.

Published by: The Christadelphians, G. P. O. Box 159, Hyderabad-1.

# 18వ పాఠము

## సిలువ

వార పఠనములు - నిర్గమ 15–20 అధ్యాయం
మలాకి 3–4 అధ్యాయం

పాఠమునకు సంబంధించిన పఠనములు కీర్తనలు 22వ అధ్యాయం
యెషయా 53వ అధ్యాయం

### ప్రభువైన యేసుక్రీస్తు శ్రమలను గూర్చిన ప్రవచనము

ప్రభువైన యేసు యొక్క శ్రమలను గూర్చి మనము సువార్తలలో చదువవచ్చును. మనము పాత నిబంధనలోని కొన్ని ప్రవచనములు కూడ చదివినట్లయిన మనకు ఇంకా స్పష్టమైన చిత్రము కనబడును.

22వ కీర్తన తీసి చూడుము. సిలువ వేయబడు సమయమున యేసునకు ఎట్లనిపించెనో మనము అర్థము చేసుకొనుటకు ఈ కీర్తన సహాయపడు చున్నది. ''కీర్తనలు 22:6-8'' "నేను నరుడను కాను నేను పురుగును నరులచేత నిందింపబడిన వాడను ప్రజలచేత తృణీకరింపబడిన వాడను నన్ను చూచు వారందరు పెదవులు విరిచి తల ఆడించుచు నన్ను అపహసించుచున్నారు. యెహోవా మీద నీ భారము మోపుము ఆయన వానిని విడిపించునేమో వాడు ఆయనకు ఇష్టుడు గదా ఆయన వానిని తప్పించునేమో అందురు.''

బాధ మాత్రమే కాదు, కాని సిలువ వేయబడుట వలన కలుగు సిగ్గు చేతనైన బరువు కూడ మోపబడియున్నది. ఈ కీర్తన బహు జాగ్రత్తగా చదువుము. యేసు మన కొరకై ఏమి అనుభవించెనో మనము గ్రహించుటకై ఈ మాటల కన్నా బహుశా బైబిల్ నందలి మరి యే మాటలు కూడ మనకు సహాయము చేయవు. మరల 15-16 వచనము చూడుము ''కీర్తనలు 22:15-16''

''నా బలము ఎండిపోయి చిల్ల పెంకువలె ఆయెను, నా నాలుక నా దౌడను అంటుకొనియున్నది. నీవు నన్ను ప్రేతల భూమిలో పడవేసియున్నావు. కుక్కలు నన్ను చుట్టుకొనియున్నవి దుర్మార్గులు గుంపు కూడి నన్ను ఆవరించియున్నారు.'' వారు నా చేతులను నా పాదములను పొడిచియున్నారు."

## యేసు అంతగా ఎందుకు శ్రమ నొందవలసి వచ్చినది?

యేసు ఆ సిలువపై వ్రేలాడుటను గూర్చి మనము ఆలోచించుచుండగా, ఆయన ఎన్నడు ఏ పాపము చేయలేదు కాని ఎప్పుడు దేవునికి ప్రియమగు పనులే చేసి యున్నాడని గుర్తుకు తెచ్చుకొనునప్పుడు, ''యేసునకు ఈ రీతిగా ఎందుకు జరుగవలసియున్నది?" అని మనలను మనము ప్రశ్నించు కొందుము.

ఒక విషయము మాత్రము నిశ్చయము మానవుడు పాపముల నుండి రక్షింపబడ వలెనన్నచో అదొక్కటే మార్గముండెను. యేసు తన తండ్రికి మూడు సార్లు ప్రార్థించెను. "నీ చిత్తమైన యెడల ఈ గిన్నెను నా యొద్ద నుండి తొలగించుము" ''(అయినను నా చిత్తము కాదు నీ చిత్తమే నెరవేరనిమ్ము అని కలిపి చెప్పుటలో జాగ్రత్తగా వుండెను)'' వీలైనట్లయితే దేవుడు తన కుమారుని ఆ తీవ్రమైన బాధ నుండి తప్పించి యుండునని మనము నిశ్చయముగా నమ్మవచ్చును కాని అదొక్కటే మార్గముండెను.

## పాపమునకు విరుద్ధముగా యుద్ధము

కాని ఇంకనూ మనము ఆ సిలువపై అవమానము మరియు బాధ ఎందుకు? అని అడిగెదము. ఒక జవాబు ఏమనగా యేసు అచ్చట వ్రేలాడుటనూ చూచినప్పుడు. మానవ నైజమునకు గల అర్హత ఎట్టిది అని మనము చూచెదము.

అది వివరించుటకు మనము ప్రయత్నింతము. మనవలెనే యేసు కూడ ఒక మానవునిగా నుండెను; మరియు మనవలెనే ప్రతిసారి తప్పు చేయుటకును తప్పు పలుకుటకును శోధింపబడెను. మనము ఇట్లు చదివెదము ఆయన ''సమస్త విషయముల లోను మనవలెనే శోధింపబడినను, ఆయన పాపము లేనివాడుగా నుండెను" హెబ్రీయులకు 4:15"

మనవలెనే శోధింపబడెను కాని, మనలాగకాక, ఆయన ఎన్నడునూ శోధనకు లొంగలేదు. తనకుతాను ఎన్నడు లొంగిపోలేదు కాని ఎల్లప్పుడు దేవుడు ఆయనను ఏమి చేయగోరెనో చేసెను.

అయినప్పటికిని ఆయన మనలాంటి స్వభావము కలిగి యుండెను—ఆ స్వభావము నకు విరుద్ధముగా ఆయన ఎల్లప్పుడు పోరాడని యెడల, అది ఆయనను పాపములోనికి నడిపించి యుండును.

ఆదాముపై మరణ దండన విధించుట వలన, దేవుడు ఇట్లు చూపి యున్నాడు. ''పాపము వలన వచ్చు జీతము మరణము రోమా 6-23'' ఏ పాపములేని ఈ ఆదాము సంతానమగు యేసును చిత్రవధకు అప్పగించుట ద్వార మానవ స్వభావము ఎంత మంచి వైనప్పటికిని ఈ అవమానము మరియు చిత్రహింసకు తగినదే అని దేవుడు నిరూపించియున్నాడు.

అయినను యేసు శీలము ఎట్టి తప్పు లేనిదై యుండెను. ఆయన ఎన్నడు తలంపుల యందుగాని క్రియల యందుగాని పాపము చేయలేదు. ఇందువలననే, దేవుడు చెప్పినట్లు పాపము వలన వచ్చు జీతము మరణము. అను శాసనమును మీరకుండగనే యేసును తిరిగి సజీవునిగా లేవనెత్తెను, ఆలాగున దేవుడు యేసునకు ఒక నూతన స్వభావము ననుగ్రహించెను. ఆ స్వభావము పాపముచేత ఎప్పుడూ శోధించబడదు. మరియు అది ఎన్నటికిని మృతినొందదు.

## సిలువ ద్వార పాఠములు

సిలువపై యేసు మరణము వలన మనము స్వాభావికముగా ఎంతటి దుర్మార్గులమో దేవుడు మనకు చూపియున్నాదు. దేవుని కిష్టమగు జీవితము జీవించుటకు ప్రారంభించక ముందు మనమిది తెలుసుకొనవలెను.

కాని ఉద్రేకమును కలిగించెడి వేరే పాఠములు కలవు. ప్రభువైన యేసు అంగీకృతమగు బలి యాగముగా నుండెనను విషయము మనము బాగుగా ఆలోచించవలసి యున్నది. ఆయన ఏ లోపము లేని గొఱ్ఱె పిల్లవలె నుండెను, ఈ నిష్కల్మషమైన బలిని ఎవరైతే యేసుక్రీస్తు నందు "ఇదిగో లోక పాపమును మోసి కొనిపోవు దేవుని గొఱ్ఱెపిల్ల "యోహాను 1:29" విస్వసింతురో వారి అర్పణగా అంగీకరించుటకు దేవుడు సంసిద్ధునిగా నుండెను.

ఇది మరియొక ముఖ్యమైన పాఠము. మన యెడల దేవుని ప్రేమ ఎంతవరకు పోగలదో క్రీస్తు యొక్క సిలువ మనకు చూపుచున్నది. పౌలు ఈ రీతిగా చెప్పుచున్నాడు. ''రోమా 8:32''

తన సొంత కుమారుని అనుగ్రహించుటకు వెనుకతీయక మన అందరి కొరకు ఆయనను అప్పగించినవాడు ఆయనతో పాటు సమస్తమును మన కెందుకు అనుగ్రహింపడు?'' పౌలు 1కొరంథి 1:18లో చెప్పిన రీతిగా సిలువ మన జీవితమునకు మార్గము. ''సిలువను గూర్చిన వార్త నశించుచున్న వారికి వెఱ్ఱితనము గాని రక్షింపబడుచున్న మనకు దేవుని శక్తి.

## నూతన జీవితము

మనము ఆదాము యొక్క సంతతి వారము మరియు ఆదామువలె, దేవుని మార్గముల కంటె మన స్వంత మార్గములనే ఇష్ట పడుదుము.

కాని యేసు పాపమునకై బలిగా తన్నుతాను అర్పించుకొనినప్పుడు మనము దేవుని బిడ్డల మగుటకు వీలును కలిగించెను.

యేసు ఇట్లనెను "ఎవడై నను నన్ను వెంబడింపగోరిన యెడల తన్నుతాను ఉపేక్షించుకొని, ప్రతి దినము తన సిలువను ఎత్తికొని నన్ను వెంబడింపవలెను."

## యేసుతో కూడ మనము సిలువ వేయబడవలెను

పాపముతో నిండినటువంటి మనము స్వయంగా సిలువ నొందవలెను. మన స్వంత పాప మార్గములలో నడుచుటకు బదులుగా పాపమునకై మనము మరణించవలెను, మరియు క్రీస్తుతో కూడ నూతన జీవితముతో ఎల్లప్పుడు మన కంటె దేవుని మార్గమునే మేలైనదిగా ఎంచుకొనుచు నడవవలెను. అపోస్తులుడైన పౌలు మనతో ఇట్లనుచున్నాడు. ''గలతీ 5:24-25.'' మనము ఆత్మ ననుసరించి జీవించువారమైతిమా ఆత్మను అనుసరించి క్రమముగా నడచుకొందము.''

## సారాంశము

1. దుష్టులు యేసును ''చిత్రవధ'' అనబడునటువంటి నిదాన హింసను పెట్టి చంపిరి. ఆయన మేకులతో సిలువకు కొట్టబడి, మరణించుటకై వదలి పెట్టబడెను.
2. ఇది జరుగుటకు దేవుడు సమ్మతించెను, ఎందుకనగా మనలను మన పాపము నుండి రక్షించుటకు ఇది ఒక్కటే మార్గముండెను.
3. మనము ఎంతటి దుష్టులమో మరియు మనము మరణ మొందుటకు ఎంతగా తగి యున్నామో మనము గ్రహించుటకు ఇది ఒక్కటే మార్గమై యుండెను.
4. యేసుతో కూడ సిలువ వేయబడవలెనని బైబిల్ మనతో చెప్పుచున్నది. మన స్వంత పాపపు ఉద్దేశము లన్నియు నశింపబడవలెనని దీని అర్థము.
5. మనకు ఎంత బాధ కలిగించినప్పటికిని యేసువలె, మనము ఎల్లప్పుడు దేవుని మాట ప్రకారము నడచుకొనుటకు ప్రయత్నించవలెనని యేసు యొక్క సిలువ మనకు బోధించుచున్నది.

**Published by: The Christadelphians, G. P. O. Box 159, Hyderabad-1.**

# 6వ ప్రశ్నల పత్రము

## 16 — 18వ. పాఠము వరకు

16వ పాఠమును గూర్చిన ప్రశ్నలు.

1. దేవుని పరిశుద్ధాత్మ వలన బైబిల్ గ్రంథము వ్రాయబడి యున్నదని సూచించు బైబిల్ వాక్యము ఒకటి వ్రాయుము.
2. శిష్యులు పరిశుద్ధాత్మను ఎప్పుడు పొందిరి? దానితో పాటు బహిరంగ గుర్తు ఏమివ్వబడెను?
3. ఈ దినములలో మనము పరిశుద్ధాత్మను పొందవచ్చును అనుటలో ఏమైన అర్థము కలదా?

17వ పాఠమును గూర్చిన ప్రశ్నలు.

1. తొలి క్రైస్తవులకు పరిశుద్ధాత్మ వరములు ఎందు కివ్వబడెనో ఒక కారణమును వ్రాయుము?
2. ఈ వరములలో ముఖ్యమైనవి ఏవి?
3. ఈనాడు ఎవరైన ఇట్టి వరములు కలిగి యున్నారని నీవు తలంచెదవా?

18వ పాఠమును గూర్చిన ప్రశ్నలు.

1. ఏవిధముగా యేసు ఇతర మనుష్యులవలె నుండెను, మరి ఏవిధముగా ఆయన ఇతర మనుష్యులకన్న ప్రత్యేకించబడియున్నాడు?
2. మానవ స్వభావమును గూర్చి సిలువ మనకు ఏమి నేర్పుచున్నది?
3. మనము క్రీస్తుతో కూడ ఎట్లు సిలువ వేయబడుదుము?

# 19వ పాఠము

## బైబిల్ నందలి అపవాది

వార పఠనములు — నిర్గమ 12–26 అధ్యాయం
సామెతలు 3వ అధ్యాయం

పాఠమునకు సంబంధించిన పఠనములు — హెబ్రీ 2వ అధ్యాయం

### నేను అది చేయలేదు

ఒక చిన్న బాలుడు ఆడుకొనుచు నేలపై చాల కాగితములు చింపి అసహ్యముగా పడవేసెను. అది చూచిన అతని తల్లికి కోపము వచ్చి "అది ఎవరు చేసిరి"? అని అడిగినది వెంటనే అ చిన్న పిల్లవాడు "నాన్న!" అని సమాధానము ఇచ్చెను.

మన మందరము కూడ కొంచెం ఆ చిన్న పిల్లవాని మాదిరిగానే ఉన్నాము. మనము ఎదైనా తప్పు చేసినప్పుడు దాన్ని అసలు ఒప్పుకొనుటకు ఇష్టపడము ఇతరులపై నింద మోపుటకు ఇష్ట పడెదము కాని అపొస్తలుడైన యాకోబు మనతో ఇట్లు చెప్పుచున్నాడు "యాకోబు 1:14" "ప్రతివాడును తన స్వకీయమైన దురాశచేత ఈడ్వబడి మరులు కొల్పబడినవాడై శోధింపబడును." మనము నమ్మకస్తులమైన యెడల, అవి మన మనసులో నున్న దుష్ట తలంపులే మన చేత దుష్ట క్రియలు చేయుటకు మరియు దుష్ట పలుకులు పలుకునట్లు చేయుచున్నవని మనము ఒప్పుకొనవలసియున్నది.

### మరి ఆ అపవాది ఎవరు?

నిశ్చయముగా అపవాదిని గూర్చి బైబిల్ గ్రంథము చెప్పుచున్నది? ఒకవేళ అతను దైవము గొప్పవాడు కాకుండా మనుష్యలను దుష్ట క్రియలు చేయుటకై శోధించు చున్న యెడల, మనము "అతను ఎవరు" అను ప్రశ్న తప్పక అడగవలసియున్నది.

ఒకవేళ బైబిల్ నుండి మనము కనుగొనగలమేమో చూతము. మొట్ట మొదట 1యోహాను 3;8 చూతము, యేసు ప్రభువు ఎందుచేత పంపబడెనో ఈ వాక్యము మనకు తెలియజేయుచున్నది. "1యోహాను 3:8" "అపవాది యొక్క క్రియలను లయపరచుటకే దేవుని కుమారుడు ప్రత్యక్షమాయెను." ఇదే ఉద్దేశము హెబ్రీ 2:14లో ఇంకొంచెము వివరముగా ముందుకు సాగి యుండుట మనము చదివెదము "హెబ్రీ 2:14."

''కాబట్టి ఆ పిల్లలు రక్త మాంసములు గలవారైనందున ఆ ప్రకారమే మరణము యొక్క బలముగల వానిని, అనగా అపవాదిని మరణము ద్వారా నశింపజేయుటకును, జీవిత కాలమంతయు మరణ భయముచేత దాస్యమునకు లోబడిన వారిని విడిపించుటకును ఆయన కూడ రక్త మాంసములలో పాలివాడాయెను.''

ఈ రెండవ భాగము, యేసు అపవాదిని నాశనము చేయుటకై వచ్చెనని మనకు తెలియజేయుచున్నది. మరియు అది ఆయన ఒక సున్నితమైన మానవ రూపిగా వచ్చి, మరియు ఆ అపవాదిని నాశనము చేయుటకుగాను ఆయన మరణించెను.

ఎంత వింతైనది? ఒకవేళ అపవాది మహా శక్తివంతుడు మరియు మోసముతో నిండిన ఘోర స్వరూపము గలవాడైనచో అది అసాధ్యమై యుండెడిది కాదు. బైబిల్ నందలి అపవాది—యేసు సిలువపై మరణ మొందుట ద్వార నాశనము చేయబడిన అపవాది, పాపము మనము హెబ్రీ 9:26 లో ఇట్లు చదివెదము ''తన్నుతానే బలిగా అర్పించు కొనుటవలన పాప నివారణ చేయుటకై ఒక్కసారే ప్రత్యక్షపరచబడెను.

ఇంతకు ముందు పాఠములో (''సిలువ'') యేసు మనలాంటి స్వభావమునే కలిగి యుండెనని ఒత్తి పలికి యున్నాము. ఆ స్వభావము పాపముచేత శోధింపబడునటువంటిదై యుండెను. యేసు తన జీవిత కాలమంతయు పాపమునకు విరుద్ధముగా పోరాడుచూ వచ్చెను. మరి చివరకు ఆ శోధింపబడు స్వభావమునే నాశనము చేయుట ద్వార పాపమును సంపూర్తిగా నాశనము చేసెను. ఇందువలననే దేవుడు ఆయనను మృతి నుండి లేవనెత్తి పాపములన్నిటి నుండి విడుదల మరియు శాశ్వతమైన ''మహిమ శరీరమును'' ఆయన కిచ్చెను.

## అపవాది మరియు పాపము

పాపము మరియు అపవాది ఒక్కటే అని చూపుటకు ఒక సులువైన మార్గము కలదు. అపవాది గూర్చి బైబిల్ చెప్పునదంత పాపమును గూర్చి కూడ అది చెప్పుచున్నది

అపవాది దేవుని విరోధి—అలాగుననే పాపము అపవాది మానవుని శోధించువాడు, అలాగుననే పాపము అపవాది మోసపుచ్చువాడు—అలాగుననే పాపము అపవాది మరణము తెచ్చును (హెబ్రీ 2:14) అలాగుననే పాపము అపవాది క్రీస్తు మరణము వలన నశింప బడినది—అలాగున నీ పాపము ఈ పోలికలను బట్టి అపవాది మరియు పాపము ఒకటేనని మనము చూడవచ్చు.

## ''అపవాది'' అను మాటకు అసలు అర్థమేమి?

''అపవాది'' అను మాటకు అసలు అర్థము ''అబద్దసాక్షి'' లేక ''అసత్యముగా నేరము మోపువాడు'' 1 తిమోతి 3:11 లో ''అటువలె పరిచర్యచేయు స్త్రీలును మాన్యులై కొండెములు చెప్పనివారును మితాను భవము గలవారును అన్ని విషయములలో నమ్మకమైన వారునై యుండవలెను.'' మనమిట్లు చదివెదము ఇచ్చట తర్జుమా చేయబడినటువంటి ''అబద్ధ సాక్షి'' అను మాట వేరే స్థలాలలో తర్జుమా చేయబడినటువంటి ''అపవాది'' అనుమాట ఒకటే.

"సాతాను" అనుమాట కూడ వాడబడియున్నది. సాధారణముగా క్రొత్త నిబంధనలోనే "సాతాను" అనగా విరోధి–ఎదిరించువాడు కనుక దేవుడు చెప్పిన మార్గములో పోకుండునట్లు యేసునకు పేతురు బోధించుటకై ప్రయత్నించగా–సిలువ మార్గము–పేతురు విరోధి ఆయెను. మరియు ఆయనతో యేసు ఇట్లనుచున్నాడు "మత్తయి 16:23" "సాతానా, నా వెనుకకు పొమ్ము" దేవునికి విరోధముగా చేయు ఏ పనియైనను "సాతాను" అనబడును కనుక పౌలు థెస్సలోనికయులను చూచుటకు వెళ్ళునప్పుడు ఆటంకపరచబడగా, ఆయన వారి కిట్లు వ్రాసెను. 1థెస్సలోని 2:18"

"సాతాను మిమ్మును అభ్యంతరపరచెను." మరియొక వివరణ భాగము కలదు. ఈ సారి అది పాత నిబంధన నుండి–దానిని మనుష్యుడే చూడవలసి యుంటున్నది. ఎందుకనగా సాతాను అనగా పడద్రోయబడిన దూత అని, అది బోధించుచున్నట్లుగా కొంత మంది తలంచెదరు. అది యెషయా 14:12" నందు కలదు మరియు అది ఇట్లనుచున్నది.

"తేజో నక్షత్రమా, వేకువ చుక్కా,
నీవెట్లు ఆకాశము నుండి పడితివి?"

కాని మనము ఈ అధ్యాయమంతయు చదివినట్లయిన యెడల ఈ "లూసీఫర్" బబులోను రాజుగా. మరియు దాని వినాశనమును గూర్చి ప్రవక్త ముందుగా సూచించుచున్నట్లుగా మనకు తెలియును. 15వ వచనములో రాజు మరణమును గూర్చి యెషయా మాట్లాడుచూ 16వ వచనములో ఇంకా ఇట్లనుచున్నాడు

"భూమిని కంపింపజేసి రాజ్యములను
వణకించినవాడు ఇతడేనా"

## అపవాదులను వెళ్ళగొట్టుట

క్రొత్తనిబంధన వ్రాసిన రచయితలు, యేసు చేసిన అద్భుతకార్యములలో స్వస్థపరచుటను గూర్చి మనతో చెప్పునప్పుడు "ఆయన అపవాదిని వెళ్ళగొట్టెను" అన్నట్లు భావమును చాల వరకు వాడియున్నారు దీనిని మనమెట్లు అర్థము చేసుకొనవలెను?

యేసుప్రభు కాలమందు సాధారణంగా అస్వస్థ మరియు ఆపదలు, అనగా చెవిటితనము మరియు గ్రుడ్డి తనము అపవిత్రాత్మలు మనిషిని పట్టుకొని యుండుటవలన కలిగినవని ప్రజలు తలలంచుచుండిరి. ఒక మనిషి స్వస్థపరచబడినప్పుడు "అతనిలో నుండి అపవాది పోయినది" అనుట సహజము మరియు అట్టి భావమును వాడుట ద్వార ఆ రోజులలో సామాన్యముగా వాడబడు పదములనే సువార్త రచయితలు వాడిరి. వారు ఈలాగున వ్రాసినందు వలన, వారు నిజముగా మనుష్యులలో అపవిత్రాత్మలున్నవని నమ్మినట్లు మన మూహించలేము.

## ఒక్కడే గొప్ప సృష్టికర్త

దేవుని గొప్ప విరోధియగు అపవాది యందు నమ్మిక యుంచుట క్రొత్త విషయము కాదు ప్రవక్తయైన యెషయా నాటి కాలమందు, పారసీయులు, దేవునికి మరియు అపవాదికి అనుగుణముగా నుండెడి రెండు గొప్ప శక్తుల యందు నమ్మిక యుంచిరి. మొదటిది వెలుగు మరియు మంచితనము సృష్టించిన కర్తగాను మరియు రెండవది చీకటి మరియు అపవిత్రమైనవన్నియు సృష్టించిన కర్తగాను భావించిరి.

ఈ తప్పుడు నమ్మకమునకు జవాబుగా, దేవుడు యెషయా ద్వార ఒక వర్తమానము పంపెను. అది యెషయా 45:5-7లో మనకై మనము చదువగలము. "యెషయా 45:5-7"

''నేను యెహోవాను మరి ఏ దేవుడును లేడు నేను తప్ప ఏ దేవుడును లేడు తూర్పు దిక్కునుండి పడమటి దిక్కువరకు నేను తప్ప ఏ దేవుడును లేడని జనులు తెలిసికొనునట్లు, నీవు నన్ను ఎరుగకుండినప్పటికిని నిన్ను సిద్ధపరచితిని, యెహోవాను నేనే నేను తప్ప మరి ఏ దేవుడును లేడు నేను వెలుగును సృజించువాడను అంధకారమును కలుగ జేయువాడను సమాధానకర్తను కీడును కలుగజేయువాడను నేనే, యెహోవా అను నేనే వీటన్నిటిని కలుగజేయువాడను.'' (ఇచ్చట ''కీడు'' అనుమాట పాపము అను మాటతో తారుమారు చేయకూడదు. దాని అర్థము ''తొందర" —పాపుల పైకి దేవుడు తెచ్చునది")

చివరకు ఈ లోకమంతట ఒక్కటే గొప్ప శక్తి ఆజ్ఞాపించుచు అన్నిటిని కలదని ఈ భాగము మనకు ఋజువు చేయుచున్నది. ఒక్కడే గొప్ప సృష్టికర్త, సర్వ శక్తిగల ప్రభువైన దేవుడు ఆయన శక్తిని సవాలు చేయు ఎవరైతే దేవుని ఎదిరించుటకు ప్రయత్నించునో ఆ ప్రాణి లేదు. మోసముతో నిండిన మరియు గొప్ప శక్తిగల అపవాది అనబడు ఘోరాకారము గలవాడు లేడు.

చివరిగా ఒక మాట ''పాపమునకు బదులుగా "అపవాది" అను మాట బైబిల్ నందు అంత తరచుగా ఎందుకు వాడబడియున్నది? మరియు బైబిల్ ఈ అపవాదిని గూర్చి అది ఒక శక్తిగల మరియు మోసముతో నిండిన ఒక వ్యక్తిగా ఎందుకు వివరించు చున్నదని ప్రశ్నించుటకు మీరు ఆశించవచ్చును. అది ఖచ్చితముగా నిజమే పాపము ఎంత శక్తిగలదో మరియు ఎంత మోసముతో నిండియున్నదో మనము అర్థము చేసుకొనగలము. పాపము నుండి మనము రక్షించబడుట మనకు ఎంత అవసరమో అని దాని విలువను మనము తెలిసికొనక ముందు ఈ పాఠమును మనము బాగుగా నేర్చుకొనవలసియున్నది.

## మనమేమి నేర్చుకొని యున్నాము?

1. అపవాది గొప్ప అపవిత్రాత్మకాదు.
2. అపవాది లేక సాతాను అను పేర్లు ఈనాడు మనము అనుచున్న ''మానవ స్వభావము'' అనుదానికి మారుగా బైబిల్ నందు వాడబడిన పేర్లు
3. అచ్చటి నుండే శోధనలు వచ్చును—మనలోని పాపపు మానవ స్వభావములో నుంచే
4. శోధనలకు లొంగిపోయి, దుష్టునిగా ప్రవర్తించిన వారు కూడ కొన్ని సార్లు "సాతాను'' అని పిలువబడుదురు.

Published by: The Christadelphians, G. P. O. Box 159, Hyderabad-1.

# 20వ పాఠము

## బాప్తిస్మము

| | |
|---|---|
| వార పఠనములు | నిర్గమ 27-32 అధ్యాయం |
| | మత్తయి 5-7 అధ్యాయం |
| పాఠమునకు సంబంధించిన పఠనములు | అపొస్తుల 8వ అధ్యాయం |
| | రోమా 6వ అధ్యాయం |

## ఒక నూతన ప్రారంభము

మీరు ఎప్పుడైనా ఒక చిన్న బాలుడు తను వ్రాసుకునే పుస్తకములోని క్రొత్తపేజీ త్రిప్పినప్పుడు గమనించితిరా? ఆ క్రొత్త పేజీ ఎంతో శుభ్రముగా పాడు కాకుండా వుండుట వలన తను వ్రాయుటకు ప్రారంభించునపుడు తను దానిని పాడు చేయకూడదని బహు జాగ్రత్త తీసికొనును. ఆ బాలుడు నూతన ప్రారంభమును చేయును.

యేసు మన కొరకై ఎంత చేసియున్నాడో గ్రహించుటకు మనము మొదలు పెట్టిన యెడల, మనము కూడ "నూతన పేజీని త్రిప్పి" నూతన ప్రారంభమును చేయుటకై తలంచెదము. మనము ఆయనను వెంబడింప గోరెదము.

## దేవుని మార్గము

మత్తయి 28:19లో యేసు పరలోకమునకు వెళ్ళక ముందు తన శిష్యులతో ఏమనెనో మనము చదివెదము.

"మత్తయి 28:19" కాబట్టి మీరు వెళ్లి, సమస్త జనులను శిష్యులనుగా చేయుడి; తండ్రి యొక్కయు కుమారుని యొక్కయు పరిశుద్ధాత్మ యొక్కయు నామములోనికి వారికి బాప్తిస్మ మిచ్చుచు ఈ వచనములను జాగ్రత్తగా చదువుడి. వారు వారి అనుచరులను (శిష్యులను) పోగు చేసినపుడు యేసుప్రభు శిష్యులు వారికి బాప్తిస్మ మీయవలసినదిగా మీరు గమనించెదరు. నూతన ప్రారంభమును మనము ప్రారంభించుటకై దేవుడు బాప్తిస్మము అను మార్గమును మనకై ఎన్నుకొనెను.

ఈ ఆజ్ఞను మనము గైకొనినప్పుడు దేవుడు మన గత పాపములన్నియు క్షమించును. యేసుప్రభు ఎట్టి పాపము నెరుగనివాడైనప్పటికిని తను బాప్తిస్మము తీసికొని మనకు మాదిరి చూపెను. ''మత్తయి 3:13-17'' లో యేసు యొర్దాను నది దగ్గరకు ఎట్లు వచ్చెను, మరియు బాప్తిస్మమిచ్చు యోహాను అయనకు ఎట్లు బాప్తిమిచ్చెనో చదువుము.

యేసునకు బాప్తిస్మ మిచ్చుటకు నేను అర్హుడనుకాను అని యోహాను పలికినప్పుడు ఆయనతో ఇట్లనబడెను, ''మత్తయి 3:15''

యేసు ఇప్పటికి కానిమ్ము, నీతి యావత్తు ఈలాగు నెరవేర్చుట మనకు తగి యున్నదని అతనికి ఉత్తర మిచ్చెను. గనుక అతడాలాగు కానిచ్చెను.'' ఆయన ''నాకు'' అని అనలేదు కాని "మనకు'' అని అనుట ద్వార మనము కూడ బాప్తిస్మ మొందవలెనని చూపి యున్నాడు, మోక్షమునకు ఇది అవసరమైయున్నది.

## నీటిలో సమాధి చేయబడుట

బాప్తిస్మ మనగా నీటి అడుగున పూర్తిగా సమాధి చేయబడుట. ఇది నీటిలోపలికి వెళ్ళినప్పుడు, చనిపోయినట్లుగాను, తిరిగి నీటిలో నుండి వెలుపలికి వచ్చినప్పుడు, నూతన జీవితమును ప్రారంభించుటకు సిద్ధముగా నున్నట్లున్నది. మనము క్రీస్తుతో కూడ మరణించి మరియు క్రీస్తుతో కూడ లేచెదము. దీనిని గూర్చి పౌలు మీరు చదివినటు వంటి రోమీయులకు వ్రాసిన పత్రికలో మనకు చెప్పుచున్నాడు. మరల 3-4 వచనములు చదువుము ''రోమా 6:3-4.''

''క్రీస్తు యేసులోనికి బాప్తిస్మము పొందిన మనమందరము ఆయన మరణము లోనికి బాప్తిస్మము పొందితిమని మీరెరుగరా? కాబట్టి తండ్రి మహిమ వలన క్రీస్తు మృతులలో నుండి ఏలాగు లేపబడెనో, ఆలాగే మనమును నూతన జీవము పొందిన వారమై నడచుకొనునట్లు మనము బాప్తిస్మము వలన మరణములో పాలు పొందుటకై ఆయనతో కూడ పాతి పెట్టబడితిమి.''

## క్రిస్నింగ్ (పేరు పెట్టుట) మరియు బాప్తిస్మము

బహుశా మీరు పసి పిల్లలు ''బాప్తిస్మము" పొందుట లేక పేరు పెట్టబడుటను గూర్చి వినియుందురు.

కాని ఇది నిజమైన బాప్తిస్మము కాదు యేసుప్రభు అన్నది మీకు జ్ఞాపకముందా? ''(మార్కు 16:16)'' మొదట మనము అర్థము చేసుకొని నమ్మవలెను. మరి పసిబిడ్డ ఇట్లు చేయజాలదు.

మరి నీళ్ళతో చిలకరింపబడుట, నీటిలో సమాధి చేయబడి తిరిగి నీటి నుండి పైకి వచ్చుట మాదిరికాదు. ఇది అదే ప్రకారము యేసు ప్రభువు యొక్క మరణ పునరుత్థానములను మనకు జ్ఞాపకము చేయజాలదు.

## నమ్మి బాప్తిస్మ మొందిన ఒక మనిషి

అపొస్తులకార్యము 8వ అధ్యాయము చదువునపుడు మీరు గమనించెదరు. ఐతియోపియా రాణి యొక్క సేవకుడైన ఒక నపుంసకు డిట్లనెను. ''అపోస్తు 8:36'' ''ఇదిగో నీళ్లు; నాకు బాప్తిస్మమిచ్చుటకు ఆటంకమేమని అడిగి'' అచట ఒక షరతు కలదు. అతనితో ఫిలిప్పు ఇట్లనెను'' అపొస్తలకార్యములు 8:37 ''నీవు పూర్ణ హృదయముతో విశ్వసించిన యెడల పొందవచ్చునని చెప్పెను."

మీరు ఇది కూడ గమనించెదరు ''అపొస్తులకార్యములు 8:38'' ''ఫిలిప్పు నపుంసకుడు ఇద్దరును నీళ్లలోనికి దిగిరి'' అది అవసరమై యుండెను. ఎందుకనగా ఫిలిప్పు నపుంసకుని నీటిలో పూర్తిగా సమాధి చేయుట ద్వార (ముంచుట అతనికి బాప్తిస్మమివ్వనై యుండెను.

## గొప్ప తీర్మానము

ఇచ్చట బాప్తిస్మమును గూర్చి మరియొక ముఖ్యమైన విషయ భావము కలదు. "అపొస్తులకార్యములు 8:12" అయితే ఫిలిప్పు దేవుని రాజ్యమును గూర్చియు యేసు క్రీస్తు నామమును గూర్చియ సువార్త ప్రకటించుచుండగా వారాతని నమ్మి పురుషులును స్త్రీలును బాప్తిస్మము పొందిరి.

మనుష్యులెవరైనను బాప్తిస్మము పొందుటకు సిద్ధపడకుండా దానిని స్వీకరించుటకు త్వరపడకూడదు. సమరయలోని స్త్రీ, పురుషులు ''యేసుక్రీస్తు నామమును గూర్చి మరియు దేవుని రాజ్యమును గూర్చిన విషయములను, వారు నమ్మి" నంతవరకు బాప్తిస్మము పొందలేదు.

బాప్తిస్మము తీసుకొనవలెనని తీర్మానించుకొనుటయే జీవితములో ఒక మహా ముఖ్యమైన తీర్మానము. ఈ తీర్మానము అంత తేలికగా తీసుకొనదగినదికాదు. బాప్తిస్మము తీసుకొనక ముందు బైబిల్ నందలి నిజమైన బోధలను నమ్మి అర్థము చేసుకొనవలెను. బాప్తిస్మము పొందిన తరువాత శోధనలకు లొంగక వాటిని ఎదిరించుచు ఎల్లప్పుడు దేవుని ఆజ్ఞలను గైకొనుచు నుండుట అవసరము. ఈ విషయములు లేకుండ మొదట నిజమైన బైబిల్ బోధలను నమ్ముట ఆ తరువాత దేవునికి విధేయులుగా నుండుట బాప్తిస్మము విలువలేనిదే.

## దేవుని బిడ్డలు

ఆదాము సంతతి వారముగానే మనము జన్మించి యున్నాము. కాని మనము బాప్తిస్మము పొందినపుడు మనము దేవుని కుటుంబములోనికి చేర్చుకొనబడి, దేవుని బిడ్డల మగుదుము. ప్రతి స్త్రీ మరియు పురుషుడు ఆదాము బిడ్డయే. వారిని గూర్చి ''ఆదాము నందు''న్న వారు అని బైబిల్ గ్రంథము మాట్లాడుచున్నది.

మనము బాప్తిస్మము పొందినపుడు మనము ''క్రీస్తును ధరించుకొందుము'' అప్పుడు ''క్రీస్తునందు''న్న వారము మాట్లాడబడెదము. గలతీ 3:26-27 నందు పౌలు మనతో ఇట్లు చెప్పుచున్నాడు. ''యేసుక్రీస్తు నందు మీరందరు విశ్వాసము వలస దేవుని కుమారులై యున్నారు. క్రీస్తులోనికి బాప్తిస్మము పొందిన మీరందరు క్రీస్తును ధరించు కొనియున్నారు''

1కొరింథి 15:21 లో మనము చదువుచున్నట్లుగా మనకు నూతన జీవమును గూర్చిన ఒక విశ్వాసము కలదు. "ఆదాము నందు అందరు ఏలాగు మృతి పొందు చున్నారో, ఆలాగుననే క్రీస్తునందు అందరు బ్రతికింపబడుదురు.''

## క్రీస్తు మన మధ్యవర్తి

బాప్తిస్మ సమయము నుండి మనము ఒక నూతన ప్రారంభమును చేతుము. కాని పాపము చేయకుండా మనము జీవించలేము. మనము బాప్తిస్మము పొందిన తరువాత పాపము చేసినట్లయిన ఏమగును?

మనము ''క్రీస్తునందు''న్న వారము కనుక, మనము యేసుక్రీస్తు మధ్యవర్తిగా కలిగియున్నాము. దేవుని వద్ద మనకై ప్రార్థించుటకుగాను, మరియు నిజముగా మన పాపముల నిమిత్తము పశ్చాత్తాపడుచున్న యెడల, దేవుడు నిశ్చయముగా ఆయన ప్రార్థన నాలకించునని, మరియు ఆయన మూలముగా మన పాపములను మన్నించునని మనము రూఢిగా నమ్మవచ్చును. అపోస్తలుడైన యోహాను ఇలాగు వ్రాయుచున్నాడు. ''1యోహాను 2:1'' మీరు పాపము చేయకుండుటకై ఈ సంగతులను మీకు వ్రాయు చున్నాను. ఎవడైనను పాపము చేసిన యెడల నీతిమంతుడైన యేసుక్రీస్తు అను ఉత్తరవాది తండ్రి యొద్ద మనకున్నాడు."

### సారాంశము

1. దేవుడు మనము బాప్తిస్మము పొందవలెనని ఆజ్ఞాపించియున్నాడు.
2. బాప్తిస్మమనగా నీటిలో పూర్తిగా సమాధి చేయబడుట.
3. బాప్తిస్మము విశ్వాసముతో కూడినదై యుండవలెను కనుక అది పెద్దవారికే గాని పసి పిల్లలకుకాదు.
4. అన్నిటికంటే ముఖ్యమైనది మనము నీటి బాప్తిస్మము ద్వారాక్రీస్తుతో కూడ చనిపోయి లేపబడి, నూతన జీవితము పొందుటకు గుర్తు
5. మనము బాప్తిస్మము పొందుట ద్వారా దేవుని పిల్లల మగుదుము, మరియు "క్రీస్తులో'' ఉన్నవారమని బైబిలు చెప్పుచున్నది.

**Published by: The Christadelphians, G. P. O. Box 159, Hyderabad-1.**

# 21వ పాఠము

## కొన్ని లోకానుభవముగల సమస్యలు

| | |
|---|---|
| వార పఠనములు | నిర్గమ 37–40 అధ్యాయం |
| | ప్రకటన 20వ అధ్యాయం |
| పాఠమునకు సంబంధించిన పఠనములు | రోమా 12, 13వ అధ్యాయం |

యేసు తన అనుచరులతో, ''మీరు నన్ను ప్రేమించిన యెడల నా ఆజ్ఞలను గైకొందురు'' (యోహాను 14-15). దేవుడు మోషే ద్వారా యూదులకు శాసనములను ఇచ్చెను. వాటినే ''మోషే యొక్క శాసనములు'' అని అందురు. ఇవి మీకు జ్ఞాపకముండవచ్చును.

మోషే శాసనములో ప్రజలకు కొన్ని నియమములు చెప్పియున్నాడు. అవి కొన్ని చేయవలసినవి. మరియు చేయకూడనివి; ఈ శాసనములు అనుదిన జీవితములో మార్గదర్శముగా నున్నవి.

ఈ శాసనము ప్రజలకు జీవమును తేలేక పోయినది ఎందుకనగా మీకు జ్ఞాపకమున్నట్లుగా వారు ఆ శాసనముల ప్రకారము నడువలేక పోయిరి. కనుక వారికి మరియొక ''మేలైన మార్గము'' నిచ్చెను. తన కుమారుడైన యేసుక్రీస్తుతో మనము ఏలాగు జీవించవలెనో మనకు నేర్పుటకై పంపెను.

యేసు తన అనుచరులకు జీవితములోని ప్రతి పరిస్థితిలో ఏమి చేయవలెనో వారికి తెలుపుటకుగాను ఒక పూర్తి నియమముల పట్టిని ఇవ్వలేదు.

ఆయన దేవుని ప్రేమించుట మరియు ఒకరి యెడల ఒకరు ప్రేమను చూపించుట అనునది ముఖ్య విషయముగా వారితో చెప్పెను.

కాని యేసుప్రభు మరియు తన శిష్యులు కూడ కొన్ని నిశ్చయముగా ''చేయవలసినవి'' మరియు ''చేయకూడని'' సంగతులను గూర్చి చెప్పియున్నాడు. వాటిని మనము అర్థము చేసుకొని వాటి ప్రకారము నడచుకొనవలెను.

### ''మన పరిపాలకులకు విధేయులమై యుండవలెను''

రోమీయులకు 13:1 మనమిట్లు చదివెదము. ''ప్రతివాడును పై అధికారులకు లోబడి యుండవలెను;'' మన పరిపాలకుడెవరైనప్పటికిని దేవుడు తనను ఆ రీతిగా చేయుటకు అనుమతించి యున్నాడు గాబట్టి ఆయన ఆ పదవిని కలిగియున్నాడు. (1 పేతురు 2:13-15) పనిలో మనపై నున్న వారిని గూర్చి కూడ ఇది నిజమే.

మనపై అధికారము గలవారు ఎంత దయ లేనివారైనప్పటికిని, అన్యాయస్థులైనప్పటికిని వారికి మనము విధేయులమై యుండవలెను. కనుక పేతురు మనతో ఇట్లు చెప్పుచున్నాడు. "1 పేతురు 2:18" "పనివారలారా, మంచివారును సాత్వీకులునైన వారికి మాత్రము కాక ముష్కరులైన మీ యజమానులకును పూర్ణ భయముతో లోబడి యుండుడి" మనపై అధికారి దేవునికి అవిధేయునిగా వుండమని మనలను కోరినప్పుడు మాత్రమే ఈ నియమము ఉపయోగింపబడదు. ఒకసారి పేతురు మరియు యోహానును యేసును గూర్చి మరియు అతని పునరుత్థానమును గూర్చి బోధించకూడదని నిషేధించినపుడు వారు ఇట్లు జవాబు ఇచ్చిరి. "అపొస్తులకార్యములు 4:19-20" "అందుకు పేతురు యోహానును వారిని చూచి – దేవుని మాట వినుట కంటె మీ మాట వినుట దేవుని దృష్టికి న్యాయమా? మీరే చెప్పుడి। మేము కన్నవాటిని విన్నవాటిని చెప్పక యుండలేమని వారికి ఉత్తర మిచ్చిరి."

యేసు తనను ఎవరైతే చంపిరో వారి కొరకు తానే ప్రార్థించెను. ఆయన ఉదహారణను మనము గుర్తించిన యెడల, మనము కీడుకు బదులు మేలు చేయుటకు సుఖవుగా నుండును. దుష్టులను శిక్షించుట అని పనిని మనము దేవునికి వదలివేయవలెను. కనుక అపోస్తులుడైన పౌలు ఇట్లనుచున్నాడు "(రోమా 12:19)" "ప్రియులారా, మీరు మీరే పగతీర్చుకొనక దేవుని ఉగ్రతకు చోటియ్యుడి. పగతీర్చుట నాపని, నేనే ప్రతి ఫలము నిత్తును అని ప్రభువు చెప్పుచున్నాడని వ్రాయబడియున్నది.

## శిష్యుడు ఎన్నడు పోరాడడు.

వారి నియమములు దేవుని నియమములకు విరోధముగా నున్నప్పుడు తప్పించి మనము అన్ని విషయములలో మన అధికారులకు విధేయులమై యుండవలెను.

ఉదాహరణకు ఈ రోజుల్లో కొన్ని దేశములలో ప్రతి యవనస్థుడు కొంతకాలము ఆర్మీలో, నేవీలో, లేక ఏర్‌ఫోర్స్‌లో సేవచేయవలెనని ఖండితముగా చెప్పు నియమములు కలవు. కాని దేవుడు తన బిడ్డలు యుద్ధము చేయకూడదని చెప్పి యున్నాడు.

యేసు ఇట్లనెను "మత్తయి 26:52" కత్తి పట్టుకొను వారందరు కత్తిచేతనే నశింతురు" ఆయన తన అనుచరులకు, వారి శత్రువుల కొరకు ప్రార్థించమని, ఎలాంటి కోపోద్రేకమున్నప్పటికిని వారి యెడల ప్రేమను చూపవలెనని వారికి బోధించియున్నాడు. "మత్తయి 5:39" "నేను మీతో చెప్పున దేమనగా దుష్టుని ఎదిరింపక నిన్ను కుడి చెంప మీద కొట్టు వానివైపుకు ఎడమ చెంపకూడ త్రిప్పుము"

కనుక అది కష్టతరమైనప్పటికిని, ఖైదీలో వేయబడినప్పటికిని, క్రైస్తవులెప్పుడు యుద్ధము చేయుటకు లేక సైనిక దళములో చేరుటకు నిరాకరించవలెను.

యుద్ధములు ఎప్పుడూ చేయుట తప్పు అనికాదు కాని దేవుడు మనుష్యులను యుద్ధము చేయమని చెప్పినప్పుడు అలాగు చేయుట సరియైనది. ఈ తరములో మనకు ఆయన యొక్క ఆజ్ఞ ఏమనగా మనము "పాపమును ఎదిరించకూడదు" దుష్టులకు దేవుడు తానే తీర్పుతీర్చు ఆ దినము వచ్చునని యెరుగుదుము.

అన్ని తరములలో దేవుని బిడ్డల మాదిరి ఈనాటి క్రైస్తవులు ''హెబ్రీ 11:13'' "తాము భూమిమీద పరదేశులును యాత్రికులునై యున్నామని'' వారు దేవుని రాజ్యము కొరకు ఎదురు చూచుచున్నారు. ఆ రాజ్యములో వారికి కూడ స్థానముండునట్లు ప్రార్థించుచున్నారు.

ఆ రాజ్యము వచ్చినప్పుడు ఈ నాటి ప్రభుత్వము లన్నియు అంతరించి పోవునని వారికి తెలుసు. వారు ఈ లోక సంబంధమగు రాజనీతి శాస్త్రములలో పాల్గొనరు. వారు ఓటు వేయరు, ఎందుకనగా ఎటువంటి రాజనీతి నిపుణుడు కూడ వారి ''ప్రతినిధిగా" నిలవలేడని వారి జీవితోద్దేశమై యున్నది.

''ఫిలిప్పీయులకు 3:20'' మన పౌరస్థితి పరలోకము నందున్నది. అక్కడ నుండి ప్రభువైన యేసుక్రీస్తు అను రక్షకుని నిమిత్తము కనిపెట్టుకొని యున్నాము.

## వివాహము—క్రీస్తునందు భాగస్థులుగా చేయు వ్యాపారము

## Marriage - a partnership in Christ

ఈ ప్రపంచములో రెండు తరగతులకు చెందిన ప్రజలు కలరు. ''ఆదాము నందున్న" వారు ఈ రెండు తరగతుల వారిలో గల బేధము అపరిమితమైనది. ఆదాము నందున్నవారు ఈ లోక సంబంధమైన వారు మరియు స్వార్థపరులు; క్రీస్తునందున్నవారు దేవుని సేవకులు.

సహజముగా క్రీస్తునందున్నవారు గొప్ప ఐక్యతను పొందెదరు. మరియు వారు దేవుని నమ్మకముగా సేవించుటకు ఒకరికొకరు సహాయము చేసికొందురు. వారు లోక సంబంధమగు ప్రజలతో కలవరు, ఎందుకనగా వారి అభిలాషలలో చాల బేధము కలదు.

అన్నిటికన్న వివాహము పట్ల వారి మనోభావము ద్వారా ఈ లోకరీత్యా వారు వేరుగా నున్నట్లు చూపుదురు. వారి జీవిత భాగస్వామిని దేవుని కుటుంబములో నుండి ఎన్నుకొందురు గాని, లోక సంబంధికుల నుండి మాత్రము కాదు. అపొస్తలుడైన పౌలు ఈ బేధయు యొక్క ప్రాముఖ్యతను గూర్చి II వ కొరింథి 6:14-15 లో వత్తి పలికి యున్నాడు.

"మీరు అవిశ్వాసులతో విజోడుగా ఉండకుడి. నీతికి దుర్నీతితో ఏమి సాంగత్యము? వెలుగుకు చీకటితో ఏమి పొత్తు? క్రీస్తుకు బెలియాలుతో ఏమి సందర్భము? అవిశ్వాసితో విశ్వాసికి పాలెక్కడిది? దేవుని ఆలయమునకు విగ్రహములతో ఏమి పొందిక? మనము జీవముగల దేవుని ఆలయమై యున్నాము. అందుకు దేవుడీలాగు సెలవిచ్చుచున్నాడు. నేను వారిలో నివసించి సంచరింతును, నేను వారి దేవుడనై యుందును. వారు నా ప్రజలై యుందురు. కావున మీరు వారి మధ్య నుండి బయలు వెడలి ప్రత్యేకముగా ఉండుడి. అపవిత్రమైన దాని ముట్టకూడదని ప్రభువు చెప్పుచున్నాడు. మరియు నేను మిమ్మును చేర్చుకొందును. మీకు తండ్రినై యుందును, మీరు నాకు కుమారులును కుమార్తెలునై యుందురని సర్వ శక్తిగల ప్రభువు చెప్పుచున్నాడు."

దేవుని ఆజ్ఞలను పసము మీరిన యెడల మనము ఎన్నటికిని నిజ సంతోషమును కలిగి యుండలేము; అన్యులను అవిశ్వాసి వివాహ మాడుట ఒక దుఃఖాంతమగు తప్పని అనుభవము చూపియున్నది.

## ''పరిత్యజించుట'' దేవునికి అసహ్యాకరమైనది

వివాహము జీవితాంతము వరకు, ఉండవలసిన కూడిక దేవుడు ఆదామునకు ''సహాయము''గా హవ్వను సృష్టించినప్పుడు ఈ నిబంధన ఇవ్వబడినది ''ఆది 2:24'' "కాబట్టి పురుషుడు తన తండ్రిని తన తల్లిని విడిచి తన భార్యను హత్తుకొనును, వారు ఏక శరీరమై యుందురు.''

ప్రభువైన యేసు వివాహమనునది జీవితాంతము వరకుండునదని దృఢ పరచుచు ఇట్లు పలికెను. "మత్తయి 19:6'' కాబట్టి వారికను ఇద్దరుకాక ఏక శరీరముగా ఉన్నారు గనుక దేవుడు జతపరచిన వారిని మనుష్యుడు వేరుపరచకూడదు.''

కనుక ప్రభువైన యేసు వివాహ సంబంధము రద్దు చేయుట అనునది నిషేధించెను. వివాహ జీవితము నెమ్మదిగా సాగనప్పటికిని క్రైస్తవుడు ఓర్పును మరియు ప్రేమను చూపవలెను. మలాకి 2:16 లో మనము ఈ రీతిగా చదివెదము. ''భార్యను పరిత్యజించుట నాకు అసహ్యమైన క్రియయని ఇశ్రాయేలీయుల దేవుడగు యెహోవా సెలవిచ్చుచున్నాడు. దేవుని ఆజ్ఞలను మీరిన యెడల మనమెన్నటికి సంతోషముగా వుండలేమను సంగతి గుర్తుంచుకొనవలెను.

కాని

విశ్వాసులను వివాహము చేసికొనుట యొక్క ప్రాముఖ్యతను గూర్చి మనము మాట్లాడియున్నాము. కాని కొన్నిసార్లు శిష్యులుగా మారిన స్త్రీ గాని పురుషుడు గాని అంతకముందే వివాహము చేసికొని యుండుట జరుగును. ఇట్టి సందర్భములో విశ్వాసి తన భాగస్వామిని విడనాడ కూడదు, సహజముగా అవిశ్వాసి తన భాగస్వామిని విడిచి పెట్టుటకు (ఆమెకాని ఆయనగాని) నిర్ధారణ చేసికొనిన యెడల తనను అపుటకు చాలా కష్టమగును కాని విశ్వాసి (ఆమె లేక ఆయన తన ధర్మమును నమ్మకముగా నిర్వర్తించి "వివాహము జీవితమును సఫలీకృతము'' చేయవలసినదిగా కోరబడుచున్నారు.

చాల మంది వారి విశ్వాస జీవిత భాగస్వాముల నమ్మకమైన మాదిరి ద్వారా క్రీస్తు కొరకు జయింపబడిరి. వారు అలాగు నుండవచ్చును అని పౌలు 1కొరింథి 7:16 లో సూచించినట్లే ''1 కొరింథి 7:16'' ''ఓ స్త్రీ నీకేమి తెలియును? నీ భర్తను రక్షించెద వేమో, పురుషుడా నీకేమి తెలియును నీ భార్యను రక్షించెదవేమో."

## అనేక భార్యలను వివాహమాడు వారిని గూర్చి ఒక మాట

కొన్ని దేశములలో పురుషుడు ఒకేసారి ఇద్దరు (లేక చాల మంది) భార్యలు కలిగి యుండుటకు అనుమతి కలదు. అన్యులను వివాహ మాడినట్లు. మరియు వివాహమును రద్దు చేయునట్లుగా, ఇది కూడ ఒక గొప్ప తప్పు. అది అ సంతోషమును పుట్టించును, మరియు అది అపనమ్మకమును ప్రోత్సాహపరచుటకు కారణ భూతమగును;

మరియు అది ఒక భార్య భర్త ప్రేమయందు ఏకమై యుందురను క్రైస్తవుల గొప్ప ఆదర్శమును ఒక ప్రక్కకు తొలగించును. "ఆది 2:24" "కాబట్టి పురుషుడు .... తన భార్యను హత్తుకొనును. వారు ఏక శరీరమై యుందురు."

## క్రీస్తునందు అందరు ఏకమై యుండుట

విశ్వాసులందరు ఒక్క శరీరముగా చేర్చబడి క్రీస్తు వారి శిరస్సుగా నుండును. బైబిల్ నందు సత్యము శుద్ధముగా నుండునట్లు చూచుట; మరియు దానికి ఎవ్వరు ఏమి కలపకుండునట్లు లేక తీసి వేయకుండునట్లు చూచుట వారి కర్తవ్యము. క్రీస్తు యొక్క ఆజ్ఞలను అమలులో నుంచుటకు శ్రమపడుట కూడ వారి కర్తవ్యమై యున్నది.

ఒకవేళ ఒక్క సభికుడు బహిరంగముగా ఈ ఆజ్ఞలను మీరిన యెడల, మిగిలిన సభికులందరు కలసి అతడు తన తప్పును తాను చూచుకొనునట్లుగా సహాయపడి, తిరిగి అతడు మంచి మార్గమునకు వచ్చునట్లు చేయవలెను. ఒకవేళ అతడు ఇంకా విడువక తప్పుగా ప్రవర్తించ గోరిన యెడల అప్పుడు అతనితో కూడ నున్న సహ శిష్యులు అతని నుండి తమ్మును తాము వేరుపర్చుకొనుట తప్ప వేరే మార్గము లేదు.

## క్రీస్తునందు సహవాసము

క్రీస్తు యొక్క శిష్యులు ప్రపంచమందంతట వ్యాపించిరి. కాని వారందరు ఒక్క గురువునే సేవింతురు. మరియు వారందరు ఒకే విశ్వాసములో పాల్గొందురు.

వారు ప్రేమ మరియు సహవాసము అను బంధకములచే ఒక్క దగ్గర చేర్చబడి యున్నారు. సువార్తను ప్రకటించుట అను పనిలో ఒక్కటిగా చేర్చబడియున్నారు.

కనుక పౌలు మనకు ఇట్లు ఆజ్ఞాపించుచున్నాడు. "ఫిలిప్పీ 2:14-16" "మీరు మూర్ఖమైన వక్ర జనము మధ్య నిరపరాదులును నిష్కళంకులును అనింద్యులునైన దేవుని కుమారులగునట్లు సణుగులును సంశయములను మాని సమస్త కార్యములను చేయుడి."

## సారాంశము

1. మన అధికారులు మనలను దేవునికి అవిధేయులుగా వుండమని కోరినప్పుడు తప్ప మన అధికారులకు విధేయులుగా నుండవలెను.
2. రాజనీతి శాస్త్రి సంబంధమగు లేక (మరీ విపరీతమగు) యుద్ధములో పని చేయుటకు మనము పాల్పొందకూడదు.
3. ఒక మనుష్యుడు ఒకే భార్యను కలిగి జీవితాంతము వరకు ఆమెతోనే నుండవలెను.
4. అన్యులను (అవిశ్వాసులను) వివాహమాడుట ఒక దుఃఖాంతమగు తప్పు.

Published by: The Christadelphians, G. P. O. Box 159, Hyderabad-1.

# 7వ ప్రశ్నల పత్రము

## 19 — 21వ. పాఠము వరకు

❋ ❋ ❋

19వ పాఠమును గూర్చిన ప్రశ్నలు.

1. బైబిల్ మనతో చెప్పుచున్నది ఆయన మరణము ద్వార "యేసు" సాతాను క్రియలను నాశనము చేసెను. (యోహాను 3:8) దీనిని గూర్చి నీ ఉద్దేశమేమిటి?

2. మనలను పాపము చేయునట్లు చేయునది ఏమిటి?

3. "సాతాను" అను మాటకు అర్థమేమి?

20వ పాఠమును గూర్చిన ప్రశ్నలు.

1. మనము తప్పక బాప్తిస్మము పొందవలెను అని సూచించు ఒక బైబిల్ వాక్యము వ్రాయుము.

2. బైబిల్ నందు బాప్తిస్మమునకు నీటితో చిలకరింపబడుటకు గల బేధమును గూర్చి ఎట్లు చెప్పబడి యున్నది?

3. బాప్తిస్మము మనకు ఎట్లు నూతన ప్రారంభము నిచ్చుచున్నది?

21వ పాఠమును గూర్చిన ప్రశ్నలు.

1. మన అధికారుల పట్ల మనము ఎట్లు నడచుకొనవలెనో సూచించు ఒక వాక్యమును బైబిల్ నుండి వ్రాయుము.

2. ఎట్టి పరిస్థితిలో క్రైస్తవుడు తన దేశ నియమములనుధిక్కరించుటకు బద్ధుడై యున్నాడు.

3. క్రీస్తు యొక్క అనుచరులు అన్యులను వివాహమాడుట ఏలతప్పగును?

# 22వ పాఠము

## నూతన జీవితములో నడచుట

వార పఠనములు - కీర్తనలు 119వ అధ్యాయం
ఫిలెమోను గ్రంథము

పాఠమునకు సంబంధించిన పఠనములు హెబ్రీ 12వ అధ్యాయం

మనము బాప్తిస్మము పొందినపుడు మనము తిరిగి జన్మించినట్లే, రాత్రిలో తన వద్దకు వచ్చిన నికోదేముతో యేసు ఇట్లనెను యోహాను 3:3 "ఒకడు క్రొత్తగా జన్మించితేనే కాని అతడు దేవుని రాజ్యమును చూడలేడని నీతో నిశ్చయముగా చెప్పుచున్నాననెను."

ఆయన ఆలోచించుచున్నది సాధారణ జన్మమును గూర్చి కాదు గాని ఆత్మీయ జననమును గూర్చి అని యేసు ఇట్లు చెప్పుచున్నాడు. "యోహాను 3:6" శరీర మూలముగా జన్మించినది శరీరమును, ఆత్మ మూలముగా జన్మించినది ఆత్మయునై యున్నది."

ఒక శిశువు జన్మించినపుడు ఒక నూతన జీవితము ప్రారంభమగును. ఆలాగుననే మనము బాప్తిస్మము పొందినప్పుడు, ఒక నూతన జీవితమును మనము ప్రారంభింతుము.

## క్రీస్తునందలి జీవితము

అపొస్తలుడైన పౌలు 11కొరింథి 5:17లో మనతో ఈలాగు చెప్పుచున్నాడు. "క్రీస్తునందున్న యెడల వాడు నూతన సృష్టి" మనము క్రీస్తు యేసునందు ఎదగవలెనన్న విడువక పోరాడుచు మనవంతు మనము చేయవలసియున్నది. మనము ఒకవేళ పోరాడని యెడల మనము బాప్తిస్మము పొందునపుడు మనము పరిత్యజించు ఆ "వృద్ధుడు" మనలను మంచిగా పొందును.

## మార్గములో సహాయము

ఒకవేళ మనము ఒంటరిగా ప్రయాసపడిన యెడల మనము ఎన్నటికి క్రీస్తునందు "ఎదగ" లేము కాని మన ఆత్మీయ ఎదుగుదలకు అవసరమైనవన్ని దేవుడు మన కనుగ్రహించియున్నాడు.

ప్రార్థనలో ప్రభువైన యేసు ద్వార తన యొద్దకు వచ్చుటకుగాను, ఆయన మనకు గొప్ప ప్రత్యేకత ననుగ్రహించియున్నాడు. మన కష్టాలు, దుఃఖములు మరియు సంతోష మంతయు మనము ఆయనతో చెప్పుకొనవచ్చును. భక్తితో ఆయన వద్దకు వచ్చి యేసు మూలముగా మన మొరనాలకించి మనకు సహాయము చేయవలసినదిగా వేడుకొనవలెను.

ఆయన తన వాక్యమును మనకిచ్చియున్నాడు. బైబిల్ ఇంతకన్నా మనకు మంచి మార్గము చూపునది ఏమిలేదు. ఇది దేవుని మార్గములను గూర్చి మనకు ఎక్కువగా బోధించును. ఆయన మనలను ఏ రీతిగా నడుపునో ఆ రీతిగా మనము నడుచుకొనునట్లు ఇది మనకు సహాయము చేయుచు క్రీస్తునందు "నూతన మనిషిగా" ఎదుగునట్లు చేయును. "IIతిమోతి 3:16-17 లో మనము చదివెదము." దైవ జనుడు సన్నద్ధుడై ప్రతి సత్కార్యమునకు పూర్ణముగా సిద్ధపడి యుండునట్లు దైవావేశము వలన కలిగిన ప్రతి లేఖనము ఉపదేశించుటకును, ఖండించుటకును, తప్పు దిద్దుటకును నీతియందు శిక్ష చేయుటకును ప్రయోజనకరమైయున్నది."

ఆయన వాక్యమును గూర్చి మరియు ఆయన మార్గములను గూర్చి ఆలోచించుటకు గాను మనకు శక్తినిచ్చి యున్నాడు. "సామెతలు 23:7" వ్రాయబడియున్నది. "అట్టివాడు తన అంతర్యములో లెక్కలు చూచుకొనువాడు." ఒకవేళ మనము దేవుని సంబంధమగు విషయములపై మన మనస్సును మరి ఎక్కువగా కేంద్రీకరింపచేసిన యెడల మనము నెమ్మదిగా మంచి స్త్రీ, పురుషుల మగుదము.

## విశ్వసించుట మరియు చేయుట

చదువుట, ప్రార్థించుట మరియు ధ్యానించుట అనునవి మనము మంచి పనులు చేయుటకు సహాయపడును. ఎవరో యేసును అడిగిరి. మత్తయి 22:36 "బోధకుడా, ధర్మ శాస్త్రములో ముఖ్యమైన ఆజ్ఞ ఏదని అడిగెను" దానికి యేసు ఇచ్చిన జవాబు మత్తయి 22:37-39 లో మనము చదివెదము. "అందుకాయన నీ పూర్ణ హృదయముతోను నీ పూర్ణాత్మతోను నీ పూర్ణ మనస్సుతోను నీ దేవుడైన ప్రభువును ప్రేమింపవలెనుననదియే. ఇది ముఖ్యమైనదియు మొదటిదియునైన ఆజ్ఞ. నిన్నువలె నీ పొరుగువాని ప్రేమింపవలెనను రెండవ ఆజ్ఞయు దాని వంటిదే." ఈ ఆజ్ఞలు అమలులో నుంచుటకు అంత సులువైనవికావు. దేవుడు మనలను ఎంతగా ప్రేమించెనో మరియు మన కొరకు ఎంతగా ఏమేమి చేసియున్నాడో మనము ప్రతిసారి జ్ఞాపకము చేసికొనిన యెడల అప్పుడు మనము దేవునిని మన పూర్ణ హృదయముతో ప్రేమింపగలము.

ఆయన మన కొరకు గొప్ప కార్యములు చేసియున్నాడు. ఆయనకు మనము ఋణపడియున్న ఆ గొప్ప ఋణమును ఎట్లు తీర్చగలము? ఆయన కొరకు మనము ఏమియు చేయజాలము.

కాని యేసు మన కిచ్చిన రెండవ ఆజ్ఞ ఏది? "నిన్నువలె నీ పొరుగు వానిని ప్రేమించుము" ఇక్కడ మనము చేయగలిగినది కొంత కలదు. మనము ఇతరులకు సహాయము చేయవచ్చును. దేవుడు మన యెడల ప్రేమను చూపినట్లే వారిపట్ల ప్రేమ మరియు జాగ్రత్త చూపగలము.

ఇతరుల కొరకు మనము చేయగలిగిన గొప్ప కార్యమేమనగా మనము నమ్మిన దేవుని రాజ్యమును గూర్చిన శుభవార్తను వారికి అందించడమే. దేవుడు ఆయన మార్గములను అనుసరించుటకు మరియు ఆయన రాజ్యములోని సంతోషములో పాలు

పొందుటకు మనలను ఆహ్వానించినట్లు అలాగుననే మనము కూడ మనము కనుగొన్న ఆ సంతోషములో పాలు పొందుటకు ఇతరులను ఆహ్వానించవలెను.

ఒకసారి యేసు ఇట్లనెను "మత్తయి 7:12" కావున మనుష్యులు మీకు ఏమేమి చేయవలెనని మీరు కోరుదురో అలాగుననే మీరును వారికి చేయుడి."

మన పొరుగు వారికి మనము ప్రేమ పూర్వకముగా చేసిన క్రియలను దేవుడు తనకు చేసినట్లే అంగీకరించును. కనుక ఆయన మన యెడల చూపుచున్న ప్రేమ యొక్క విలువను మనము గ్రహించినట్లు చూపుటకు మనము చేయగలిగినది కొంత కలదు.

## శిష్యుడు మరియు ప్రపంచము

ఈ నాటి ప్రపంచములో దైవికము కానివి చాల వున్నవి. ఉదాహరణకు చాల పుస్తకములు కాగితాలు మరియు బొమ్మలు మన మనసులను పాపము మరియు అపరిశుద్ధమైన వాటి తట్టు త్వరగా మరలించును. కొన్నిసార్లు ఇవి మనకు బహు ఆకర్షణీయముగా నుండును. కాని—అవి మనకు ఎంత ఆకర్షణీయంగా ఉన్నప్పటికిని మనము వాటి నుండి తొలిగిపోని యెడల అవి మనలను దేవుని నుండి తొలగించును.

ఈ లోక పాపపు సంతోషములలో పాల్గొన కూడదనిన మనము కొంత మంది స్నేహితులను కోల్పోవలసినది అని అర్థము—ఎందుకనగా మనము ఒకప్పుడు అనుభవించిన ఆ సంతోషమును ఇప్పుడు చేయుటకు ఎందుకు అంగీకరించుటలేదో వారికి అర్థము కాదు.

కాని మనము నూతన స్నేహితులను చాల మందిని కనుగొందుము. వారందరు ఎవరైతే మనవలెనే—లోకము నుండి తమ్మునుతాము వేరు చేసికొనిరో ఒకటిగా చేర్చబడెదరు.

## యేసును జ్ఞప్తికి తెచ్చుకొనుట

బాప్తిస్మము మనకు ఒక క్రొత్త ఆరంభము నిచ్చును. మనము బాప్తిస్మము పొందినపుడు, దేవుని రాజ్యమునకు పోవు తిన్నని మరియు ఇరుకైన మార్గములో నడుచుటకు మనము బయలుదేరుదుము. యేసు సిలువపై మరణించినపుడు మన కొరకు ఆయన ఎంత చేసియున్నాడో మనము త్వరగా మరచిపోదుము.

యేసు ప్రభునకు తెలుసు తన శిష్యులు ఎంత త్వరగా మరచిపోదురో, కనుక వారికి జ్ఞాపకమునకు తెచ్చునట్లు వారిని ఏదో చేయమని చెప్పియున్నాడు లూకా 22:14-20 తెరచి చదువుడి. ఈ కథ సాధారణంగా పిలువబడు "పస్కా" (Last Supper) ఏలయనగా అది యేసు తన మరణమునకు ముందు తన శిష్యులతో పాల్గొనిన చివరి భోజనము.

చూడండి, శిష్యులకు యేసు తన ప్రాణమును వారికై ఎట్లు ఇచ్చి యున్నాడో ఆ రొట్టె ద్రాక్షారసము ఎట్లు వారికి గుర్తు చేయవలసినవై యుండెను. ఆయన వారితో ఇట్లనెను "నన్ను జ్ఞాపకము చేసికొనుటకు దీనిని చేయుడి" ఇప్పుడు 1 కొరింథి 11:23-28 చదువుడి. తొలి క్రైస్తవులు యేసును జ్ఞాపకము చేసికొనుటకుగాను ఆయన వారికి ఆజ్ఞాపించిన రీతిగా వారములో మొదటి రోజు కూడుకొనుచుండిరి.

మొదటి శిష్యులు చేసినట్లుగా నిజమైన యేసుప్రభు శిష్యులు ఒక దగ్గర కూడు కొందురు. (అటువంటి కూటము (లేక మీటింగ్) నకు సాధారణంగా ఆదివారము అనుకూల దినము). యేసు యొక్క శరీరము ఎట్లు చీల్చబడి, ఆయన రక్తము ఎట్లు వారి కొరకు చిందించబడెనో జ్ఞాపకము చేసికొనుటకు రొట్టె విరుచుట మరియు ద్రాక్షా రసమును త్రాగుదురు.

మనము క్రీస్తులో ఎదుగుచున్నప్పుడు ఈలాగున యేసును జ్ఞాపకము చేసికొనుట ద్వార ఆయన మనకు ఇంకా ప్రాముఖ్యునిగానగుచు ఆయన మనతో ఎల్లప్పుడు నున్నాడని మనము గ్రహించునట్లుగా సహాయము చేయును.

## నీవు తీర్మానించుకొనవలెను

కనుక నీవు ఈ పత్రికలు చదవటం ముగించు సరికి సైన్ పోస్టు దగ్గర నిలువబడ్డ మనిషివలె నీవుందువు. ఒక మార్గము మరణమునకు నడిపించునని మరియొకటి జీవ మార్గమని నీకు తెలుసు దేవుని వాక్యమును నమ్మి, క్రీస్తునందు బాప్తిస్మ మొందిన వారు జీవ మార్గములో ప్రయాణము చేతురు. అట్టి వారి ప్రయాణములో యేసు తానే వారితో నుండును. వారితో నీవు కూడ కలిసెదవా? అట్టి దివ్యమైన వార్తయగు దేవుని వాక్యమును నీవు నమ్మెదవా? క్రీస్తునందు నీవు బాప్తిస్మ మొందెదవా? యేసు అన్నది జ్ఞాపకముంచుకో "మార్కు 16:16 "నమ్మి బాప్తిస్మము పొందినవాడు రక్షింపబడును"

## సారాంశము

1. ప్రతి దినము బైబిల్ నుండి ఏదో ఒకటి చదువుటకును మరియు మన అనుదిన ప్రార్థనలు చేయుటకు మనము ప్రయత్నించవలెను.
2. మనము బాప్తిస్మ మొందిన తరువాత మన తోటి విశ్వాసులతో వారిని ఒకసారైనా కలసి యేసు జ్ఞాపకార్థముగా రొట్టె విరిచి ద్రాక్షారసమును త్రాగుటకు కూడుటకు ప్రయత్నించవలెను. (అవును ఇది ఎల్లప్పుడు సాధ్యము కాకుండవచ్చును. ఎందుకనగా మనముండు ప్రదేశములో అవే నమ్మకములు కలిగిన వారు లేక పోవచ్చును).
3. మనలను పాపము చేయించు వాటినన్నిటిని విసర్జించుటకు మనము ప్రయత్నించవలెను.
4. మన మెల్లప్పుడు ఇతరులకు మేలు చేయుటకు ప్రయత్నించవలెను.

**Published by: The Christadelphians, G. P. O. Box 159, Hyderabad-1.**

# చివరి ప్రశ్నల పత్రము

## 22వ పాఠమును గూర్చిన ప్రశ్నలు

1. దేవుడిచ్చిన రెండు గొప్ప ఆజ్ఞ లేవి?
2. యేసు యొక్క శిష్యుడు తన ఖాళీ సమయములో చేయవలసిన క్రియలను కొన్నిటిని పేర్కొనుము.
3. శిష్యుడు తన సమయమును వృధాగా గడప కూడని కొన్ని మార్గములను పేర్కొనుము.

## సాధారణమైన కొన్ని ప్రశ్నలు

1. బైబిల్ గ్రంథమును అర్థము చేసికొనుటకు నీకు ఈ పోస్టల్ కోర్స్ సహాయ పడినదని నీవు తలంచుచున్నావా?
2. నీవు మమ్ములను ఏమైన ప్రశ్నలు అడుగ గోరుచున్నావా?
3. మీ డిస్ట్రిక్ట్‌లో క్రిస్టడెల్ఫియన్ మీటింగ్ యుండవచ్చును. ఒకవేళ యున్న యెడల దానిని గూర్చి నీకు తెలుపవలెనని కోరుచున్నావా?